THE

# MAHA BHARATAMU

IN TELUGU

## SABHAPARVAMU.

నన్నయభట్టారక ప్రణీతంబగు

# శ్రీమదాంధ్ర మహాభారతము.

## సభాపర్వము.

ఇది

శ్రీరంగనాయకీవిలాసముద్రాక్షరశాలయందు

శాస్త్రికారులచే ముద్రింపఁబడి

ప్రకటింపఁబడియె.



నెల్లూరు.

PRINTED AT THE
SRI RANGANAYAKI VILASUM PRESS,
RANGANAIKULAPET,
NELLORE.
June,
1896.

# విషయసూచిక.

## సభాపర్వము, ప్రథమాశ్వాసము.



## ద్వితీయాశ్వాసము.

# శ్రీమదాంధ్ర మహాభారతము,

## సభాపర్వము,

### ప్రథమాశ్వాసము.

క. శ్రీదయితోరస్స్థలవిను । తాదిత్యాత్మజ నిరంత ¸ రానందమతీ
కోదండపార్థ నిఖిలధ । రాదేవస్తుత్య రాజ ¸ రాజనరేంద్రా.

వ. అక్కథకుండు శౌనకాది మహామునులకుం జెప్పె. అట్లు [illegible] యువోర్చి వాసుదేవసహాయుండైయున్న యర్జునున కతిప్రీతిం గృతాంజలియై మ యుండిట్లనియె.

క. ఘనముగఁ బ్రాణము రక్షిం । చిన యుపకారికిఁ బ్రియంబు ¸ సేయుమనన నే
ర్తునె యైనను నీకుఁ బ్రియం । బనఘా చేయంగ నిష్ట ¸ మైనది నాకున్.

వ. ఏను దానవవిశ్వకర్మ ననేకవిధ శిల్పకలా కుశలుండ మీకిష్టంబైన దా
ని నొక్కటి చేయం బనుపుండనిన నర్జునుం డచ్యుతు మొగంబు సూచి యితని చేత నే
దియు నపూర్వంబైనదాని నిర్మింప నియోగింపుండనిన గృష్ణుండు
[illegible] విచారించి మయునకిట్లనియె.

చ. కురుపతికిన్ యుధిష్ఠిరున ¸ కున్నతలక్ష్మివిశాల సేవ్యహ
ర్మ్యస్థిరవిభవాభిరామునకు ¸ నీరసకుంగ సర్వలోకసుం [1]
దరమగు దానినొక్క సభ ¸ ధాత్రికి పూర్వముగా నొనర్చి చె
ప్పరఁ గొనిరమ్మునీదయిన ¸ శిల్పకలా కుశలత్వ మేర్పడన్.

వ. అనిన వాసుదేవునకు మయుండిట్లనియె.

ఉ. ఇమ్మనుజేంద్రుఁడింద్ర సమ ¸ జేంద్రులకంటె మహావిలాస సౌ
ఖ్యమ్ములఁ బెద్ద యుద్ధరణిఁ ¸ గావున నీతని కెక్కుడంగఁగా
నెమ్మి నొనర్చెదన్ సభను ¸ నప్రభ దొప్పఁగ దేవతావిమా
నమ్ములు నిట్టవేయని ఇ ¸ ళమ్ములు గాఁడన మెచ్చి చూడఁగన్.

---

[1] విభవము—ఐశ్వర్యము.

# శ్రీమదాంధ్రమహాభారతము,

వ. తొల్లి వృషపర్వుండను దానవేంద్రునకొక్క సభ నిర్మింప సమకట్టి వివిధరత్నమయంబులైన యుపకరణంబులొడఁగూర్చి బిందుసరంబునకోలన సంగ్రహించిన వాఁడ నయ్యుపకరణంబుల దాని విచిత్రంబుగా రచియించి తెచ్చి ధర్మరాజునకిచ్చెద. మఱియును భౌమాదిత్యుండను రాజర్షిచేత [2]విహితంబై సకల శత్రుఘాతినియైనదాని నొక్కగదను భీమసేనునకు, దారుణంబైన దివ్య ఘోషంబుగల దేవదత్తంబను శంఖం బర్జునునకు నిచ్చెదనని చెప్పి ధర్మరాజుచేత సత్కృతుండై మయుండరిగె. అంతట నారాయణుండును బాండవుల వీడ్కొని పితృదర్శనలాలసుండై ద్వారవతీపురంబునకరిగె. అట మయుండును బూర్వోత్తర దిశాభిముఖుండై చని కైలాసంబు నుత్తరంబున మైనాక శైలంబునందు హిరణ్యశృంగంబున. ౮

సీ. ఎందేని సర్వభూ • తేశుండు సృజియించె సచరాచరంబైన • జగమునెల్ల
గంగఁ బ్రత్యక్షంబుఁ • గావించె నెందేనిఁ గృతకృత్యుఁడయ్యెభ • గీరథుండు
నలినసంభవనర • నారాయణస్థాణు వాసవప్రభృతి గీ • ర్వాణముఖ్యు
లెందేని క్రతువుల • నేక యుగంబులఁ జేసిరి రత్నవి • చిత్రవితతి

ఆ. చిత్రముల మహావి • శేషహిరణ్మయ యూపతతులనోలి • నొప్పుచుండి
నట్టి బిందుసరము • నందున్న వివిధర త్నోపకరణచయము • లొనరఁగొనియె

క. దేవబ్రాహ్మణులకు నా । నావిధపూజనలఁ దర్ప • ణము సేసి ధరి
త్రీవనితకపూర్వశ్రీఁ । గావింపఁగడంగె మయుఁడు • గడురమ్యముగా

క. విమలమణిమయములగుదూ । లములుం గంబములఁ గోడ • లను వేదులఁ [3]గు
ట్టిమములఁ జిత్రప్రాకా । రములనుగర మొప్పుచుండ • రచియించె సభన్.

వ. మఱియును, ౧౩

సీ. సురుచిరహరినీల • కిరణజాలంబులఁ బద్మరాగారుణ • పద్మములను
రాజతరాజీవ • రాజహంసాళుల నిర్మల సౌవర్ణ • కూర్మములను
గమనీయవైదూర్య • కుముదంబులను వజ్ర మీనమౌక్తికనవ • ఫేనములను
మరకతశైవలో • త్కరముల విలసిల్లఁ గొలనవిశన్మణి • స్థలము సూచి

ఆ. పలుగురాలకుడ్య • ములరుచుల్ గప్పిన జలములున్నదొరలు • వెలయఁజూచి
యనుపమస్థలంబు • లనిజను లెఱుఁగక యుండునట్లుగాను • యుండు సేసె.

---

[2] విహితము = వాడఁబడినది. [3] కుట్టిమము = రాతికట్టడము నేల.

వ. మఱియు సకలజన మనోహరంబులైన నానావిధయంత్రంబులు ననవరత కుసుమ ఫలభరితంబులైన తరువనంబులును వికచకమల కుముదాభిరామంబులైన జలాశయంబులును విచిత్రపవన విటంకప్రదేశంబులునుగలిగి దశ[4]కిష్కుసహస్ర ప్రమాణాయతంబును సహస్రకరప్రభాప్రసర విస్తారవిభూతియును వివిధరత్నవిభవాభిశోభితంబునుంగా నపూర్వసభాభవనంబుఁ బదునాలుగు నెలలు నిర్మించి దాని నెనిమిదివేల రాక్షసకింకరుల మహాకాయుల మహాజవసత్త్వసంపన్నుల నంతరిక్షచరులం బంచి మోపించికొని వచ్చి ధర్మరాజునకిచ్చి గదయును శంఖంబును భీమార్జునులకిచ్చి ధర్మరాజుచేత సత్కృతుండై మయుండఱిగిన. ౧౪

ఉ. వీరుఁడు ధర్మజుండు పది • వేవురు విప్రులకొప్పఁ బాయసా
హారము భక్తిఁ బెట్టి మఱి • యందఱకుం జెఱి వేయి వేయివి
స్తారయశుండు ధేనువుల • ధర్మవిధిన్ మణిముద్రికాద్యలం
కారదుకూలపుష్పఫల • గంధయుతంబుగ నిచ్చె లీలతోన్. ౧౫

వ. అనుజసహితుండై దైవజ్ఞదత్త శుభముహూర్తంబున ధౌమ్యాది భూసురాశీర్వాద పుణ్యాహనాదంబు లెసంగ సభాప్రవేశంబు సేసె నంత. ౧౬

ఉ. మందిగ భూరిభూసురస • మాజము నెల్లను భక్తితోడఁ బూ
జించి యభీష్టదానములు • సేసి ధనార్థులఁ దన్పి దిక్కులన్
నించి యశంబు బంధులకు • నెయ్యురకున్ హృదయప్రియంబుగా
పెంచె విభూతి యేర్పడఁ బ • విత్రుఁడు ధర్మసుతుండు నెమ్మితోన్. ౧౭

వ. తదనంతరంబ. ౧౮

మ. మదమాతంగతురంగ కాంచనలస • న్మాణిక్య[5]గాణిక్య సం
పదలోలిం గొనివచ్చి యిచ్చి ముదమొ • ప్పం గాంచి సేవించిర
య్యుదయాస్తాచల సేతుశీతనగ మ • ధ్యోర్వీపతుల్ సంతతా
భ్యుదయున్ ధర్మజుఁ దత్సభాస్థితు జగ • త్పూర్ణప్రతాపోదయున్. ౧౯

వ. అంత. ౨౦

సీ. సుబలమార్కండేయ • శునకనాంజాయన మాండవ్యశాండిల్య మందపాల
బకదాల్భ్య రైభ్యక • వాలుకిజతుకర్ణ గౌతమకౌశిక • కణ్వకుత్స
సావర్ణపర్ణాద • సత్యగోపతిగోవ వేదమైత్రేయప • విత్రపాణి
ఘటజానుకాత్రేయ • కఠకలాపసుమిత్ర హారీతతిత్తిరి • యాజ్ఞవల్క్య

---

[4] కిష్కువు=మూర. [5] గాణిక్యము=బోగముగుంపు.

గీ. ఆయుధభృద్భార్గ • వవ్యాసజైమిని । శుకసుమంతుపైల • సువ్రతాము
లయిననమునులు నేము • నరిగితి మెంతయు । రమ్యమయినధర్మ • రాజు సభకు.

వ. అమ్మహామునుల నెల్లను భక్తిం బూజించి ధర్మతనయుండు వారలవలనల బ్రాశీర్వచనుండై తమ్ములుం దానును ధర్మకథలు వినుచు సుఖంబున్నంత నొక్క నాఁడు. ౨౨

---

*** నారదుండు పాండవులయొద్దకు వచ్చుట. ***

---

ఉ. నీరజమిత్రుఁ డేల ధర • నీగతిఁ డయ్యెడు నొక్కొ యంచు వి
స్మయమనస్కులై జనులు • మెచ్చి నిజద్యుతిఁ జూచుచుండఁగా
నారదుఁ డేగుదెంచె గగ • నంబుననుండి సురేంద్రమందిర
స్ఫారవిలాసహాసియగు • పార్థగృహంబునకుం బ్రియంబునన్. ౨౩

క. తనపిల్పుఁడ ధర్మసంభవు । ధనవాంఛన్ వచ్చు దేవ • లాఖచరమహా
మునివరులఁ దపనమార్గం । బునఁ గ్రమ్మఱఁ బంచి బ్రహ్మ • పుత్రుఁడు నెమ్మిన్.

వ. పర్వత పారిజాత రైవత ప్రముఖులైన మహామునులతో నిట్లు వచ్చిన నారదమహామునికిం బ్రత్యుద్గతుండై ధర్మరాజు తమ్ములుం దానును నెమ్మి నమస్కరించి తోడ్కొని తెచ్చి మహాసనంబున నునిచి యర్ఘ్యపాద్యాదివిధులం బూజించిన వారల కుశలం బడిగి నారదుండు రాజనీతి [illegible] యంబులగు వాక్యంబుల నయ్యుధిష్ఠిరునకిట్లనియె. ౨౪

సీ. మీవంశమున నర • దేవోత్తములగైన సద్ధర్మమార్గంబు • సలుపుదయ్య
ధర్మవిదుండవై • ధర్మార్థకామంబు లొండొంటి బాధింప • కుండ నుచిత
కాలవిభక్తముల్ • గాఁ జేసి సేవింతె ధర్మువునందు చి • త్తంబు నిలిపి
యిమ్ముల నవరరా • త్రమ్ములం దెప్పుడుఁ జింతింతె నిజబుద్ధిఁ • జేయఁదగిన

ఆ. రాజకృత్యములఁ ది • రంబుగా నిఖిల*నియోగవృత్తులందు • యోగ్యులయిన
వారిఁ గరము గార • వమ్మునం బంపుదే నీవు వారిదైన • నేర్పెఱింగి. ౨౫

క. అనఘుల శాస్త్రవిధిజ్ఞుల । ననురక్తులఁ బితృపితామహక్రమమున వ
చ్చిన విప్రుల మంత్రులఁ గా । నొనరించితె కార్యసంప్రయోగము పొంటెన్. ౨౬

---

* నియోగము = ఆజ్ఞ.

క. రాజున[illegible]యమూలము । రాజితమంత్రంబు సుస్థి • రంబుగ దానిన్
రాజ[illegible] । రాజనులకుఁ గర్ణగోచ • రముగాకుండన్. ౨౮

క. ధీరుఁ[illegible] । శూరుఁడు బహుశ్రుతుండు • సమునిత్తుఁడు వా
[illegible]తపడినస । రోరుసూఁడనఁదగునె నీపు • రోహితుఁడధిపా. ౨౯

క. జనసుత నీయజ్ఞములం । దనవరతనియుక్తుఁడయిన • యాజ్ఞికుఁడు ప్రయో
గనిపుణుఁడై యేమఱకుం । డునె నిజకృత్యముల నెప్పు • డును సమబుద్ధిన్. ౩౦

క. నానావిధరణవిజయను । మానిపుణుల వార్యవీర్యు • లనఁదగువారిన్
సేనాధ్యక్షులఁ జేసితె । నీనమ్మినవారి మాన • నీయుల హితులన్. ౩౧

చ. కడుఁ జనువాఁడునై పురుష • కారియు నక్షుఁడునైన మంత్రి పెం
పడరఁగ రాజపుత్త్రులను • మాధనవంతులఁ జేసి వారితో
నొడఁబడి పక్షమేర్పడఁగ • నుండఁడు గాఁ ఘన మెట్టి వారికిం
గడుకొని చేయకుండునెజ • గన్నత గర్వము సర్వమోహమున్. ౩౨

క. క్షితినాథ శాస్త్రదృష్టి । [7]ప్రతిభను దివ్యాంతరిక్ష • భౌమోత్పాత
ప్రతికారులగుచు సన్మా । నితులయి వర్తింతురయ్య • నీ దైవజ్ఞుల్. ౩౩

క. అనిశము సేవింతురె ని । న్ననఘా యష్టాంగమైన • యాయుర్వేదం
బునదక్షులైన వైద్యులు । ఘనముగ ననురక్తులైజ • గద్గితబుద్ధిన్. ౩౪

క. స్థారమతిఁ జేసి మానస । శారీరరుజావళులకు • సతతంబు ప్రతీ
కారములు సేయుచుండెదె । యారసి వృద్ధోపసేవ • నౌషధసేవన్. ౩౫

క. [8]ఉపధాశుద్ధుల బాప । వ్యపగతబుద్ధుల వినీతి • వర్తుల సముల
నుపరీక్షనియోగించితె । నిపుణుల నర్థార్జనాది • నృపకార్యములన్. ౩౬

ఉ. ఉత్తమమధ్యమాధమని • యోజ్యతబుద్ధి నెఱింగి వారి న
య్యుత్తమమధ్యమాధమని • యోగములన్నియుమిం దితే నరేం
ద్రోత్తమ భృత్యకోటికి న • నూనముగాఁదగు జీవితంబులా
యత్తము సేసి యిత్తె దయ • నయ్యయి కాలము దప్పకుండఁగన్. ౩౭

క. తమతమకనియెడు తఱిజీ । తముగానక నవయు భటుల • దౌర్గత్యవిషా
దము దేలిన వానికవ । శ్యము నెగ్గొనరించునతఁడు • శత్రుండైనన్. ౩౮

---

[7] ప్రతిభ = బుద్ధివిశేషము. [8] ఉపధాశుద్ధులు = ధర్మార్థకామములందుఁ బరిశుద్ధులు.

క. కులభృత్యులైన సద్భృత్యులకును సత్కారమర్థిఁ జేయుదె వారలు నీ[9]ప్రస్తవమున నిత్యులఁగృతముఁ గలందిపాళ్ళును ములుమిడుకుకరనిఁ. ౩౯

క. అనఘా నీప్రస్తవమున నవిసిర్గిన వీరభటుల యనుపోష్యుల నెల్లను బ్రోచితె భోజనాచ్ఛా దనములవారలకు నెమ్మి దఱుగకయుండఁగ.

క. ధనలుబ్ధుల మంత్రిప్రభులఁగా ర్యనివారలఁబగరవలని వారలధృతిసా లనివారల మర్జనులం బనుపవుగా రాజకార్య భారముదీర్పఁగ. ౪౧

క. చోరభయవర్జితంబుగ ధారణిపాలింతె యధిక ధనలోభమునం జోరులరక్షింపరుగా వారలచేధనముఁగొనిభ వద్భృత్యవరుల్. ౪౨

క. ధరణీనాథభవద్భుజ పరిపాలితమైనవసుధఁ బరిపూర్ణములై కరమొప్పుచున్నె చెఱువులు ధరణి[10]కవగ్రహాభయంబు దనుకకయుండఁగ.

క. హీనులగుకర్షకులకును భూనుతధాన్యంబు బీజ ములువణిజులకుం మానుగ శతైకవృద్ధిన నూనముగా ఋణములిత్తె యుత్తమబుద్ధిఁ. ౪౪

క. పంగులమూకాంధులవిక లాంగులనుబాంధవులనుద యం బ్రోతె భయా ర్తుంగడిఁదిశత్రునైనను సంగరరంగమునఁగాతె శరణంబనినన్. ౪౫

క. కృతమెఱ్ఱిఁగి కర్తనుత్తమ మతులసభలసంస్తుతించి మఱవకతగస త్కృతిఁ జేయుదె కృతమెఱిఁగిన పతియె జగజ్జనుల నెల్లఁ బరిపాలించుఁ.

సీ. ఆయంబునందునా లవభాగమొండెమూఁడగుభాగమొండెనం దర్ధమొండెఁ గానిమిక్కిలి సేయఁ గాదువ్యయంబని యవధరించితెబుద్ధి నవనినాథ యాయుధాగారధ నాధ్యక్షులయందు వరవాజి వారణ వర్గులయందు భండారములయందుఁ బరమవిశ్వాసుల భక్తులదక్షులఁ బంచితయ్య

ఆ. గురులవృద్ధశిల్పి వరవణిగ్బాంధవ జనులనాశ్రితులను సాధుజనుల గరుణఁబేదఱికము పొరయకుండఁగఁబ్రోతె సకలజనులునిన్నుఁ సంస్తుతింప.

క. వలయునమాత్యులఁజొట్టంబులుమూలబలంబు రాజపుత్రులువిద్వాం సులుబలసియుండనిచ్చలు గొలువుందుదె లోకమెల్లఁ గొనియాడంగన్.

క. పరికించుచుబాహ్యాభ్యం తరజనములవలనసంత తమునిజరక్షా పరుఁడవయిపరమహీశుల చరితమువీక్షింతెనిపుణ చరనేత్రములన్. ౪౯

---

9 ప్రస్తవము=నిద్రయము. 10 అవగ్రహము=అనావృష్టి.

క. వెలయఁగ విద్వజ్జనము । ఖ్యులతోడన శేషధర్మ • కుశలుఁడవయియు
మ్ములలోకవ్యవహార । మ్ములు దయఁ బరికింతె నిత్య • మనుపమబుద్ధిన్. ౫౦

తే. వార్తయందు జగము • వర్తిల్లుచున్నది। యదియు లేనినాఁడ యఖిలజనులు
నంధకారమగ్న • లగుదురు గావున । వార్తనిర్వహింప • వలయుఁ బతికి.

తే. దారసంగ్రహంబు • ధరణీశ రతిపుత్ర । ఫలము శీలవృత్త • ఫలము శ్రుతము
దత్తభుక్తఫలము • ధనము వేదములగ్ని । హోత్రఫలములని యు • నొగి నెఱుంగు

చ. బహుధనధాన్యసంగ్రహము • బాణశరాసనయోధవీరసం
గ్రహము నిరంతరాంతరుద • కంబులు ఘాసరసేంధనౌఘసం
గ్రహమున నేకయంత్రములు • గల్గి యసాధ్యములై ద్విషద్భయా
వహములనంగ నొప్పునె భ • వత్పరిరక్ష్యములైన దుర్గముల్. ౫౩

చ. వదలక బుద్ధి నాత్మరిపు • వర్గము నోర్చి జితేంద్రియుండవై
మొదలను దేశకాలబల • ముల్మెఱిదై వబలంబు గల్గి భూ
విదితబలుండవై యహిత • వీరుల నోర్వఁగ నుత్సహింతె దు
ర్మదమలినాంధచిత్తులఁ బ్ర • మత్తుల నింద్రియనిర్జితాత్ములన్. ౫౪

తే. కడిఁది రిపులపైఁ బోవంగఁ • గడఁగియున్న। నీకు ముందరఁ జని రిపు • మిత్రులయందుఁ
దగిలి సామాద్యుపాయంబు • లొగిన సంప్ర। యోగమునఁ జేసి వర్తిల్లు • చున్నె చెపుము.

వ. మఱియు నాస్తిక్యం బనృతంబు ప్రమాదం బాలస్యం బనర్థజ్ఞులతోడి చింతనంబు చిరక్రోధంబు[11] దీర్ఘసూత్రత యెఱుక గలవారి నెఱుంగమియు నర్థంబులయందనర్థకచింత నిశ్చితకార్యంబు సేయమి మంత్రంబుల రక్షింపమి శుభంబులఁ బ్రయోగింపమి విషయంబులందగులుట యన్నిటం బ్రయత్నంబు, అనం బరఁగిన పదునాలుగు రాజదోషంబులఁ బరిహరించెదె యని యడిగిన నారదునకు ధర్మనందనుం డిట్లనియె. ౫౬

తే. నా యథాశక్తిఁ జేసి య • న్యాయపథముఁ। బరిహరించి మహాత్ముల • చరితలందు
బుద్ధి నిలిపి మీ యుపదేశ • మున శుభంబు। లైనవాని ననుష్ఠింతుఁ • ననుదినంబు.

వ. అని కృతాంజలియై మునీంద్రా యీ త్రిలోకంబులయందు మీ చూడనియది లేదు. ఎందేని యునిట్టి సభ చూచితె యెఱుంగుమ రేయని మణిమయం బై మయనిర్మితం

---

11 దీర్ఘసూత్రత=ఆలస్యముగా పనిచేయుట.

బయినసభఁజూపినఁజూచి విస్మితుండయి నారదమునకు ధర్మరాజునకిట్లనియె. ౫౮

క. భూనాథయిదియపూర్వము । మానుషముచిత్రరత్న • మయమిట్టిసభన్
 మానవలోకేశ్వరులం । దేనెన్నఁడుఁజూడవినియు • నెఱుఁగధరిత్రిన్. ౫౯

క. సురపతియమవరుణధనే । శ్వరకమలాసనులదివ్య • సభలెల్లనరే
 శ్వరచూచితినవిదీనికి । సరిగావత్యంతవిభవ • సౌందర్యములన్. ౬౦

వ. అనినవిని యవియెట్టివి వానివిభవంబునాకెఱింగింపుమని లోకపాలసభాశ్రవణకుతూహలాయత్తచిత్తుండై యడిగిన ధర్మరాజునకు నారదుండిట్లనియె. ౬౧

* లోకపాలసభావర్ణనము. *

క. శతమఖుసభశుభరత్నాం । చితకాంచనరచితశోభి • చిత్రములోక
 త్రితయాశ్రితలక్ష్మీస్థానం । శ్రీనాగపతియుజాలఁబొగడ • శేషునకైనన్. ౬౨

వ. అదియును నూఱుయోజనంబుల వెడల్పును నూటయేఁబది యోజనంబుల నిడుపును నయిదుయోజనంబుల నెగప్పును గలిగి వైహాయసంబయి కామగమనంబయి వ్యపేతశోకజరాతంకంబై సకలకాలకుసుమఫల భరితంబై పాదపవనాకీర్ణసరోవరవిరాజితంబయి తపఃప్రభావంబుననమరేంద్రుచేత నిర్మితంబయి కరంబొప్పుచుండునట్టి సభయందు. ౬౩

చ. అతులవిభూతితో మణిమయాభరణప్రభలొప్పఁగాశత
 క్రతుఁడుశచీసమేతుఁడయి • కాంచనచారువిమానమాలికా
 గతదివిజోత్తముల్గొలువఁ • గాఁగొలువుండువరాప్సరోంగనా
 నుతవిలసత్కటాక్షుఁడు • మార్చితసుందరవక్త్రచంద్రుఁడై. ౬౪

వ. మఱియును. ౬౫

సీ. వడలకయేలిన • వానిప్రస్తవమునఁ బోరిలో[13]నిలిగిన • వీరభటులుఁ
 దమకులధర్మము • ల్దప్పకసలిపెడు గృహమేధులును జగన్మహితకీర్తిఁ
 బరఁగినధన్యులుఁ • బరహితవ్రతులైన పురుషులురుజ్ఞరా • మరణశోక
 భయబుభుక్షాత్రిపి • పాసావ్యపేతులై కొలుతురుసురరాజు • నొలసెయర్థ

12 నిలుగు=నీలుగురూపాంతరము.

ఆ. ధర్మకామములుస • దక్షిణక్రతువులు । శ్రీవిలాసములువి • శేషయజ్ఞ
వాహామంత్రతతులు•వచ్చి సేవించును । మూర్తిమంతములయి•ముదముతోడ.

వ. మఱియు శుక్రబృహస్పతులు నగ్నిష్టోములు నశ్వినులు విశ్వేదేవతలు ను ధాతయు విధాతయు హరిశ్చంద్రుండను రాజర్షియునింద్రుసభనుండుదురు.

క. ధర్మసభలోకధర్తా । ధర్మవివేకాస్పదంబు • [13]తైజసములస
ద్ధర్మమణితతులదానిని । నిర్మించెను విశ్వకర్మ • నిపుణతయొప్పన్. ౧౭

వ. అదిశతయోజన విస్తారాయామ రమణీయంబును గామగామియును సూర్యనిభ తేజంబును సర్వసుఖసంపత్ప్రదంబునునై యెంతయుంజూడ నొప్పుచుండునట్టి సభయందగస్త్యమతంగాది సిద్ధమునులును బితృదేవతలును గాలకింకరులును మూర్తిమంతంబులైన కాలచక్ర క్రతుదక్షిణా దిగ్దేవతలును గృతవీర్య జనమేజయ జనక బ్రహ్మదత్త బృహదశ్వ శంతను వైన్య భూరిద్యుమ్నేంద్రద్యుమ్న మన్మధ మధుకంఠోపరిచరులును భవజ్జనకుండైన పాండు మహారాజును నాదిగాఁగల యనేకరాజన్యులునుందురు. వీరిచేత సేవితుండైనయముండు సమస్తజీవులశుభాశుభకర్మంబులరయుచుండు. ౧౮

క. వరుణసభసర్వలోకో । త్తరముజ్జ్వలమణిమయముసి • తప్రభమీతిసుం
దరమందుండునువరుణుఁడు । వరుణానీసహితుఁడయిధృవంబగుమహిమన్

వ. అది యమరాజసభయంతయ విస్తారాయామంబులును గామగామిత్వంబునుంగలిగి విలసిల్లు జలస్తంభంబుచేసి జలంబులలోనుండి విశ్వకర్మ దాని రమణీయంబుగా రచియించె. ౨౧

సీ. అందుసుఖాసీనుఁ • డైనయవ్వరుణేంద్రు నంబుధుల్నాల్గును • నధికభక్తిఁ
గాళిందినర్మద • గంగగోదావరి విదిశవిపాశ గా • వేరికృష్ణ
వేణిసరస్వతి • పెన్నయైరావతి యనఁగఁబ్రసిద్ధంబు • లైననదులు
సరసీతటాకని • ర్ఝరదీర్ఘికాములు దిక్కులు నఖిలధా • త్రీధరములు

ఆ. మహియునమలమూర్తి•మంతంబులైవచ్చి । మకరకూర్మశింశు•మార సింహ
శరభసామజాది•జలచరస్థలచర । తతులతోడసంత • తంబుఁగొలుచు. ౨౨

13 తైజసము=బంగారు వెండిమొదలగువానివికారము.

వ. మఱియు వాసుకైరావత తక్షకాది నాగరాజులును బ్రహ్లాదవిరోచన బలి నరక నముచి విప్రజిత్తి కాలకంఠ కైటభ ఘటోదరదశగ్రీవ విశ్వరూపవిరూపాక్షాదులైన దైత్యదానవయక్షరాక్షసవరులును వరుణు సేవించుచుందురు.

క. ధనదుసభయుంద్రసభతో । నెనయగుచు మహావిభూతి • నెంతయు నొప్పం
దనదివ్యశక్తివాతం । బొనరఁగ నిర్మించె దాని • నుత్తమమణులన్. ౨౪

వ. అదియును నూఱుయోజనంబుల నిడుపును డెబ్బదియోజనంబుల వెడల్పునుం గలిగి సితప్రభంబై కనకమయతరులతాలంకృతంబై తటిల్లతా విచిత్రంబగు శరదంబుదంబు ననుకరించుచుండు. ౨౫

క. అందుఁగుబేరుఁడు పరమా । నందంబుననుండు ధర్మ • నందనవిలస
న్మందారపారిజాతక । నందన[14]మందానిలాభి • నందితుఁడగుచున్. ౨౬

వ. అతని ననవరతంబును నరకిన్నర నాథులైన గంధర్వులు వరాహకర్ణ గజకర్ణ మాణిభద్ర హేమనేత్ర విభీషణ పింగళక ప్రవాళకాదులైన యక్షులును నలకూబరుండు నూర్వశీ తిలోత్తమా ఘృతాచీ మేనకా విభావరీ రంభా ప్రభృతులైన యప్సరసలును సేవింతురు. ఏ నెప్పుడు ననేక దేవర్షి గణంబులతో నరిగి చూచుచుండుదు. ౨౭

ఉ. వానికి నెయ్యుఁడై యమర • వంద్యపదాంబుజుఁ డంబికాబృహ
త్పీనపయోధరాగ్రపరి • పీడితవక్షుఁడు భూషణీకృ[15]తా
హీనుఁడ శేషలోక గురుఁ • డీశ్వరుఁ డెప్పుడు నందయుండు నా
నానిశితాయుతాయుధ స • నాధమహాద్భుతభూతకోటితోన్. ౨౮

వ. ఏను దొల్లి మనుష్యలోకంబునం గొండొక కాలంబుండ నాకడకు సూర్యుండు వచ్చి పితామహుసభ వర్ణించినఁ దద్దర్శనకుతూహలుండనై యాదిత్యుతో నరిగి యక్కమలగర్భుసభం జూచితి. ౨౯

చ. దళిత విరోధి యిట్టిదని • దానివిధం బెఱుఁగంగ బ్రహ్మకుం
గొలఁదియె తానవాఙ్మనస • గోచరమద్భుతరూపమీవియ
త్తలమున కంబమొక్కఁటియె • తాల్పఁగ సుస్థిరమై నిజప్రభా
వలి వెలిఁగించుచుండు శశి • వారిజమిత్రులమండలంబులన్. ౩౦

14 మందానిలము=పిన్నవాయువు. 15 అహీనుఁడు=సర్పరాజగు వాసుకి.

వ. అందనేకజీవరాసుల సృజియించుచు నధికతపస్వుల తపఃఫలంబులు విధియించుచు విశ్వకర్తయై యున్నత్రి మరీచి భృగు భరద్వాజదక్షవసిష్ఠవామదేవ వాలఖిల్య పులస్త్య పులహ క్రతు కశ్యప గౌతమాంగిరసప్రచేతసులును జంద్రాదిత్యగ్రహ నక్షత్రగణంబులును దేవగణంబులును వసురుద్ర సిద్ధసాధ్యులును బ్రభావంతులైన పంచాశత్సహస్రమునులును నూర్ధ్వరేతస్కులైన యష్టాశీతిసహస్ర మునులును అశ్వినులును విశ్వదేవతలును విశ్వకర్మయుం బితృదేవతలునుం దన్నుఁబరివేష్టించియుండ ధర్మార్థకామమోక్షంబులును శబ్దస్పర్శరూపరసగంధంబులును దపశ్శమదమంబులును ధృతిస్మృతి మేధాబుద్ధులును క్షమా కీర్తులును సంకల్పవికల్పప్రణవంబులునుక్షణలవత్రుటిముహూర్తాహోరాత్రపక్షమాసఋతుసంవత్సర యుగాత్మకంబైన కాలచక్రంబును ఋగ్యజుస్సామాథర్వణ వేదవేదాంగంబులును బురాణేతిహాసంబులును బహుప్రకారభాషలును సమస్త విద్యలును మూర్తిమంతంబులై కొలువ సరస్వతీసమేతుండై పరమానందంబునం బరమేష్ఠి పద్మాసనంబుననుండునని లోకపాలురసభలను బ్రహ్మసభను వర్ణించిన నారదునకు ధర్మరాజిట్లనియె. ౮౧

మధ్యాక్కర. పరమధర్మాత్మకుఁడయినపాండుభూ • పతివొట్టిసకల
ధరణీశులెల్లయముసభనుండంగఁ • దానేమిపుణ్య
చరితఁబ్రవర్తిల్లెనయ్యాదేవేంద్రు • సభహరిశ్చంద్రుఁ
డురుతరమహిమతో దేవపూజ్యుఁడై • యుండంగఁగనియె. ౮౨

వ. అనియడిగిన ధర్మరాజునకు హరిశ్చంద్రు మాహాత్మ్యంబు నారదుండిట్లనిచెప్పె. ౮౩

సీ. జయశీలుఁడైహరి • శ్చంద్రుండుదొల్లిస • ప్తద్వీపములఁదన • బాహుశక్తిఁ
జేసిజయించిని • శ్శేషితశత్రుఁడై ధారణిలోఁగల • ధరణిపతుల
నిజశాసనంబున • నిలిపినిత్యంబైన మహిమతోసకలసాం • మ్రాజ్యమొప్ప
రాజసూయంబువి • రాజితంబుగఁజేసి తనరియథోచిత • దక్షిణలకు

ఆ. వేనుమడుఁగులర్థ • మిచ్చి [16]యాజకులఁబూ • జించిభక్తితో వి • శిష్టవిప్ర
జనులకభిమతార్థ • సంప్రదానంబులఁదృప్తిఁజేసెవంశ • దీపకుండు. ౮౪

---

16 యాజకులు=యజ్ఞము చేయించువారు.

క. ఉరుతరధనసంతర్పిత । ధరణీసురులతనినతిము • దంబునదీవిం
చిరిరాజులందులోకో । త్తరతేజోధర్మయుక్తిఁ • దనరుమయనుచుఁ. ౮౫

వ. వాఁడును బ్రాహ్మణవచనంబునం జేసియేరాజులకు నధికుండై రాజసూయ మహాయజ్ఞంబుసేయుటం జేసి దేవేంద్రుసాలోక్యంబువడసె నట్టి హరిశ్చంద్రుమహిమాతిశయంబు రాజసూయనిమిత్తంబున నైనదిగా నెఱింగి రాజలోకంబుతో వైవస్వతసభనుండి భవజ్జనకుండు పాండురాజు నాతో నిట్లనియె. ౮౬

క. జనపతులు రాజసూయం । బొనరించినవారుశక్రు • నొద్దనుసురపూ
జనలందుచుండుదురుకో । రినకోర్కులువడయుచునుహ • రిశ్చంద్రుక్రియఁ

చ. గొనకొని మర్త్యలోకమున • కుంజని సన్మునినాథయిందునా
యునికియు రాజసూయముఖ • మున్నతిఁ జేసినధన్యులింద్రునం
దునికియు నాతనూభవుఁడ • నూనయశోధనుఁడై నధర్మనం
దనునకుఁ జెప్పు వానినుది • తస్థితిఁబంపుము దానిఁ జేయఁగన్. ౮౮

చ. అనుపమ శక్తిమంతులుమ • దాత్మజులేవురు దేవతావరం
బునను దయించియున్న కృశ • పుణ్యులు వారలలోన నగ్రజుం
డనఘుఁడు రాజసూయము మ • హామతిఁ జేయఁగ నొప్పు శత్రుసూ
దనుఁడును సార్వభౌముఁడు ను • తమ్ములబాహుబలంబు పెంపునన్. ౮౯

వ. అట్లైన నాకున్ నస్మత్పితృపితామహనివహంబుతోడ దివిజాధిపలోకసుఖప్రాప్తియగు ననిన నప్పాండురాజువచనంబులు నీకెఱింగించు వేడుక నిటవచ్చితి.

క. న్యాయమున రాజసూయము । సేయుము నీపితృగణమును • జెచ్చెర నధిక
శ్రీయుతసురగణపూజ్యులఁ । జేయుము శక్రుసభనుండఁ • జేయుము వారిన్.

వ. దిగ్విజయోపార్జితంబులైన ధనంబుల బ్రాహ్మణసంతర్పణంబును ధర్మమార్గంబులం జాతుర్వర్ణ్యరక్షణంబునుం జేసి సాంప్రాజ్యంబునం బ్రకాశింపుము మఱి రాజసూయంబు బహువిఘ్నంబు బ్రహ్మరాక్షసులు దాని [17]రంధ్రంబు రోయుచుందురు మరదియును నిర్విఘ్నంబుగ సమాప్తంబయ్యెనేని నిఖిలప్రజాప్రళయకారణంబైన రణంబగునని చెప్పి నారదుండరిగినఁ దమ్ములం జూచి ధర్మతనయుండు ధౌమ్యద్వైపాయన సుహృద్బాంధవ మంత్రిసమక్షంబున నిట్లనియె. ౯౨

---

17 రంధ్రము = సందు.

ధర్మరాజు నారదవచనప్రబోధితుండై రాజసూయయజ్ఞంబు సేయ నాలోచించుట.

క. పితృసంకల్పము సేయఁగ । సుతులకవశ్యంబువలయు • సుతజన్మఫలం
బతిముదమునఁ బితృవరులకు । హితమొనరింపంగఁగాదె • యెంతయు భక్తిన్.

క. పరలోకనిలయులగుమీ । గురులకుదీనను హితంబ • గును లోకభయం
కరసంగరమును గాలాం । తరమున నగునని విరించి • తనయుఁడు సెప్పెన్.

క. పితృగణహితార్థముగ న । తత్క్రతువొనరింపంగబుద్ధి • గలము ప్రజాసం
హృతికతత్క్రతువుననగునని । మతినాశంకయును గలదు • మానుగ నాకున్.

వ. ఏమి సేయుదునని డోలాయమానమానసుండై యున్న ధర్మరాజునకు ధౌమ్యప్రభృతులిట్లనిరి. ౯౬

ఉ. చేయుము రాజసూయ మెడ • సేయక దీనను జేసి దోషముల్
వాయుని లేశభూప్రజకుఁ • బార్థివులెల్లభవత్ప్రతాప[18]వి
జ్ఞేయులు సర్వసంపదలు • సేకొనఁగాఁదఱియయ్యెఁ గౌరవా
మ్నాయలలామ నీకెనయె • మానవనాథులు మానుషంబునన్. ౯౭

వ. అనినవారివచనంబులకనుగుణంబుగా ననుజానుమతుండై ధర్మరాజు రాజసూయంబు సేయసమకట్టి దీనినిర్విఘ్నంబుగ నిర్వహింప ననాదినిధనుండా దిపురుషుండు పురుషోత్తముండు పుండరీకాక్షుండధోక్షజుండయ్యును జగద్ధితార్థంబు మర్త్యంబునజనియించిన మహాత్ముండు వాసుదేవుండ యోపుంగాని యొరులకశక్యంబని యప్పుడ యాప్తబలంబులం బిలువంబనిచి. ౯౮

క. అనిలజవాశ్వంబులఁబూ । న్చినయరదంబెక్కిధాన • శ్రీధరుమధుసూ
దనుఁదోడ్కొనిచనుదెండని । పనిచి తదాగమనకాంక్షఁ • బార్థివుఁడుండెన్.

* శ్రీకృష్ణుఁడింద్రప్రస్థపురంబునకు వచ్చుట. *

వ. అయ్యుధిష్ఠిరాదేశంబున దాశార్హుండు తద్దర్శనోత్సుకుండై ద్వారవతి వెడలి యతిత్వరితగతి నిరంతరప్రయాణంబుల నింద్రప్రస్థపురంబునకువచ్చి, ౧౦౦

ఉ. కుంతికి ధర్మనందనున • కున్వినయంబున మ్రొక్కి భీమధీ
మంతునిఁ గౌఁగలించుకొని • మధ్యమపాండవమాద్రిపుత్రులన్

18 విజ్ఞేయులు=జయింపఁదగినవారు.

సంతతభక్తినమ్రులఁ బ్ర • సాదమ్మునఁగృతదృష్టిఁ జూచితా
వెంతయుఁబ్రీతితో నతిఁకొని • యెన్నఁగ హితవై తనపుణ్యుఁడున్నతిన్. ౧౦౧

వ. తదనంతరంబ ధర్మతనయుండు, ౧౦౨

క. పరమాసనమున నునిచియు । పరిమితహర్షంబుతోన • పర్యావిధులన్
గురుఁబూజించువిధమ్మునఁ । గురువృషభుం డఖిలలోక • గురుఁ బూజించెన్.

క. ఏమఱక జనులయొంగ । క్షేమంబుల నడుపుచున్న • కృష్ణుని యొంగ
క్షేమంబులడిగి యపుడుసు । హాముదమున ధర్మసుతుఁడు • హరికిట్లనియెన్.

క. ధ్యేయుఁడవు సకలకార్య । స్థేయుఁడవు నమ్రులకు వి • ధేయుఁడవు నయో
పాయజ్ఞుఁడవీజగముల । నీయెఱుఁగనియవియుఁగలవె • నీరజనాభా. ౧౦౫

వ. అయినను నాయర్థిత్వంబునం జేసి నీకెఱింగించెద. ౧౦౬

సీ. పాండుమహీపతి • వనిఁ జేసి నారద మునివచ్చి వీరెల్ల • వినుచునుండ
రాజసూయంబు వి • రాజితంబుగఁ జేసి పితృపితామహులకు • హితము సేయు
మునినన్నుఁ బని చెనే • య్యమునఁ నోనాకిట్టి బలముసామర్థ్యంబు • గల్గు టెఱిఁగి
పని చెనో తత్క్రి • తు • ప్రారంభమున[19] కొడఁ బడితి వీరందఱుఁ • గడఁగిడీని

ఆ. నిత్యసత్యవచన • నిపుణనిర్మలబుద్ధి । నిర్ణయించి పనుప • నీనియొంగ
కాంక్షనున్నవాఁడఁ • గమలాక్షయటనధ । ర్మాత్మజునకు నిట్టు • లనియెఁ జక్రి.

క. పురువృషభ సర్వగుణముల । సుచిరతేజుఁడవు రాజ • సూయాఖ్యమహా
ధ్వరమునకు నీవ యర్హుఁడ । వరిసూదనశౌర్యులయిన • యనుజులబలిమిన్.

వ. తొల్లి జామదగ్న్యుండైన పరశురామునిచేత ధాత్రి యపగతక్షత్రంబైన నంతనుండి హైహయవంశంబును నిక్ష్వాకువంశంబును దక్కఁ దక్కిన వంశంబులెల్లం గృత్రిమంబులుగాని మకుటార్హంబులుగా వీరెండువంశంబులవలన నేకోత్తరశతవంశంబులయ్యె. మఱియయాతి భోజ వంశంబులవలనం జతుర్దశ వంశంబులయ్యె. ఇట్టి సకలక్షత్రియులనెల్లజయించి జరాసంధుం డున్నవాఁడు వానిసామర్థ్యంబు చెప్పనశక్యంబు. ౧౦౯

క. అతిదర్పోద్ధతుఁడు మహా । ద్భుతభూరిబలుండు చేది • భూపతి సేనా
పతియయి శిశుపాలుఁడు సం । తతమును నాతనినకొలుచు • దర్పయుభక్తిన్.

---

19 ఒడఁబడు = సమ్మతించు.

క. ఆయతభుజవీర్యులుమా । యాయోధులుహంసడిచికులనువారలుని
ర్జేయులుపరస్పరస్నే । హాయత్తసుచిత్తులతని • యాప్తులధీశా. ౧౧౧

వ. అయిద్దఱును గౌశికచిత్రసేనులను నామంబులతో మహాసేనా సమన్వితులై వానికివామదక్షిణభుజంబులుంబోలె సర్వసాధనసమర్థులై వర్తిల్లుదురు మఱియు వరుణునంతయబలవంతుండు పశ్చిమదిక్పతి భగదత్తుండను వాఁడు పాండురాజసఖుండగుటంజేసి నీకుమనంబున భక్తుండయ్యును భయంబున జరాసంధునకు వాక్కర్మంబుల నతిసేయుచుండు చేదిపతులలోనఁ బురుషోత్తముండును నంగవంగపౌండ్ర కిరాతపతులలోనఁ బౌండ్రక వాసుదేవుండునుమదీయనామచిహ్నంబులుదాల్చిజరాసంధుంగొలుతురు.ప్రాగ్దక్షిణదిగ్భాములరాజులుపురుజిత్తుండును గరూశ కలభ నకుల సంకర్షణ సూపహిత మనోదత్త చక్ర సాల్వేయ యవనులును వానిన సేవింతురు. ఉదీచ్యులైనయష్టాదశ క్షత్రకులంబులవారును త్తరపాంచాలశూరసేన పుష్కరపుళింద కళింగకుంతి మత్స్యదేశంబుల రాజులును దక్షయంబునఁ దమతమ దేశంబులు విడిచి వానిన కొలుచుచున్నవారు. మఱియును. ౧౧౨

ఉ. ఘోరరణంబులోననధి • కుంగృతబంధుజనాపకారు నే
దారుణలీలఁగంసునతి • దర్పితుఁజంపుటఁజేసియమ్మహో
శూరుఁడుగంసభార్యదన • కూఁతురుగావున దానిసంతత
ప్రేరణనాకుపద్రవము • పెక్కువిధంబులఁజేసె[20]నీసునన్. ౧౧౩

క. భూమీశహంసడిచికులు । నామగధాధీశ్వరుండు•నమ్మువ్వురును
ద్దామభుజవీర్యసంపద । తోమూఁడుజగములనోపు • దురుసాధింపన్. ౧౧౪

వ. జరాసంధుండును నాయుధనిహతులుగాని హంసడిచికులతోడ వచ్చి మథురపైవిడిసిన నేనునతివీరులైన యదువృష్ణిభోజాంధకవరుల యష్టాదశ సహస్రవాహితంబులతోసమకట్టి మహాయుద్ధంబుసేయుచు నుపాయంబున హంసుండు సమరనిహతుండయ్యెనని డిచికునకుఁజెప్పంబంచిన నప్పలుకులు నిక్కంబులుగావగచి. ౧౧౫

చ. అనవరతంబునిష్టుఁడగు • హంసుఁడులేనిజగంబులోని జీ
వనమదియేలనాకనుచు • వారినిమగ్నశరీరుఁడైక్షణం

20 ఈసు=ఈర్ష్య.

బునడిచికొంటిమి పృథ్వీగనీఁ, బొందెఘువంబుగదానినక్కడన్
వినిమ్మృతుఁడరాజ్యాహంసుఁడని, వీరుఁడుతద్గత[21]సౌహృదంబునన్. ౧౧౬

వ. అట్లు కౌశికచిత్రసేనులు పరలోకగతులైన నసహాయుండై జరాసంధుండు మగిడి మగధపురంబునకుం జనియె. నేమును వానితోడి వైరంబు బలవంతంబైన నమ్మథురనుండనొల్లక కుశస్థలంబునకు వచ్చి రైవతకపర్వతంబు నఘనంబుగా దుర్గంబు నిర్మించికొని భవదాశ్రయంబున సుఖంబున్నవారము. ౧౧౭

ఉ. ఖలుఁడు బృహద్రథాత్మజుఁడు, గర్వితుఁడై మహిలోని రాజులన్
బెలుకురఁబట్టి తెచ్చి చెఱఁ, బెట్టె గిరివ్రజమన్పురంబులో
సొలయక నిత్యమొక్కొకని, సూనరివోలె వధించి నేమమున్
బలిమియు నేర్పడంగఁడగి, భైరవపూజలొనర్చునుగ్రుఁడై. ౧౧౮

క. ధరణీశ వానిఁ జంపుడు । నురుతరసామ్రాజ్యవిభవమున్నతితోను
స్థిరముగు నీకు సుమతిభా । సురముగ సమకూఱు రాజసూయము సేయన్.

సీ. రక్షణంబున భగీరథుఁడు జయంబున నయ్యువనాశ్వుండు నత్యుదగ్ర
బాహుబలంబున, భరతుండు దపమునఁ గార్తవీర్యుండును గరము బుద్ధి
నమ్మరుత్తుండును, నఖిలసామ్రాజ్యంబుఁ బడసిరి తొల్లి భూపాలయిప్పు
డిన్నిగుణంబులు నెన్నంగఁ గలవు నీ కది యేమి దుర్లభ, మద్దురాత్ము

ఆ. డెంత బలియుఁడయ్యు నెంత గర్వితుఁడయ్యుఁ దనకఠోరమవ్ర తాపమునను
విగతవిభవుఁడగు వివేకవిహీనులకైన లక్ష్మి సుచిర, మగునె యెందు. ౧౨౦

* భీమసేనార్జునులు ధర్మరాజున కుత్సాహంబు గలిగించుట. *

వ. అనిన విని భీమసేనుండు ధర్మరాజున కిట్లనియె. ౧౨౧

క. ఆరంభరహితుఁ బొందునె । యారయ సంపదలు హీనుఁడయ్యును బురుషుం
డారంభశీలుఁడయి యక్క । తారంభుల నోర్చునెంత, యధికులనైనన్. ౧౨౨

క. కడునధికులతోఁ దొడరినఁ । బొడిచిన నొడిచినను బురుషుపురుషగుణంబే
ర్పడుఁ గాక హీనుఁ బొడుచుట । కడిఁదియె పౌరుషము దానఁ గలుగునె చెపుమా.

---

21 సౌహృదము=స్నేహము.

క. ఈహరికరుణయు నర్జును । సాహాయ్యముఁ గలుగ నీప్రసాదమున జగ
ద్ద్రోహుఁ జరాసంధుమహా । సాహసు వధియింతు నేను • సంగ్రామమునన్.

తే. అనఘ యేము మువ్వురము మాఁ • బెన్నెలల్లు
నీమహాయజ్ఞకార్యంబు • నిర్వహించు
మా జరాసంధపశువును • నఖిలగాత్ర
మాహుతులఁ జేసి తృప్తుల • మగుచు బరిమి. ౧౦

వ. అనిన నిభీమసేనువిక్రమవచనంబులకనుగుణంబుగా నర్జునుండిట్లనియె.

ఉ. [22]భూభుజులం జయింపుము వి • భూతి నొనర్పుము రాజసూయమున్
నా భుజశౌర్యవిక్రమగు • ణంబులకుం దగుచున్న యాఘన
శ్లాఘము దివ్యబాణరథ • లాభము శోభితమైన యాసభా
లాభమునొందుపాలసప • లగ్నము నొందు నెఱింగి వేడ్కగా. ౧౧

క. కులరూపగుణద్రవ్యం । బులు విక్రమపంపనంబు • భూవిదితములై
నిలుచు నవిక్రమునసనవి । గలిగియు లేని క్రియను గప • కాశంబులగున్. ౧౨

వ. మఱియు రాజసూయార్థంబు సామ్రాజ్యంబు గని జరాసంధు వధియించి నిఖిలక్షత్రియనిగ్రహణమోక్షంబు సేయు నంతకంటె మిక్కిలి యశోధర్మంబు లొండెయ్యవి యనిన భీమార్జునుల పలుకులు విని సంతసిల్లి నారాయణుం డిట్లనియె.

క. వెలయవిధిదృష్టినయమున । వలయుఁ బరాక్రమము సేయ • వసుధేశ్వర యి
గ్గలమగు బుద్ధియుఁ గడఁకయుఁ । గలవు పేర్చి కడియ చూడవె • కర్తవ్యములన్.

వ. కావున మేము మువ్వురముఁ గ్రమంబున పరాక్రమించి యాజరాసంధుపురంబునకరిగి నదీప్రవాహంబులు వృక్షోన్మూలనంబు సేయునట్లు వాని నిర్మూలంబు సేసెద మస్మద్రాష్ట్రంబు భూతంబులయిందంతరాత్మయుంబోలెఁ బన యంతరంబెఱుంగక యేకాంతశీలుండై సుఖంబనుభవించుటం జేసి వానియంతికంబునకరుగుట యశ్రమంబనిన నారాయణునకు ధర్మరాజిట్లనియె. ౧౩

క. దనుజాహితనీయాహవమున నెదిరి మహోగ్రమహాన • మునఁబడియును గా
లనిమిడుతవో లెనటికో । పనుఁడు జరాసంధుఁ డెట్లు • బ్రతుకఁగ నేర్చున్.

క. అట్టియతదారుణత్వము । నట్టియ జేయభుజవిక్ర • మాధిక్యము వా
డెట్టి క్రియఁబడసె నాతని । పుట్టినవిధ మెఱుఁగఁ జెప్పు • పొలుపుగ నాకున్.

---

22 భూభుజులు — రాజులు.

వ. అనియడిగిన ధర్మరాజునకుం గృష్ణుండిట్లనియె. ౧౩౪

సీ. అతిసమర్థుండుబృహద్రథుండనువాఁడు మగధనాథుండుస • న్మార్గమూరుఁ
డక్షౌహిణీత్రితయంబుబలంబునఁ బరులనోడించిన బలిమికాఁడు
కాశిరాజనువాసి • గాదిలికూఁతులఁ గవలవారిననతి • కాంతిమతుల
నమరంగఁబెండ్లియై • యనుపమప్రీతిన య్యిరువురయందు భో • గేచ్ఛసలిపి
తే. యందపత్యంబువడయుదు•ననితలంచి। విప్రమునిదేవపూజల • వివిధవిధులఁ
పుత్రకామేష్టులనునొండు•పుణ్యకర్మ । యుక్తులనుజేసిపడయంగ•నోపకలసి.

వ. పుత్రుఁడులేని విభవంబులేలయని నిర్వేదించి పత్నీద్వయసమేతుం
డై వనంబునకరిగి. ౧౩౬

ఉ. ఆవిపినాంతరంబునని • రంతరనిష్ఠననంతమోక్షు కాం
క్షావిధినొక్కబాలసహ • కారమహీజముక్రిందనుజ్జ్వల
త్పావకతేజుఁడై తపము • పాయకసేయుచునున్నధన్యుఁగా
క్షీవతుఁగాంచెగౌతము న • కిల్బిషమానసుఁజండకౌశికున్. ౧౩౭

క. ధరణీశ్వరుఁడమ్మునివరుఁ । బురాతనమునిప్రకాశుఁ•బుణ్యాత్మునిరం
తరకృతభక్తిసపర్యా । పరివస్యుండగుచుభక్తి • వదలకకొలిచెన్. ౧౩౮

వ. ఇట్లుపాస్యమానుండై చండకౌశికుండు బృహద్రథుఁగరుణించినీకిష్టం
బైనదానినిచ్చెద వేఁడుమనిన ముకుళితకరకమలుండై వాఁడిట్లనియె. ౧౩౯

ఉ. సంతతమైనసర్వసుఖ • సంపదగల్గియు దానికిందగన్
సంతతిలేమిఁజేసియది • సర్వముహేయముగాఁదలంచి ని
శ్చింతుఁడనై ధృతిందపము • సేయఁగవచ్చితిఁబుత్రజన్మమా
నంతకు నేనుమీదయఁగృ • తార్థతఁబొందుమ సన్మునీశ్వరా. ౧౪౦

వ. అనినంగరుణించి మునీశ్వరుండు పరమధ్యాన ముకుళిత లోచనుండై
యున్నంత. ౧౪౧

క. పవనవిధూతముశుకచం । చువిలూనముగాకయొక్క • చూతఫలంబ
య్యవనిజమువలన నమ్ముని । వరునిష్పృ[23]థూత్సంగతలము • పైపడఁబడియెన్.

వ. దానింబుచ్చుకొని యభిమంత్రించి చండకౌశికుండు బృహద్రథునకిచ్చి
యీఫలోపయోగంబువలన నీకొక్కపుత్రుండుద్భవిల్లునని చెప్పిన నాతండును

23 ఉత్సంగము—ఒడి.

గృహీతార్థుండై క్రమ్మఱ నిజపురంబునకు వచ్చి తనయిద్దఱు భార్యలకు సమంబుగ విభాగించి పెట్టినం దత్ఫలోపయోగంబున నయ్యిద్దఱు గర్భిణులై నెలబదియగు మాసంబున నొక్కనాఁటి రాత్రియం దవ్వారలకు. ౧౪౩

క. ఒకొక్కకకన్నును జెవియును । జెక్కును జను బొడ్డు మూఁపుఁ జెలువగు చేయున్
బ్రక్కయుఁ గుఱువును గాలును । నక్కజమయి మనుజశకలమపుడుదయించెన్.

క. అమ్మానిసి[24] వ్రయ్యలుగని । యమ్ముదితలు వెఱచి పీని । నాత్మజుఁడని నె
య్యమ్మున నెట్టులు సూపుదు । మిమ్మనుజేశ్వరునకనుచు । నెంతయు లజ్జన్. ౧౪౫

వ. వీని నెవ్వరు నెఱుంగకుండ వెలుపల వైచి రండని తమదాదులం బంచిన వారలా రెండు వ్రయ్యలం గొనిపోయి రాజగృహద్వారతోరణ సమీపంబునఁ [25]చదుకంబునొద్ద నొక్కచోట వైచిన నచ్చదుకంబుననుండెడు రాక్షసి జరయను నది వానిబలియకావగచి పఱతెంచి. ౧౪౬

ఆ. ఎత్తికొనిచనంగ । నిమ్మగునట్లుగా । మొదలుచున్న వ్రయ్యలదిమి రెంటిఁ
గూడఁబెట్టి నవియుఁ । గూడియొండొంటితోఁ । జిక్కనంటి రెండు । నొక్కటయ్యె

క. ఆరాక్షసి యెత్తుకొనన్ । భారముగా వజ్రకఠిన । బంధురతనుఁడై
ధీరుఁడు బాలుండేడ్చెను । హారవమున దానిచేతు । లాడకయుండన్. ౧౪౮

వ. అబ్బాలకురోదనధ్వనివిని యంతఃపురంబునంగల ముదుసలి యవ్వాతెల్లంబఱతెంచి మహాహర్షంబుతో వానినెత్తుకొనిరట్టిసంభ్రమంబెఱింగి బృహద్రథుండు వచ్చి తేజోధికుండైన కొడుకుం జూచి తామ్రితలముష్టిం దన ముఖ పద్మంబునం బెట్టికొని దిక్కులు సెలంగనేడ్చుచున్న కొడుకుం జూచి కృతార్థీకృతలోచనుండయ్యె నట్టియవసరంబున నారాక్షసి కామరూపిణికావున మనుష్యస్త్రీరూపధారిణియై మగధరాజునకిట్లనియె. ౧౪౯

తే. ఏనుజరయను రాక్షసి నిప్పురంబు । చదుకమును బాయకుండుదు । సంతతంబు
నీకునిష్టంబుసేయఁగ నెమ్మితోడఁ । గోరుచుండుదు నదిసను । కూతురేఁడు.

వ. నీయిద్దఱు దేవులకుద్భవిల్లిన యిమ్మనుష్యశకలంబులు రెంటిని నీదాదులు తెచ్చి యిచ్చదుకంబునొద్ద వైచిపోయిన నేనువానిం గూడబెట్టుడు నవ్వడ వజ్రఘన శరీరుండై కుమారుండు మేరుగిరి శృంగంబునుంబోలె నాకెత్తికొన నశక్యం

24 వ్రయ్య = బ్రద్ద. 25 చదుకము = నాలుగుమార్గములుకలియుచోటు.

బయ్యె వీనినొప్పుకొనుమనిన విని బృహద్రథుండు ముదిత హృదయుండై దాని
ట్లనియె. ౧౫౧

ఉ. ఇచ్చకువచ్చుపూజనల • నెంతయు సంతసమంది తొల్లి నా
కిచ్చెమునీశ్వరుండు దయ • నిత్తనయున్మఱియిప్డు నెమ్మితో
నిచ్చితివీవు రాక్షసివె • యిక్కులమెల్లను నిస్తరింపఁగా
వచ్చినభాగ్యదేవతవు • వారిరుహాయతచారులోచనా. ౧౫౨

వ. అనిదాని నతిప్రీతిం బూజించి కొడుకునెత్తికొనివచ్చి దేవీద్వయంబునకి
చ్చి జరయనురాక్షసిచేత సంధింపఁబడినవాఁడుగావున జరాసంధుండను పేరిడి
పురం[20]బష్టశోభనంబు సేయించి యారాక్షసికి కోటనుత్సవంబు సేయించుచుం గొ
డుకునతిగారవంబునం బెంచిన. ౧౫౩

క. ఈహితవిధానములలో । కాహితదుస్సహనతేజుఁ • డైవాఁడు మహో
త్సాహముతో వర్ధిల్లెను । తాహుతులఁ బ్రవృద్ధిఁ బొందు • నగ్నియుఁ బోలెన్.

* జరాసంధునియొద్దకుఁ జండకౌశికుండు వచ్చుట. *

వ. ఇట్లు జరాసంధుండు పెరుచున్నఁ గొండొక కాలంబునకుఁ జండకౌశికుం
డందులకు వచ్చిన నతిముదంబునం బుత్రమిత్ర కళత్ర భృత్యామాత్య సహితుం
డై బృహద్రథుం డెదురువోయి యమ్మునీంద్రునకు నమస్కరించి తోడ్కొనివచ్చి
యుచితాసనంబున నునిచి యడుగులు గడిగి యర్ఘ్యపాద్యాదివిధులం బూజించి
రాజ్యంబుతోడం దనసర్వస్వంబును నివేదించి కొడుకుం జూపినం జూచి సంతసిల్లి
మునివరుండిట్లనియె. ౧౫౪

క. జరయను రాక్షసి నీకుం । గరముపకారంబు సేసె • ఘనముగ దానిన్
ధరణీశ యే నెఱింగితి । నిరుపమనిరతిశయయోగ • నిష్ఠితబుద్ధిన్. ౧౫౫

వ. ఇక్కుమారుండు కుమారునంతియ శక్తిసంపన్నుండై త్రిపురాంతకు
నంతకహరుం బరమేశ్వరుం దనకు సన్నిహితుం జేసికొను నెంతబలవంతులయ్యు
ను వైరివీరులు వీనిదాఁకి యగ్నిం దాకినశలభంబులుం బోలె నడంగుదురు గరుడునిగతి
నన్యవిహగంబు లనుగమింపనోపనియట్లు మానవులు వీనివీర్యంబున ననుగమింప నోప

20 అష్టశోభనంబు=ఎనిమిదివిధములగు మంగళములు.

రు, తేజస్విలలోన నాదిత్యుండు వెలుంగునట్లు వీఁడు మూర్ధాభిషిక్తులలోన మిగిలి వెలుంగు నదీరయంబు మహాపర్వతంబుల భేదింపనోపనియట్లు దివ్యాస్త్రంబులు వీనిదేహంబు భేదింపనోపవు సముద్రంబు మహానదులం జేకొనునట్లు వీఁడు పరమహీపతుల సంపదలుచేకొనునని జరాసంధుసామర్థ్యంబుచెప్పి చండకౌశికుండగిగిన. ౧౫౯

క. తనయునతిరూపయౌవను । ననుపమునభిషిక్తుఁజేసి • యవనీభరమా
తనిఁబూన్చిసభార్యుండై । యనఘతపోవనమునకుబృ • హద్రథుఁడరిగెన్.

వ. ఆజరాసంధుండును నాయుధహతులుగాని హంసడిచికులు దనకుసహాయులుగా నపరాజితంబైన పరాక్రమంబునం బరచక్రపతులభంజించుచు.

చ. అయనయహీనుఁడైన పతి • యట్లువిఖండితపక్షతిద్వయుం
డయిన ఖగేంద్రునట్లుమఱి • హంసుఁడునాడిచికుండునంతక
[27]క్షయగతులైననిష్ఠగత • గర్వమున న్మగధేశ్వరుండు ని
శ్చలమతినున్నవాఁడునిజ • సంక్షయకాల విశంకితాత్ముఁడై ౧౬౦

ఉ. అమ్మగధేశునుగ్రబలు • నాయుధయుద్ధమునంజయింపఁగా
నిమ్మహినోప రెవ్వరును • మేశ్వరుఁడట్టివరమ్మువానికి
న్నెమ్మినొసంగెఁగావున వి • నీతుఁడు వాయుసుతుండుమల్లయు
ద్ధమ్మునఁజంపునాతని ను • దగ్రమహాభుజశక్తి మేర్పడన్. ౧౬౧

క. బలిమిమెయిఁబార్థరక్షా । బలమునుపవనసుతుబాహు • బలమునునాని
ర్మలనీతిబలమునీకుం । గలుగనసాధ్యములుగలవె • కౌరవనాథా. ౧౬౨

చ. తడయకయేఁగినీతిబల • దర్పములొప్పఁగవానిడాసిక
వ్వడియును నేనుభీముఁడున • వశ్యముఁబోర బృహద్రథాత్మజుం
గడిఁదిరిపున్వధింతుము జ • గన్నుత నన్నెదనమ్ముదేనియి
ల్లడయిడుభీమునర్జునున • లంఘ్యబలాఢ్యులనావశంబునన్. ౧౬౩

వ. అని నిశ్చయించిపలికిన నారాయణుని వీరశ్రీ విభాసితముఖులైన భీమార్జునులంజూచి సంతుష్టాంతరంగుండై ధర్మతనయుండిట్లనియె. ౧౬౪

చ. ప్రియహితసత్యవాక్య యరి • భీషణకృష్ణ భవన్నియోగసం
శ్రయమునను న్న మాకధిక • శత్రుజయంబగుటేమి పెద్ద ని

27 క్షయము = ఇల్లు.

శ్చయముగనింక మోక్షితులు • సర్వమహీపతులిమ్మహాధ్వర
క్రియయును సిద్ధిఁబొందెఁ గృత • కృత్యతఁగీర్తివెలుంగుచుండఁగన్. ౧౬౫

క. ధరణీధరసర్వగుణా । కరుణాకరనిరతసర్వ • కార్యైకధురం
ధరనినుజడసినమాకును । హరివిక్రమపడయరాని • యవియునుఁగలవే. ౧౬౬

వ. అనిసంతసిల్లి మఱియు నాత్మగతంబున. ౧౬౭

క. నయనములునాకుఁబవనత । నయవిజయులుమనముకమల • నాభుఁడువీరిం
బ్రియహితులఁబాసినిమిషం । బయినను నెట్లుండ నేర్తు • నవిచేష్టుఁడనై.

వ. అయినను నాహ్వానీయంబుకరంబు హృద్యంబగుచున్నయది కృష్ణార్జు
నులందలంచినవారికి శ్రీవిజయంబులగుననిన నిమ్మహాపురుషుల సహాయులుఁగాఁ
బడసిన భీమసేనునకు శ్రీవిజయంబులగుటకేమిసందియంబని నిశ్చయించి మీకుఁ
గార్యసిద్ధి యయ్యెడును యరుగుండని పంచిన. ౧౬౯

## * శ్రీకృష్ణ భీమార్జునులు జరాసంధుఁజంపఁబోవుట. *

క. పోరరిపుఁజంపనరిగెడు । వీరులవార్ష్ణేయపాండ • వేయులసింహా
కారులఁజూచిమనంబున । ధీరుఁడుముదమందెనయ్యు • ధిష్ఠిరుఁడంతన్.

వ. కృష్ణభీమపార్థులు వీరశ్రీవిభాసితముఖులై కృతస్నాతకులై చని య
నేక పర్వతంబులు గడచి తత్ప్రభవంబులైన కాలకూట శోణ కంటకీయంబుల
ను నేఱులలంఘించి సరయూనదియునుం బూర్వకోసలమిథిలాదేశంబులును గం
గయుంగడచి పూర్వాభిముఖులై నిరంతరప్రయాణంబుల నమ్మగధదేశంబుఁజొ
చ్చి గోరథంబను పర్వతంబెక్కి. ౧౭౧

చ. ఉరుతర[28]హర్మ్యమాలికల • నొప్పుగిరివ్రజమన్పురంబుఁగాం
చిరినవసౌరభప్రసవ • చిత్రవనావళిఁ గల్గుదానినె
వ్వరికి దురాసదంబులగు • వజ్రమయోన్నత వప్రచారుగో
పురములదాని నయ్యలకఁ • బోలెడుదాని మహార్థసంపదన్. ౧౭౨

వ. కనిదాని సమృద్ధికచ్చెరువడి యచ్యుతుండు భీమార్జునులకిట్లనియె.

---

[28] హర్మ్యము=ధనికులయిల్లు.

క. గోరథమును ఋషభము వై । హారము ఋషి గిరియుఁ జైత్య • కాద్రియు ననఁగా
నీ సూరెల గిరులేను నునివి । శూరభటుల వోలెఁ గాచి • చుట్టును నుండున్. ౧౭౪

వ. కాన నందు జేసి యప్పురంబు గిరివ్రజంబు నాఁబరఁగె నిందుఁ దొల్లి గౌతముం డౌశీనరియను శూద్రయందుఁ గక్షీవదాదుల సృజియించె నట్టి గౌతమానుగ్రహంబున నీమగ్గబలంబునం జేసి యిమ్మాగధుల నెవ్వరు జయింపనోపరనుచుఁ దద్ద్వారంబునం బురంబు సారనొల్లక చైత్యక గిరిశృంగంబున కరిగి యం దున్నమూఁడు భేరులం జూచి తొల్లింటి మాగధులు మానుషాదం బను ఋషభంబు వధియించి దాని చర్మంబున వీని నిర్మించిరి. అవి యిప్పురంబు వింతవారు సొచ్చినప్పు డమ్మ్రని శక్తిం జేసి మ్రోయు ననిన. ౧౭౫

ఉ. దారుణవజ్రచాపభుజ • దండము లం బలవద్విఘాన గం
భీరులు ధీరులాక్షణమ • భేరులు మూఁడును వ్రచ్చి చైత్యక
స్ఫారనితంబదేశమున • భగ్నము చేసి గిరివ్రజంబున
ద్వారమునందుఁ జొచ్చిరతి • దర్పిత యాదవ కౌరవోత్తముల్. ౧౭౬

క. ఘోరాకారులు మాలా । కారగృహంబులకు గంధ • కగృహములకుఁ
దారరిగి ముప్పురుబలా । త్కారంబునఁ గొని రిపుష్ప • గంధములొప్పన్.

వ. అందు మాల్యాలంకృత వేషులుం జందనాగురు రజోభూషిత వక్షులు విస్మయమాన మాగధ నిరీక్ష్యమాణులు నై రాజమార్గంబు దఱియం జని యందనవరతంబును బ్రాహ్మణులకు సుప్రవేశంబగుచున్న జరాసంధుమందిరంబు గోవాసంబు హైమవత సింహకిశోరంబులు చొచ్చినట్లు యాదవ పాండవ సింహంబులు చొచ్చిన. ౧౭౭

* జరాసంధుఁడు కృష్ణభీమసేనార్జునుల కెదురువచ్చుట. *

తే. అర్ధరాత్ర మైన • నభ్యాగతద్విజ । స్నాతకులకు నెదురు • సనికరంబు
భక్తిఁ బూజ లిచ్చు • పరమవ్రతుం డప్పు । డెదురువచ్చి వారి • కిష్ట మెసఁగ. ౧౭౮

క. ధీయుతుఁ డై మధుపర్కము । సేయఁగ సమకట్టి దానిఁ • జేకొన నిమ్మా
పాయుల గర్వంబున నభి । ప్రాయంబు నెఱింగి మగధ • పతి యిట్లనియెన్.

సూరెలు=పార్శ్వములు.

తే. స్నాతకుల రేనిపూవులుఁ జందనంబు లనునెఱిమిసిఁ గొని తాల్పఁ జైత్యకాద్రి
తటము భేరులు వ్రచ్చి దోర్దర్ప మెసఁగఁ జులుకి సద్వారమునఁ బోయిలు సొగఁగనఁగు నె

వ. మఱియు నా కాపించు మధుపర్కంబు పరిగ్రహింపనొల్లమి యిది యే
మి మీరు వేషధారులు కావలయు మీ వేషంబున బ్రాహ్మణత్వంబును మహాసత్త్వ
దీర్ఘబాహువృషులవక్షోలక్షణంబుల క్షత్రియత్వంబును బ్రకాశింపుచున్నయది యని
న నారాయణుం డిట్లనియె. ౧౮౨

క. స్నాతకులు పుణ్యకర్మస । నాతనులన బరఁగు బ్రాహ్మణక్షత్రియవి
ట్ఛూద్రులయందును క్షత్రియ । జాతస్నాతకుల మేము జనపవినుతనిధీ. ౧౮౩

వ. ద్వారంబున మిత్రనివాసంబును నద్వారంబున నమిత్రనివాసంబును
జొచ్చుట బాహువీర్యసంపన్నులైన క్షత్రియులకుం గర్తవ్యంబు మఱి గంధమాల్యం
బులయందు లక్ష్మియుండుం గావున బలాత్కారంబున గంధమాల్యంబులం గొంటి
మి నీయందు మాకు నొండు కార్యంబు గలుగుటం జేసి నీ యిచ్చు నర్ఘ్యంబుఁ గొననొ
ల్లమనిన వారికి జరాసంధుం డిట్లనియె. ౧౮౪

ఆ. మీకు నాకు నేను మీకు నెన్నఁడు మున్నపకార మాచరించినదియు లేమి
మీకు నేల నేన మిత్రుండనైతి [30]నిరాగసుండ సన్ను తాన్వితుండ. ౧౮౫

క. సురమునివరులకు వసుధామరులకు భక్తుండ సుత్త । మక్షత్రియులా
చరితుండ ననిననవనీ । శ్వరుం డిమ్మెగ ఫేర్కొనగ నకుం దాని ట్లనియెన్. ౧౮౬

క. కులగర్వార్ధ మఖిలనృప । కులోద్వహాసియోగమునన సంచిత శత్రు
ప్రళయవిధాయుల మైయుం । డలసన్వచ్చి నెమి దుష్ట దూషణబుద్ధిన్. ౧౮౭

సీ. కడఁగి యత్యుత్తమక్షత్రియచరితంబు నందు వర్తిల్లుదు నంటి జనుల
కెవ్వరికెన్నండు నెగ్గొనరింప నే నంటి సత్క్షత్రియు లవనినోరులు
నీయట్లు పాపులై నృపతులఁ జెఱఁబెట్టి పశువధించుచుఁ బశుపతిను మేలు
వరముఁ బూజించిన వారును గలరె మున్నింతకు నగ్గల మెద్దియొగ్గు

ఆ. కారణంబు లేక దారుణంబగు సాధుహింస సేయు జనుఁడు నెల్లవారి
కప్రియుండు కాక యప్రియలక్షణం । బొందు గలదె తలఁప యుత్తములకు.

వ. నిర్దయుండవై సిద్ధోసులైన సధర్ముల వధియించుకంటె మిక్కిలిపాత
కంబొండెద్ది నీయట్టి పాపకర్ములను పేక్షించిన నిఖిలధర్మరక్షణక్షములమైన మమ్ముఁ

[30] నిరాగసుఁడు—నిరపరాధి.

దత్వావంబునొందుమని పాపభయంబునంజేసి నిన్నునిగ్రహింపవచ్చితిమి కాకం
టె నధికుండైన క్షత్రియుండు లేఁడని నీవుగర్వంబున నొరులనవమానించి పలుక
వలదు. ౧౪౯

క. అవినీతులై మహాత్ముల । నవమానము సేసిమునుబృ ॰ హద్రథదంభో
ద్భవకా ర్తవీర్యులనువా । రవజితులై రొరులచేత ॰ హతబలులయ్యున్. ౧౫౦

తరల. అతులవిక్రమసంపదన్రణ ॰ యజ్ఞదీక్షితులై రిపు
ప్రతతినోర్చినవీరులుగ్రత ॰ వంబుఁ జేసినవారుస
ద్గతిఁ బోదురుగాక యిట్లప ॰ కారదారుణవృత్తిను
ద్ధతినిభైరవ పూజఁజేసిన ॰ దానసద్గతిగల్గునే. ౧౫౧

తరల. చెడకునావచనంబు సేయుము ॰ చెచ్చెరన్ధరణీశులన్
విడిచిపుచ్చుము నేనుకృష్ణుఁడ ॰ వీఁడుభీముఁడువాఁడుగ
వ్వడిభవత్క్రూతదారుణంబను ॰ వహ్నియార్పఁగనున్నయ
క్కొడిఁదివీరులు వీరలిద్దఱు ॰ గర్వితులుక్కురుసింహముల్. ౧౫౨

క. కడుఁగ్రూరుఁడవై నృపతుల । విడువనినాఁడాజిఁబాండ ॰ వేయులునీయు
క్కుడఁచిభుజశక్తియేర్పడ । విడిపింతురుకడిమినఖిల ॰ [31]విషయాధిపులన్.

వ. అనినవిని జరాసంధుండు సటాసముత్పాటనకుపిత కుంజర వైరియుం
బోలెఁ గడునలిగి పటుకుటిలభ్రుకుటితటఘటిత నిటలుండగుచుఁ బురుషోత్తమున
కిట్లనియె. ౧౫౪

క. అమితపరాక్రమముననా । క్రమించిపరనృపులనోర్చి ॰ గర్వించుటదో
షమెయిదిసత్క్షత్రియధ । ర్మమునేనెప్పుడుపరాక్ర ॰ మప్రతుఁడనిలన్. ౧౫౫

క. దేవార్థముగాఁ దెచ్చిన । యీవసుధాధిపులనేల ॰ యేవిడుతుఁబ్రతా
పావజితరిపుఁడఁగావున । నీవెఱుఁగవెతొల్లిధార ॰ ణీధరనన్నున్. ౧౫౬

సీ. సమకట్టిసైన్యంబుసైన్యంబుతోనొండెఁదోడరిమీమువ్వుర ॰ తోడనొండె
నిద్దఱితోనొండె ॰ నెక్కొటిమొక్కని తోనొండెఁబోడిచెడదోర్బలమున
వేయాయుధంబుల నెమ్మెయిఁబోరంగ నిక్షమెయ్యదియుత్సహింపుఁడనిన
నొక్కనితోయుల్వ ॰ రుద్ధతులై పూని యుద్ధంబు సేయుటయుచితమగునె.

---

31 విషయము = దేశము.

ఆ. యధికబాహుబలుల, మైనమామువ్వుర। యందు నొక్కరుని మహాబలాఢ్యుఁ
గోరికొమ్ము వాఁడు, ఘోరంబుగా నిన్ను। మొనసి మల్లయుద్ధమున జయించు.
క. అనిన మురవైరి పలుకులు। విని బార్హద్రథుఁడు భూరి, వీరు మరున్నం
దనుఁ గోరికొని యొసీతం। డని సేనయగు నాకు ననుచు, నతిదర్పితుఁడై. ౧౯౮

వ. ఇట్లు జరాసంధుండు భీమసేనుతో మల్లయుద్ధంబు సేయ సమకట్టి తనతనయు సహదేవుని రాజ్యంబున కభిషిక్తుం జేసి పురోహితకృతస్వస్త్యయనుండై.

తే. బలియుఁ డప్పుడు వెండ్రిక, ల్పాదిముడిచి। గండె సగదాల్చి తనవీర, ఘనతవృత్తి
నుద్ధతుఁడు మల్లయుద్ధస, న్నద్ధుఁడగుచు। నలరె నెంతయు వేడుక, నమితబలుఁడు.

వ. భీమసేనుండు వానికి నక్కజంబుగా మల్లయుద్ధసన్నద్ధుండై ప్రతిఘటించి నిలిచె నంత. ౨౦౧

## * భీమజరాసంధుల మల్లయుద్ధము. *

మ. సమసత్త్వాతిశయుల్వృకోదరజరా, సంధుల్సముద్యత్పరా
క్రమ మొప్పంగదునర్గి యొండొరులఁజు, ట్టాండ్రాఁకి రన్యోన్యదు
ర్దమదోర్దండపటుప్రహారజనిత, ధ్వానంబు బ్రహ్మాండభాం
డము నిండన్లయ[32]కాలదండధరచం, డక్షోభమో నాజనుల్. ౨౦౨

క. కర్షితరిపులన్యోన్యా। కర్షణసంకర్షణాప, కర్షణములసా
మర్షులయి పెనఁగిరాహవ। హర్షంబునఁ బవనసుతబృ, హద్రథపుత్రుల్.

క. వ్యాయామకర్కశస్థిర। కాయులయుద్ధముభయాన, కంబయ్యె మహా
గ్రాయసపరిఘాయసకఠి। నాయతభుజదండదారు, ణాఘాతములన్.

చ. అతులబలుల్పరస్పర జ, యార్థులు పార్థివపుంగవుల్మరు
త్సుతమగధేశ్వరుల్సమర, శూరులు దారుణలీలఁ బోరిరూ
ర్జితభుజశక్తు లేర్పడఁగ, సింహగజేంద్రులయట్లు వజ్రప
ర్వతములయట్లు ఘోరతర, వాసవవృత్రులయట్టులిద్దఱున్. ౨౦౫

వ. ఇట్లు కార్తికమాసంబునం దొడంగి భీమజరాసంధు లెడయుడుగక యొండొరులం బట్టియుఁ గిట్టియు నడిచియుఁ బొడిచియు[33]దాఁచియుఁ ద్రోచియు మ

---

32 లయకాలదండధరుఁడు—ప్రళయకాలయముఁడు. 33 దాఁచు=తన్ను.

హోయుద్ధంబు సేయుచుఁ ద్రయోదశినాఁడిద్ధఱుంగిట్టి మల్లయుద్ధకౌశలం బేర్పడం బెనంగు వేడఁ జతుర్దశినాటిరాత్రి యందుం జరాసంధు నతిశ్రాంతభావం బుపల క్షించి యధోక్షజుండు భీమునకిట్లనియె. ౨౦౬

చ. విరహితసత్త్వుఁడయ్యెఁ బ్రతి • వీరుఁడువీని నశేషధారణీ
శ్వరనికరాపకారునతి • సాహసికున్వధియించినీభుజ
స్థిరతయెలర్ప నయ్యనిల • దేవుబలంబును నీబలంబుఁ భా
సురముగఁ జూపుమువి • శుద్ధయశోనిధిమారుతాత్మజా. ౨౦౭

వ. అనిప్రబోధించిపలికిన ననిలతనయుండనిలదేవునిం దలంచి తత్ప్రసా దంబున నధికసత్త్వసమేతుండై. ౨౦౮

ఉ. ఆతనిఁబట్టిమొత్తి నిహ • తాహితవీరుఁడు వానిముక్కు నకా
వాతనుగర్ణరంధ్రముల • వారకశోణితధారలాల్కఁగా
వాతసుతుండువీచెశత • వారములుద్ధత చండవాతసం
ఘాతవివర్తమానతృణ • ఖండసముండగుచుండమాగధున్. ౨౦౯

వ. మఱియును. ౨౧౦

క. [34]వెఱచఱవఁబట్టికొనివడిఁ । జఱచిజరాసంధునొడలి • సంధుల రెమ్ము
ల్విఱచి వధియించియార్చెను । వఱలఁగభీముండుభువనవలయంబదర్వన్.

చ. అవనితలంబుపర్వినొ హి • మాచలశృంగము భగ్నమయ్యెనో
శ్రవణవిదారణంబయిన • శబ్దముదానిదియేమియొకొక్కొ భై
రవమయివీచెనంచును బు • రంబునవారు భయంబునొందిర
య్యువిదల గర్భముల్గలఁగె • నుక్కడఁగెన్ మగధేశుసైన్యముల్. ౨౧౨

వ. ఇట్లు భీమసేనుండు జరాసంధుంజంపి వానివధియించుట జగద్విది తంబుగాఁ దదీయనగరద్వారతోరణ సమీపంబునం దత్కళేబరంబువైచి సర్వ జనభయంకరుండై యుగాంతకాల రుద్రుండునుంబోలె నున్నంత నాదిత్యోద యంబైన. ౨౧౩

సీ. గరుడధ్వజుండప్డు గరుణాసమేతుడై యమ్మాగధులకెల్ల • నభయమిచ్చి
తొలుగిజరాసంధుచే నిగృహీతులై యున్న పృథివీపతులవిడి • పించెఁజఱల

---

[34] వెఱ=భీతి.

మోక్షితులైనస • ర్వక్షత్రియులచేత సంతుష్టరత్నపుంజములజేసి
పూజితుండైతన • తేజంబువెలుఁగంగ సహదేవునజ్జరా • సంధతనయు
ఆ. నోడకుండుమనిత• మన్నతరాజ్యంబు।నందునిలిపిహృదయ • హారివివిధ
రత్నరాజిసుంద•రంబైనమగఁ దేశు।రథముఁ దేరఁబంచె • రయముతోడ. ౨౧౪

వ. అదితొల్లి తారకాసురసంగ్రామంబున నింద్రారూఢంబైనది దాని నింద్రునివలన వసువసురాజావడసె. వానివలన బృహద్రథుండువడసెనని తద్దివ్యరథప్రభావంబుసెప్పుచు భీమార్జున సమేతుండై యారథంబెక్కి చక్రధరుఁ డఖిలరాజ[*]చక్రంబుతో నింద్రప్రస్థగమనోన్ముఖుండై గరుడునిందలంచుడుదక్షణంబ.

క. అనలప్రభాభిశోభిత । ఘనతరతనుదీప్తులొప్పఁ • గావచ్చివడి
• న్వినతాతనయుఁడువినయా । వనతోరుశిరస్కుఁడయ్యె • వనజాక్షునకుŋ.

వ. ఇట్లువచ్చినవైనతేయుం దద్దివ్యరథ సారథ్యంబునందునియోగించి మనోవాయువేగంబునం గృష్ణ భీమ విజయులింద్రప్రస్థపురంబుప్రవేశించిరంత. ౨౧౬

మ. జనసంతాపకరున్మదోద్ధతుజరా • సంధున్బలాఢ్యున్రణం
బునభంజించెఁబ్రభంజనాత్మజుఁడు భూ • భృద్వీరులందన్నిరో
ధననిర్ముక్తులఁజేసెనింక జతురం • తక్షోణికింధర్మనం
దనుసామ్రాజ్యముప్రాజ్యమయ్యెనని మో • దంబందిరుర్వీజనుల్. ౨౧౭

క. ఆయుధనిహతుఁడుగానియ। జేయుజరాసంధుభీమ • సేనుఁడు వీర
శ్రీమొసఁగనోర్చెఁగాక । త్వాయతభుజశక్తినొరుల • కలవియెయంచుŋ.

క. పురజనులాశ్చర్యంబునఁ । గరమనురాగమునఁబరమ • కౌతుకమునఁజూ
చిరిభోరనవచ్చిన్పుకొ । దరదామోదరసురేంద్ర • తనయులఁబ్రీతిŋ. ౨౨౦

వ. కృష్ణభీమవిజయులిట్లు విజయవిభాసితులై వచ్చి ధర్మరాజునకు మ్రొక్కి జరాసంధుబంధనంబువలనం దమచేత మోక్షితులైన మహీపతులంజూపిన,

క. సవినయనతోత్తమాంగుల । నవనీశులనందఱినుయ • ధార్మప్రియగౌ
రవమునఁబూజించికురు । ప్రవరుఁడుదద్దేశములకుఁ • బరువడిపంచెŋ. ౨౨౨

వ. నారాయణుండును ధర్మరాజువీడ్కొని తద్దివ్యరథారూఢుండై ద్వారవతీపురంబునకుంజనియె నంతనిక్కడ. ౨౨౩

---

[*] చక్రము=సమూహము.

చ. భరతకులైకభూషణుఁడు • భాసురతేజుఁడు ధర్మనందనుం
డురుభుజవిక్రమంబున జ • యోన్నతిఁబొల్పుగ వీరులోకపా
లురయన భీముఁబార్థునకు • లున్సహదేవునిఁబంచె దూర్పును
త్తరమునుబశ్చిమంబుమఱి • దక్షిణమున్వరుసన్జయింపఁగన్. ౨౨౪

* భీమార్జుననకులసహదేవులు దిగ్విజయంబుచేయుట. *

వ. ఇట్లు పంచిన నలువురు నపారచతురంగబలసమేతులై నాలుగుసము
ద్రంబులపైనడుచు నపూర్వసముద్రంబులుంబోలె నాలుగుదిక్కులకరిగిరనిన విని
జనమేజయుండు వైశంపాయనునకిట్లనియె. ౨౨౫

క. నరవరులయ్యాయిదిక్కుల । కరిగిమహీపతులచేత • [36]నరిగొనిధనముల్
దెరలఁగఁదెచ్చినమార్గము । పరువడినెఱిఁగింపునాకుఁ • బరమమునీంద్రా.

వ. అనియడిగిన జనమేజయునకు వైశంపాయనుండిట్లనియె. ౨౨౭

సీ. అగ్నిదత్తంబైన•యద్దివ్యరథమెక్కి గాండీవధరుఁడతి • ఘర్మసమయ
[37]ఘర్మాంశుఁడునుబోలెఁ•గౌబేరదిగ్విజయార్థముగ్రప్రతా•పాగ్ని వెలుఁగఁ
జనిపుళిందావనీ • శ్వరునోర్చిప్రతివింధ్యుఁ డనువానినోడించి • యశ్రమమున
మఱియఖిలద్వీప • మండలేశులనెల్ల వశవిధేయులఁజేసి • వారుఁదన్ను

ఆ. భక్తిఁగొలిచిరాఁగ • బ్రాగ్జ్యోతిషంబుపై।విడిసెఁదత్పురంబు•విభుఁడనంత
బలములోడఁబన్ని•భగదత్తుఁడేతెంచి । విజయుఁదాఁకెసమర•విజయ కాంక్ష.

వ. ఇట్లు సాగరానూపవాసులైన యోధవీరబలంబుతోఁ బన్ని భగద
త్తుండు పార్థుతోనెనిమిది దివసంబులు మహాయుద్ధంబుసేసి తదీయబాణభగ్నబ
లుండై పార్థునకిట్లనియె. ౨౨౮

క. ఏనింద్రసఖుఁడనీవును।భూనాథసురాధినాథ • పుత్రుండవునీ
తోననిసేయుటుచితమె । యేనోడితి చెప్పుమెద్ది • యిష్టమునీకున్. ౨౨౯

వ. దానినచేయుమనవినవిని భగదత్తునకుఁబార్థుండిట్లనియె. ౨౩౦

క. కురువిభుఁడురాజసూయా । ధ్వరమొనరింపంగఁగడఁగె•ధర్మజుఁడునిరం
తరధర్మశీలుఁడాతని । కరివెట్టుము రమ్ముప్రీతి • నమ్మఖమునకున్. ౨౩౧

---

36 అరిఁగొనిపన్ను. 37 ఘర్మమువేఁడిమి.

వ. అనియాభగదత్తుచేత నపరిమితధనరాసులుగొని ధనంజయుండు ధనద దిశాభిముఖుండై యరిగి, ౩౨

క. అతులచతురంగసేనా। యుతుఁడంతర్గిరిబహిర్గి • రోపగిరులభూ
పతులననివార్చిశౌర్యో। న్నతిఁగొనియెనువారిచేత • నానాధనముల్.

వ. మఱియును గులూతదేశాధిపతియగు బృహంతునింబరాజితుం జేసియు త్తరకులూతవామదేవ గోదావరి మోదాపుర సునామ సూనంతులంబులను దేశంబుల రాజులజయించి దేవప్రస్థపురంబున సేనాబిందునోడించి విష్వగశ్వుండను రాజువిక్రమంబడంచి పార్వతేయులగర్వంబుడిపి బర్బర శబర తురుష్క పతులవశగులంజేసి మాళవ పౌండ్రకాశ్మీరత్రిగర్తలోహితసుధన్వగాంధారకాంభోజకోసలపతులచేత విచిత్రవస్తువాహన నివహంబులుగొని చిత్రాయుధ రక్షితంబైన సింహపురంబుసాధించి సింహాసనాసీనులైన వనచరపతుల వశ్యులంజేసి శ్వేతపర్వతపతినాక్రమించి బలిముఖచరుల దిశ్యులనువారి జయించి యటచని కాంభోజవటకుండను రాజుచేతం బూజితుండై హాటకదేశంబున మానసంబనుకొలన బుషికుల్యంబునుజూచి యందులరాజులచేత నపరిమితపదార్థంబులు దిత్తిరి కల్మాష మండూకాక్షమయూర హంస శుకవర్ణంబులైన హయంబులం బర్వతనిభంబులైన[38]యిభంబులంగొని యుత్తరకురుదేశంబులకుంజని హరినివాసంబను పురంబుపైవిడిసిన. ౩౪

సీ. తద్ద్వారపాలురుదారుణాకారులపారబలాఢ్యులు • పార్థుకడకుఁ
జనుదెంచిసురరాజసన్నిభునాతనిఁ జూచియచ్చెరువడి • శూరుఁడెందు
వీయట్టిరేకురు • నృపవరసర్యాప్త మయ్యోనీవిజయమీ • ర్యాతిశయము
వసుమతీనాథులె • వ్వరునిట్లుబలిమినై నిటవచ్చిరేతొల్లి • యేయుగముల

ఆ. నున్నతప్రతాపయుత్తరకురుభూములం ద్రుజనులువీని • నవనిచరుల
కివియగోచరంబులివియుసాధించియెయ్యవిగొనంగలేవు • తివిరినీవు. ౩౫

వ. అయినను నీవచనంబుసేయంగలవారమై పనుపుమనిన వారికి నర్జునుం డిట్లనియె. ౩౬

తే. రాజసూయాధ్వరముధర్మ • రాజుసేయ।నుత్సహించినవాఁడుద • దుత్సవమున
కిందుమీయందుఁగలవస్తు • వెద్దియయిన।నమ్మహీనాథుసాంరాజ్య • మహితయుల్ల.

38 ఇభము=ఏనుఁగు.

వ. ఆసిత నయ్యుత్తరకురుదేశంబుల రాజులెల్ల నర్జునున కతిప్రీతులై యమూల్యంబులైన దివ్యాంబరాభరణంబులు నపరిమిత ధనంబులుం దెచ్చి యిచ్చిన.

తరల. తరణిసన్నిభ ధర్మపుత్రు ను • దారతేజముపర్వభా
స్వరబలంబునఁబాకశాసని • శాసనంబున నిట్టులు
త్తరకురూత్తముఁ బొట్టియుత్తర • ధారణీశులువశ్యులై
కరధనంబులు దెచ్చియిచ్చిరి • గౌరవంబలరారఁగాఁ. ౨౩౯

వ. అటభీమసేనుండును బరచక్రమర్దనంబైన బలంబుతోడం బూర్వదిక్కునకరిగి పాంచాలపతిచేత సత్కృతుండై విదేహరాజు జనకుండను వానిం జయించి దశార్ణపతియైన సుధన్వుతో మహాయుద్ధంబు చేసి తత్పరాక్రమంబునకు మెచ్చి వానిందనకు సేనాధ్యక్షుంగా జేసికొని యశ్వరథేశ్వరుండైన రోచమానుననుజసహితంబువశ్యంబుచేసి చేదివిషయంబునకుం జనిన. ౨౪౦

చ. అతని నతిప్రతాపునని • లాత్మజుఁగానఁగవచ్చి చేదిభూ
పతిశిశుపాలుఁడెంతయును • భక్తిపరుండయి రాజసూయము
న్నతివినొనరింపనున్న యమ • నందను యత్నమెఱింగిరత్నశో
భితధనరాసులిచ్చెఁగడుఁ • బ్రీతిసమన్వితుఁడై ముదంబునన్. ౨౪౧

వ. భీమసేనుండును శిశుపాలుపురంబునఁ గొన్నిదినంబులుండి పూర్వదిక్కునకరిగి పుళిందపురంబున సుకుమారుసుం గుమారవిషయంబున శ్రేణిమంతుని గోసలదేశంబున బృహద్బలు నయోధ్యాపురంబున దీర్ఘప్రజ్ఞునిఁగాశిరాజును సుపార్శ్వుని గజపతియైన సుధన్వుని మత్స్యమాళవపతులను గన్నాట దక్షిణమండలాధిపతులను మర్దించి వారలచే నపరిమితధనంబులుగొని మగధపతియైన జరాసంధతనయు సహదేవునాశ్వాసించి హిమవత్పర్వతపార్శ్వంబునఁ గిరాతపతుల నేడ్వురను గుక్షిమత్పర్వత దేశంబున నింద్రపర్వతంబున నింద్రకాశ్యప గౌతమ కాశ్మీర పతులను ఇంద్రసేనుని బౌండ్రక వాసుదేవుని వశగతులం జేసి.

ఉత్సాహ. అతులశౌర్యుఁడనిలతనయుఁ • డమితవాహినీపదా
హతిధరిత్రి దరలనిట్టు • లరిగిపూర్వదిఙ్మహీ
పతులచేతరజతరత్న • [30]భర్మతతులఁగొనియెభూ
నుతయశుండు వేటువేఱ • నూటుకోట్లసంఖ్యలన్. ౨౪౩

---

[30] భర్మము=స్వర్ణము.

వ. అట సహదేవుండు దక్షిణదిక్కునకరిగి మిత్రశూరసేన దత్త యవనులను గోశృంగగిరివాసులజయించి కుంతిభోజుచేతం బ్రియపూర్వకంబుగ సత్కృతుండై. ౨౮౪

ఆ. జలజనాభుపగతు • జంభకుండనువాని। భూరిబలసమగ్రుఁ • బోరిలోన
నొడిచివానిచేత • నుత్తమగజహయ। రత్నతతులుగొనిప • రాక్రమమున.

వ. నర్మదాసమీపంబున నవంతిపతుల విందానువిందుల మందదర్పులం జేసి చని మాహిష్మతీపురంబు పైవిడిసిన. ౨౮౬

* సహదేవుండు నీలుండను రాజుతో యుద్ధముచేయుట. *

క. వీరుండప్పురవిభుఁడు। గ్రారి విమర్దనుఁడు నీలుఁ • డనువాఁడు మహా
దారుణబలుఁడై సమర। ప్రారంభాత్యుగ్రుఁ డయ్యెఁ • బాండవుతోడన్. ౨౮౭

వ. అంత. ౨౮౮

క. దరికొని దహనుం డెగసెను। వరుసను సహదేవుసకల • వాహిని[40]మాద్య
త్కరిగులపయిఁ దురగములపయి। వరరథములపైపదాతి • వర్గంబులపైన్.

వ. అనినవిని జనమేజయుండు వైశంపాయనున కిట్లనియె. ౨౯౦

ఆ. కడఁగి యనలుఁ డేమి • కారణమున సహ। దేవుసేనపయిని • దీవ్రచండ
శిఖలఁ గప్పెదీనిఁ • జెప్పు మేర్పడఁగ నా। కనఘ వినఁగ వేడ్క • యయినయదియు

వ. అనినవానికి వైశంపాయనుండిట్లనిచెప్పె, తొల్లి నీలునివంశంబున నిషధుండను రాజు రాజ్యంబున [41]జాతవేదుండు విప్రుండై వేదాధ్యయనంబు సేయుచు మాహిష్మతీపురంబుననుండి యొక్కనాఁడు ప్రమాదంబునఁ బరదారగమనుండైన నెఱింగి వానిం బట్టుకొని తలవరులు రాజుసమక్షంబునకుం గొనిపోయి శాస్త్రవిహిత దండంబు దండింపంబోయిన. ౨౯౨

క. అవమానమున గుపితుండై। పావకుఁడు గోపానలంబు • వొడమి వెలుంగం
బవనసఖుఁ డగ్నికణములు। నెవయఁగఁ దనపొడవు చూపె • నిషధుని మ్రోలన్.

వ. వాఁడునుం గడుభీతుండై యగ్నిదేవునకు నమస్కరించి మహాపురుషా నాయజ్ఞానంబు సహింపవలయు ననుచు ముకుళితకరకమలుండైన వానికి వైశ్వానరుండు ప్రసన్నుండై నీకోరిన వరంబిచ్చెద వేడుమనిన నతండిట్లనియె. ౨౯౪

---

40 మాద్యత్కరి=మదపుటేనుఁగు. 41 జాతవేదుఁడు=అగ్ని.

తే. ఇప్పురంబుజయింపంగ • నెవ్వరేని । వత్తురుద్ధతులైశత్రు • వరులువారు
దర్ప[42]మేదినీచేతని • ర్దగ్ధులగుచు।హీనులగునట్లుగావర • మిమ్ము నాకు. ౨౫౫

వ. అనిన నారాజునకు నగ్నిదేవుండభిమతంబైన వరంబిచ్చి నీవు నాకుం బ్రియంబు సేయు మిప్పురంబునింతులెంతయు మనోజరాగిణులుగావున వీరలస్వైరిణీవృత్తియెల్లకాలంబుసహింపవలయునని యడిగిన నాటంగోలె మాహిష్మతీపురంబున స్త్రీలకు స్వైరిణీవృత్తి నిర్దోషంబయ్యె నగ్నిదేవుండును నప్పురంబుపై వచ్చినవారినెల్ల నిర్దగ్ధ సైన్యులంజేయుచు వానిరక్షించుటంజేసి పరరాష్ట్రపతు లగ్నిభయంబున నప్పురంబు పరిహరింతురదికారణంబుగా నట్లుసహదేవుసైన్యం బెల్ల నగ్నిపరివృతంబైనంజూచి చలింపక సహదేవుండు శుచియై దర్భశయనంబుననుండి యగ్నిసూక్తంబుల నగ్నిభట్టారకు నిట్లని స్తుతియించె. ౨౫౬

సీ. నీతదర్థంబులై • నిఖిలవేదంబులు వర్తిల్లు లోకపా • వనములగుచుఁ
బావనంబులలోనఁ • బావనుండవునీవ యజ్ఞంబులునునీవ • హవ్యవాహ
ధర్మనిత్యుండవైన • ధర్మజుకావించు క్రతువు భవత్ప్రీతి • కరముగాదె
దానికివిఘ్నంబుఁ • దలఁచుటధర్మువె వరద వైశ్వానర • వాయుమిత్ర

ఆ. అనిన నగ్నిదేవుఁ • డతనికిఁదాఁబ్రీతుఁ । డైతదీయసేన • కగ్నిభయము
పాచెదానినెఱిఁగి • భక్తుఁడైనీలుండు । కౌరవేంద్రుననుజుఁ • గానవచ్చె.

క. దేవప్రభావుఁడగుసహ । దేవునకు హయద్విపేంద్ర • దివ్యాంబరనా
నావిధరత్నమయాభర । ణావళులను దెచ్చియిచ్చె • నధికప్రీతిన్. ౨౫౮

వ. ఇట్లు మాహిష్మతీపురంబుసాధించి నీలుచేత నరిఁగొని సహదేవుండు దక్షిణదిక్కునకరిగి సౌరాష్ట్రదేశంబుననుండి రుక్మి భీష్మక దండక శూర్పక పతులచేత దూతముఖంబున నసంఖ్యాత ధనంబులుగొని సాగరానూప నివాసులైన నిషాదుల నేకపాదులం గాకముఖులం గర్ణప్రావరులను రాక్షసయోనుల రామశైల తామ్రద్వీప జయంతిపుర నివాసులను వశగతులం జేసి. ౨౫౯

క. తాళవన పాండ్య కేరళ । కాళింగద్రవిడయవన • కరహాటకభూ
పాలకులనోడిచి దక్షిణ । వేలావనభూములందు • విడిసికడంకన్. ౨౬౦

చ. కురువిభురాజసూయమున • కుద్ధనమిచ్చిరిరాజులెల్లనా
దరమునఁ బ్రీతిసేయునది • తానునుదప్పకయంచు లంక కి

42 ఏదు=నశించు.

చ్చెరువుగఁ బంచె దూతలఁ • బ్రసిద్ధగనంత విభీషణుండు చె
చ్చెర సహదేవుశాసనము • చేకొని చేసెఁ గరంబు నెమ్మితోన్. ౨౬౧

మ. పరఁగం దక్షిణ దిఙ్మహీపతులచేఁ • బౌలస్త్యచే నిట్లు దు
ర్ధరశక్తిన్సహదేవుఁ డర్థములు రత్నవ్రాతముల్పొందనా
గురు కాష్ఠాదులు కప్పముల్గొని యొసం బె • కుఱ్ఱ్పేర్మితో నుర్వరా
మర లక్ష్మీకరుఁడైన ధర్మసుతు సామ్రాజ్యంబు పూజ్యంబుగన్. ౨౬౨

క. నకులుఁడు పశ్చిమదిక్కున । నకుటిలశౌర్యంబు వెలయ • నరిగె నరాతి
ప్రకరభయంకరసేనా ।ధికుఁడై నిజతేజమెల్ల • దిక్కులు వెలుఁగన్.

ఉ. యోధల సింహనాదము మ • దోత్కటవారణ బృంహితంబు వే
గాధిక వాజిహేషిత మ • హారవము న్రథనేమి ఘోషము
న్బాధితకర్ణరంధ్రమయి • పర్విదిగంతములందు మ్రోసె నం
భోధిరవంబు వోలెఁ గురు • పుంగవు నచ్చతురంగవాహినిన్. ౨౬౪

వ. ఇట్లు మాద్రేయుండు రౌద్రాకారంబునఁ గసిమసంగి మహాసేనాస మన్వితుండై యరిగి మహాసేనరక్షితంబైన మహితకవిషయంబున దత్తకమయూరకాది శూద్రులతోఁ గయ్యంబు చేసి మరు మాళవ బర్బర కర్ణాట హాటక దేశంబుల రాజులం జయించి పుష్కరారణ్యనివాసులైన యాభీరగణంబులను సరస్వతీ సింధుకూలాశ్రితులైన గ్రామణీయులను బంచనదామరపర్వతనివాసులను వశగతులం జేసికొని వాసుదేవునకు నిజాగమన ప్రయోజనం బెఱింగించి పుచ్చి.

సీ. శాకల్యపురమున • శల్యు మద్రేశ్వరుఁ డమ మేనమామను • త్తమబలాఢ్యుఁ
గానంగ నరిగి సు • త్కారపూర్వకముగా వస్తువాహనములు • వానిచేతఁ
గొని పశ్చిమాంబుధి • కుక్షినివాసులఁ బరమదారుణుల బ • ర్బరకిరాత
వీరుల నోడించి • విభుఁ డిట్లు వరుణేంద్ర పాలిత దిఙ్మహీ • పతుల చేత

ఆ. బలిమిఁ గొనిన ధనము • పదివేల యొంటెలఁ । బెరిగ రాఁ గ వైరి • భీకరుండు
వచ్చె నకులుఁ డమిత • వాహినీపదహతిఁ । దల్లడిల్లుచుండ • ధరణితలము. ౨౬౬

వ. ఇట్లు భీమార్జున నకుల సహదేవులు పరాక్రమించి దిగ్విజయంబు చేసి చతురుదధిపరీత మహీతలంబునం గల రాజుల చేత నెల్ల నసంఖ్యాతధనవస్తు వాహన నివహంబులు గొని వచ్చి వేఱు వేఱ ధర్మరాజునకుం జూపి యిచ్చిన. ౨౬౭

---

43 ఉదధి = సముద్రము.

క. ఉరుగుణవిశుద్ధరత్నో । త్కరనానావిధసమృద్ధిఁ • గడునధికుండై
కురువృషభుఁడు గీడ్పఱిచెను । వరుణధనేశ్వరుల వినుత • వైభవయుక్తిన్.

వ. మఱియుధర్మోపార్జితంబులైన ధనంబులంజూచి పాత్రప్రతిపాదనం[44]బు నియోగింపసమకట్టి రాజసూయాధ్వరారంభ సుస్థిర నివేశితబుద్ధియై యున్న యుధిష్ఠిరునభిప్రాయంబున కనురూపంబుగా నాప్తమంత్రులిట్లనిరి. ౨౬౯

సీ. కురువీరనీధర్మ • పరిపాలనంబున నీగుణసంపద • నీవిశుద్ధ
చారిత్రమునఁజేసి • ధారుణీప్రజ కెల్ల నభివృద్ధియయ్యెనే • య్యెంబుతోడ
రాజవంచకులయు• రాష్ట్రవంచకులయుఁదస్కరులయుబాధ•వఱిగెరుజయుఁ
బగయునుభయమును•వగయానువంతయు నాదిగాఁగలయెగ్గు•లడఁగెఁ బుడమి

ఆ. నర్థి వోలి పెఱిగె•నవనీశులెల్ల నీ।యనుజవీర్యవిజితు • లయిత్వదీయ
శాసనస్థులైరి • జగతీశయిదియనీ । యజ్ఞకార్యమునకు • నవసరంబు. ౨౭౦

వ. మఱియు నపరిమితంబులై పరార్ధ్యరత్న రజత సువర్ణపరిపూర్ణంబులై మహామేరుశైలంబుసన్నిహితంబైనట్లు యక్షేశ్వరు నక్షయనిధులుప్రత్యక్షంబైనయట్లు భాండాగారంబుసమృద్ధంబైనయదిఘృతలవణ తైలతండులధాన్యాది సమస్తవస్తు విస్తృతంబై గోష్ఠాగారంబు సకలసంకల్ప సిద్ధికరంబైన కల్పవృక్షంబు ననుకరించుచున్నయది వేదంబులన్నియు మూర్తిమంతంబులైన యట్లు మహాయాజ్ఞికులైన మహీసురులు నీయభ్యుదయంబుగోరుచున్నవారు గావున రాజసూయాధ్వరంబెడసేయక చేయుమని పలుకుచున్న యవసరంబున.

క: ద్వారవతినుండి జగదా । ధారుఁడుకృష్ణుండు వచ్చి • ధర్మజుధర్మ
ప్రారంభనిత్యునుత్తమ । భూరిధనంబులను రత్న • ములఁబూజించెన్.

వ. ధర్మజుండు జగదర్చితుండైన యప్పుండరీకాక్షు నర్ఘ్యాదివిధులఁ బూజించి తమ్ములయు ధౌమ్యద్వైపాయనాదులయు ఋత్విజులయు నాప్త మంత్రులయు సమక్షంబున నధోక్షజునకిట్లనియె ౨౭౩

మత్తకోకిల. ధారణీధరధర్మతత్త్వవి • ధానదానవదర్ప సం
హారవారిజనాభ బంధుజ • నానురంజనకారినీ
కారణంబునఁజేసి నాకుజ • గంబులోఁగలభూపతుల్
భూరివిక్రమవశ్యులైరి ప్ర • భుత్వమొప్పచునుండఁగాన్. ౨౭౪

---

44 ప్రతిపాదనము=వినియోగము.

వ. దేవముఖంబైన యగ్నిదేవుముఖంబున విధ్యుక్తంబుగా వేల్చి దేవతర్పణంబును యథోచితదక్షిణల నభీష్టదానంబుల[45]మహీదేవతర్పణంబునుం జేయవలయుం గావున నీధనంబువలన నీకిష్టంబైన యజ్ఞంబు చేయించి నాకు లోకంబులకుం బ్రియంబు సేయు మొండె నన్ను రాజసూయాధ్వర విధానంబునందు నియోగించి యనుగ్రహింపు మొండె ననిన యుధిష్ఠిరునకు నారాయణుండిట్లనియె. ౨౭౫

ఉ. పూజ్యుఁడ వెల్లవంశముల • భూపతులందును ధర్మనిర్మల
ప్రాజ్యవిభూతి యద్విజ • పాలకునట్టిద నీకు నొప్పె సాం
మ్రాజ్యము దైవసంపదయు • మానుషసంపద పేర్మిగావునన్
యాజ్యుఁడ విప్డు నీవ భర • తాన్వయ భూషణ ధర్మనందనా. ౨౭౬

క. పంపఁదగునుదగదనిశం । కింపక నీయిష్టమయిన • కృత్యములనియో
గింపుము నన్నుభవద్గుణ । సంపత్ప్రవణుల సమస్త • జనులజనేశా. ౨౭౭

చ. అనిన నుపేంద్రువాక్యమున న • య్యమృతంబునఁ జేసి ధర్మనం
దనుఁడు ముదంబు నొంది విది • తంబుగ నాకు మనోరథంబు లె
ల్లను సమకూడె నిప్డు సభ • లబ్ధము వొందె ధనాగమంబులం
చును మదినిశ్చయించె మధు • సూదన దేవుననుగ్రహంబునన్. ౨౭౮

## * ధర్మరాజు రాజసూయంబు సేయ నారంభించుట. *

వ. ఇట్లు నారాయణదేవుచేత ననుజ్ఞాతుండై ధర్మతనయుండు తమ్ములయు ద్వైపాయనాదులయు సమ్మతంబున రాజసూయంబు సేయ నుపక్రమించి సహదేవుం జూచి నీవు ధౌమ్యోపదిష్టంబులైన యజ్ఞోపకరణద్రవ్యంబులు దేర నింద్రసేనప్రముఖుల నర్జును సారథిన్మైన రుక్మిని నియమించి యజ్ఞాయతనంబున నానాదేశాగతులైన రాజులకు సన్నివేశంబు సేయించి నిఖిలమహీతలంబునం గల బ్రాహ్మణ క్షత్రియ వైశ్య శూద్రులనెల్ల రావింపుమని పంచిన నతండును దద్వచనానంతరంబున నింద్రసేనాదుల ననేక శిల్పవరుల రావించి. ౨౭౯

---

45 మహీదేవుఁడు = బ్రాహ్మణుఁడు.

సీ. శాస్త్రోపదిష్టప్ర • శ స్తప్రమాణల క్షణముల యజ్ఞోప • కరణతతుల
యజ్ఞా[46]యతనముల • నతిరమణీయంబులై యుండఁగొనరించి • యందుసర్వ
సంభారములనించి • సకలదిక్కులహరిప్రస్థంబుచుట్టును • పౌరభూరి
బహువిధాగారము • ల్పొదవనంబులుబావులుదీర్ఘికా • వలులు వెలయ

ఆ. నాజ్యతైలతండు • లాదినానావస్తు । పూరితంబులైవి • భూతిమెరయ
జననుతుండుచేసె•సహదేవుఁడపరభూ।తలముఁబోలియొప్పఁ • దత్పురంబు.

వ. మఱియు సహదేవుశాసనంబునం బుత్ర మిత్ర భాతృసమేతులై వి రాట మద్రపద శిశుపాల గాంధారరాజులును బ్రాగ్జ్యోతిషంబున భగదత్తుండును శక యవన సాల్వ బృహద్బల చంద్రసేన సముద్రసేన కుంతిభోజ పౌండ్రకవా సుదేవులును బలదేవాదియదువృష్ణి భోజాంధకవరులును అంగవంగ కళింగ కా శ్మీర కాంభోజ గౌడాంధ్ర సింహళ కేరళ కుంతల ద్రవిళ మరు యవన పతు లును బార్వతేయులును సాగరద్వీపవాసులు నాదిగాఁజతుస్సముద్రముద్రిత ధరా చక్రంబునంగల రాజచక్రంబును సమగ్ర వేదవేదాంగవిదులైన యగ్రజన్ములును స్వధర్మనిరతులైన వైశ్య శూద్రులును వచ్చి యథార్హ సంకల్పిత సన్నివేశం బులనుండిరంత ధర్మపుత్రుండు భీష్మ ధృతరాష్ట్రాదులందోడ్తేర గజపురంబునకు నకులుంబంచిన. ౭౧

క. అనుపమధనరాసులుగొను । చును ననురాగమ్మునరాజ • సూయ మఖా లో
కన కౌతూహలపరులయి । చనుదెంచిరి భీష్మదొట్టి • సద్బంధుజనుల్.

వ. ఇట్లు వచ్చిన భీష్మ ద్రోణ ధృతరాష్ట్ర కృపాశ్వత్థామ సోమదత్త కర్ణ భూరిశ్రవశ్శల శకుని సైంధవ దుర్యోధన దుశ్శాసన వికర్ణాదులనెల్లఁ బ్రి యసత్కారంబులం బూజించి వారలతో ధర్మరాజిట్లనియె. ౭౩

ఆ. మీయనుగ్రహమునఁ•జేయంగఁగడఁగితి।నిమ్మహాధ్వరంబు నెమ్మితోడ
దీని నందఱునున • మానంబుగాఁబూని। పెంపుమెఱసి నిర్వహింప వలయు.

వ. అనివారలయనుగ్రహంబువడసి హిరణ్యరజత రత్నదాన దక్షిణా విష యంబులయందుఁ గృపాచార్యునిఁ గృతాకృత పరిజ్ఞానంబునందు భీష్మ ద్రోణు లను సకల వస్తువ్యయంబులయందు విదురుని నానాదేశాగతులైన రాజులుదెచ్చి

46 ఆయతనము=ఇల్లు.

న యుపాయనంబులు చేకొన సుయోధనుని భక్ష్య భోజ్యాది వినియోగంబునందు దుశ్శాసనుని వినియోగించె. ౫౪

క. ప్రాజ్ఞుఁడు విశేషధర్మవి । ధిజ్ఞుఁడు ధర్మజుఁడు యజ్ఞ ॥ దీక్షితుఁడయి వి
ప్రజ్ఞాతి పరివృతుండయి । యజ్ఞాయతనమున కరిగె ॥ నధికవిభూతిన్. ౫౫

ఉ. సమ్మదమంది చూచిరి భృ ॥ శమ్ముగ భూజనులెల్ల బ్రహ్మతే
జమ్మును రాజతేజమును ॥ సర్వగుణభూషణ రత్నరాజి తే
జమ్మును విస్తరించుచు ని ॥ జద్యుతి నొప్పఁగ మూర్తియైన ధ
ర్మమ్మును బోలెనున్న గుణ ॥ మండితు దీక్షితు ధర్మనందనున్. ౫౬

క. [47]బ్రహ్మవిదులైన నిఖిల । బ్రాహ్మణసత్తములచేతఁ ॥ బరివేష్టితుఁడై
బ్రహ్మణ్యుఁ డొప్పె గురుపతి । బ్రహ్మర్షి పరీతుఁడైన ॥ బ్రహ్మయుఁ బోలెన్.

క. వేదనినాదము నాశీ । ర్వాదనినాదమున నేక ॥ వాదిత్రమహా
నాదముఁ జెలఁగ నన్యని । నాదంబు జనంబులకు వి ॥ నఁగ రాకుండెన్. ౫౮

వ. అంత ననంతవేదమూర్తులైన పైలధౌమ్యులు హోతలుగా యాజ్ఞవల్క్యుండధ్వర్యుండుగా ద్వైపాయనుండు బ్రహ్మగా సోముండుద్గాతగా వీరల పుత్రమిత్రగణంబులు క్రమంబున మైత్రావరుణుండును నచ్ఛావాకుండును గ్రావస్తోతయుఁ బ్రశాస్తయు నేష్టయు నున్నేతయు బ్రాహ్మణాచ్ఛంసియు నాగ్నీధ్రుండును బోతయుఁ బ్రస్తోతయుఁ బ్రతిహర్తయు బ్రహ్మణ్యుండునుగా నారదాది మహామునులును భీష్మాదిరాజవరులును సదస్యులుగా సర్వక్రియాసమగ్రంబై షడంగసమృద్ధంబై సంపూర్ణదక్షిణాసనాథంబై సకలధనధాన్యసమన్వితంబై జగన్నాథరక్షితంబై సకలజనానందకరంబై రాజసూయంబతిరమణీయంబై.

సీ. అమ్మహామఖమునం ॥ దగ్నిముఖంబున విప్రమంత్రాహుతి ॥ విధులఁ జేసి
సకలదేవతలను ॥ సంపూర్ణదక్షిణా దానోత్సవంబుల ॥ ధరణిసురులు
సముచిత సత్కార ॥ శతసహస్రంబుల నఖిలరాజన్యులు ॥ నభిమతాన్న
దానంబు పెంపున ॥ ధరణీజనంబులు దద్దయుఁ దృప్తులై ॥ ధర్మచరితు

ఆ. ననఘు ధర్మతనయు ॥ ననుజసమన్వితుఁ సన్నుతించిరధిక ॥ సమ్మదమున
ననికురుప్రభునకు ॥ నట్లు వైశంపాయనోక్తమైన కథ ర ॥ సోత్కటముగ.

---

47 బ్రహ్మవిదులు = వేదము నెఱిఁగినవారు.

## సభాపర్వము.

### * ఆశ్వాసాంతము. *

క. భూరిగుణరత్నభూషణ । నారాయణమూర్తిరాజ ♦ నారాయణకం
ఠీరవవిక్రమశారద । నీరదనీహారహార ♦ విభవశుభకీర్తి. ౨౯౨

అంబురుహము. రాజకులోత్తమ భాజమనోహర ♦ రాజతసూరి సభాంతర వి
భ్రాజిత సద్గుణ పార్థివశేఖర ♦ పార్థసుసన్నిభ బంధుజనాం
భోజవనద్యుమణీమణికాంచన ♦ పుంజవిభూషితభూమిసుర
వ్రాజసమాజ పరాక్రమరాఘవ ♦ రాజతరాజమహేంద్రపతీ.

గద్య. ఇది సకల సుకవిజనవినుత నన్నయభట్టప్రణీతంబైన శ్రీ మహాభారతము
నందు సభాపర్వంబున ధర్మరాజునకు సభాప్రాప్తియుఁ గింకర
దర్శనంబును నారదువలన లోకపాలసభా శ్రవణంబును
రాజసూయారంభంబును జరాసంధవధయును
గిరివ్రజ నిరుద్ధులైన రాజులం గృష్ణుండు
విడిపించుటయు దిగ్విజయంబును
రాజసూయంబును నన్నది
ప్రథమాశ్వాసము.

# శ్రీమదాంధ్రమహాభారతము.

## సభాపర్వము.

### ద్వితీయాశ్వాసము.

క. శ్రీరమణీప్రియధర్మవి । శారదవీరావతార । సౌజన్యగుణా
ధారభువనైకసుందర । వీరశ్రీరమ్యబుధవి । వేకనిధానా. ౧

వ. అక్కథకుండు శౌనకాది మహామునులకుం జెప్పినట్టి రాజసూయ మాహాత్మ్యంబునొప్పను ధర్మరాజుధర్మనిత్యతయును స్తుతియించి నారదముం డా [1]సదస్సున సకలరాజసమూహంబున మనుష్యసామాన్యంబైయున్న జగన్నాథు జనార్దనుం జూచి తొల్లి బ్రహ్మాదిసురగణ ప్రార్థితుండయి యఖిలమహీభారావతరణార్థంబు నారాయణుండు యదువంశంబున నుదయించుటయును నేక క్షత్త్రియకులంబులు దేవదైత్యదానవయక్షరాక్షస గంధర్వాదులయంశంబుల నవతరించుటయు నుదలంచి భవిష్యద్భారత రణోపక్రమణంబు నెఱింగి సంహృష్ట హృదయుండైయుండెనంత. ౨

క. శంతనతనూభవుండు ప్ర । శాంతుఁడు పవిత్రక్రతువుఁ జూచి, సంతుష్టుండై
యంతక తనూజునకు ధృతి । మంతునకత్యంతధర్మ । మతికిట్లనియెన్. ౩

మత్తకోకిల. స్నాతకుండును ఋత్విజుండును । సద్గురుండును నిష్టుఁడు
న్యాతలేశుఁడు సంయుజుండును । పూజనీయులు పేరిలోఁ
బ్రీతినెవ్వఁడు సద్గుణంబులఁ । బెద్దయట్టిమహాత్ము వి
ఖ్యాతుఁ బూజితుఁ జేయు మొక్కనిఁ । గౌరవాన్వయవర్ధనా. ౪

వ. అనిననట్టివాఁడెవ్వఁడు నాకెఱింగింపుమనిన ధర్మరాజునకు భీష్ముండిట్లనియె. ౫

సీ. [2]రోదసీకుహరంబు, రుచిరాంశుతతిఁ జేసి యరుణుండు వెలిఁగించు, నట్టులమృత
సందోహనిష్యంద, చంద్రికఁ జేసి శీతాంశుఁ డానందించు । నట్లు సకల
జనులకుఁ దనదైన, సదమలద్యుతిఁ జేసి తనరంగఁ దేజంబు, తనకుఁ దాన
చేయుచున్నాఁడు స, త్సేవ్యుండు పుండరీ కాక్షుండు గృష్ణుఁడ, నాదినిధనుఁ

ఆ. డబ్జనాభుఁ డుండ, నర్ఘ్యంబు గొనఁగ నిం । దర్హులారులు గలరె । యజ్ఞపురుషు
నఖిలలోకపూజ్యు, నచ్యుతుఁ బూజింపు । మధిప యదియ చూవె, యజ్ఞఫలము. ౬

---

1 సదస్సు=సభ. 2 రోదసీ=భూమ్యాకాశమధ్యభాగము.

వ. అనిన భీష్మువచనంబున నప్పుడు సహదేవోపనీతంబైన యర్ఘ్యం బర్హణీయుండైన వాసుదేవునకు శాస్త్రోపదిష్టవిధానంబున ధర్మతనయుం డిచ్చిన దానిం జూచి సహింపనోపక శిశుపాలుం డుపాలంభనపరుండయి యధోక్షజు నాక్షేపించుచు ధర్మరాజునకిట్లనియె. ౭

## * శిశుపాలుండు ధర్మరాజు నాక్షేపించుట *

మ. అవనీనాథు లనేకులుండఁగ *విశిష్టాచారు లార్యుల్ మహీ
దివిజుల్ పూజ్యులు పల్వురుండఁగ ధరిత్రీనాథ గాంగేయుదు
ర్వ్యవసాయంబునఁ గృష్ణుఁ గష్టచరితు న్వార్ష్ణేయుఁ బూజించి నీ
యవివేకం బెఱిఁగించితిం దఱకు దా శార్ఙ్గిం డుపూజార్హుఁడే. ౮

చ. కడుకొని ధర్మతత్త్వ మెఱుఁగంగ నశక్యము ధర్మబాహ్యుని
న్నొడఁబడ నిష్టుఁ డైక యపి యుత్తములుండఁగ వాసుదేవుఁ డ
జ్ఞునకుఁ బూజ యిచ్చితివి చారవిదూరుఁడు భీష్ముఁ డెంతయు
న్వెడఁగుఁ దనంబునం బనిచె వృద్ధుల బుద్ధులు సంచలింపవే. ౯

చ. ఇతనికిఁ గూర్తు రేని ధన మిత్తు రభీష్టములైన కార్యముల్
మతి నొనరింతు రిష్టుఁ డని మంతురు గాక మహాత్ములైన భూ
పతులయు విప్రముఖ్యుల సభన్విధిదృష్టవిశిష్టపూజనా
యతవిధికీతఁ డర్హుఁ డని యచ్యుతు నర్చితుఁ జేయఁ బాడియే. ౧౦

సీ. ఈతండు వృద్ధని యెఱిఁగి పూజించితే వసుదేవుఁ డుండంగ వసుమతీశ
ఋత్విజుం డని విచారించి పూజించితే ద్వైపాయనుం డుండ ధర్మయుక్తి
నాచార్యుఁ డని విన యమునఁ బూజించితే కృతమతుల్ ద్రోణుండుఁ గృపుఁడు నుండ
భూనాథుఁ డని మొదు బుద్ధిఁ బూజించితే యాదవుల్ రాజులే యవనిలోనఁ

ఆ. పూజనీయులైన పురుషులలోపల నెవ్వఁడయ్యెఁ గృష్ణుఁ డిట్టులేల
పూజ్యులయిన వారిఁ బూజింపనొల్లక భీష్మపనుపుఁ జేసి బేలవయితి. ౧౧

చ. పురుషవిశేషుఁ డుత్తముఁడు పూజ్యుఁడు రాజులలోన నీ యుధి
ష్ఠిరుఁడని నీగుణాళి ప్రకటింపమనంబున నమ్మిధారణీ
శ్వరులు భవన్మఖంబునకు వచ్చిన నిందఱ కివ్విధంబునం
బరఁగ నవజ్ఞ సేయుటిది పాడియె ధర్మువె ధర్మనందనా. ౧౨

* విశిష్టాచారుఁడు=ఆచారయుక్తుఁడు.

క. నీవెఱుఁగకయిచ్చిననిది । నావిషయమె యనిమనంబున నన్యాగవకల
జ్ఞావిరహితుఁడయియర్ఘ్యము । గోవిందుఁడుగొనియెఁదనకుఁ గొనుటుచితంబే.

క. చనఁబేడికిదారక్రియ । యను జెవిటికిమధురగీతి యనుజీకునక
త్యనుపమసురూపదర్శన । మును జేయుటఁబోలుఁగృష్ణుఁ బూజించుటిలన్. ౧౪

ఉ. ఈయవనీశ్వరప్రవరులిందఱునిన్ననగంగనిట్లుకాఁ
జేయుదెధర్మరాజనువి శేష [4]సమాఖ్యనిరర్థకంబుగా
ధీయుతయించుధర్మజన దీసుతకృష్ణుల నెగ్గులాడుచున్
బోయెసభందొలంగిసహ పుత్రబలుండయిచైద్యుఁడల్కతోన్. ౧౫

వ. ఆశిశుపాలుపిఱుందనచనిధర్మనందనుండు వానింబ్రియవచనంబుల న
నునయించుచునిట్లనియె. ౧౬

క. [5]భూరిగుణోన్నతులనఁదగు । వారికిధీరులకుధరణి వల్లభులకువా
క్పారుష్యముసన్నెమహా । దారుణమదివిషముకంటె దహనముకంటెన్. ౧౭

ఉ. ఆదిజుఁడైనబ్రహ్మయుదయంబున కాస్పదమైన వాఁడు వే
దాదిసమస్త వాఙ్మయము లందుఁబ్రకాశితుఁడైనవాఁడులో
కాదిత్రిలోకపూజ్యుఁడని యాత్మనెఱింగిపితామహుండుదా
మోదరుఁజెప్పెఁబూజ్యుఁడని యుక్తమెకాకిదియేమిదోసమే. ౧౮

క. పరమార్థప్రతిభఁదనరా । హరునచ్యుతుభీష్ముఁడెఱిఁగి నట్లెఱుఁగఁగనీ
కరటిశిశుపాలపెద్దల । చరితంబల్పులకునెఱుఁగ శక్యమెయెందున్. ౧౯

క. గురుఁడనిసమస్తలోకో । త్తరుఁడనినీకంటెవృద్ధ తములైననరే
శ్వరులచ్యుతుఁడర్చితుఁడని । కరమభినందింపనీకుఁ గాదనఁదగునే. ౨౦

వ. అనిశిశుపాలుంబట్టువఱచుచున్న ధర్మరాజునకుభీష్ముండిట్లనియె. ౨౧

ఉ. పాలితదుర్ణయుండుశిశు పాలుఁడుబాలుఁడు వీనినేలభూ
పాలకనీకుఁబట్టువఱుప న్మతిధర్మువెఱుంగ వీనికిం
బోలునెరాగకోపపరి భూతమనస్కునకల్పరాజ్యల
క్ష్మీలలనాంధబుద్ధికని మిత్రమహత్పరివాదశీలికిన్ ౨౨

వ. అనిధర్మరాజువారించి శిశుపాలుంజూచిభీష్ముండిట్లనియె. ౨౩

---

[4] సమాఖ్య=పేరు. [5] భూరి=గొప్ప.

చ. అవినయబుద్ధివైహరికి • నర్ఘ్యము యోగ్యమయంటినీవుమూ
ర్ఖవుశిశుపాలయింకఁబలు • కన్వలసెన్సభలోననున్నయీ
యవనిపులెల్లనాతనిద • యంబరిముక్తులువారిచేతనా
హవజితులుండరీయశర • గోష్ఠులుగాకొరులయ్యెచెప్పుమా. ౨౪

తే. ఉత్తమజ్ఞానవృద్ధుగా • నుండు నేని। బాలుఁడయ్యును బూజ్యుండు • బ్రాహ్మణుండు
క్షత్రియుఁడు పూజ్యుఁడమితవి • క్రమసమృద్ధి। నుర్విపతులలోనధికుఁడై • యుండు నేని

క. ఈరెండుకారణములను । రారాఁటయయర్ఘ్యమునకు • నర్హుఁడుజగదా
ధారుండుమాకుకామస । దారాధ్యుఁడువిష్టపత్రయీవాసులకున్. ౨౬

క. వృద్ధులొకలక్షయున్నను । బుద్ధియెయెవ్వరికివారిఁ • బూజింపంగా
నిద్ధరణీశులలోగుణ । వృద్ధనిబూజించితిమిత్రి • విక్రముభక్తిన్. ౨౭

క. పూజితులుతృప్తులగుదురు । భూజనులొరులచ్యుతుండు • పూజితుఁడగుడున్
దేవమునజగత్త్రితయముఁ । బూజితమైతృప్తిఁబొందుఁ • బుణ్యసమృద్ధిన్. ౨౮

సీ. బుద్ధియుమనమును • బురుషుండునవ్యక్త మగుచున్నప్రకృతియు • నంబరంబు
ధరణియుఁ [6]తరణియు • దహనుండునింద్రుండు గాడ్పునుదిక్కులు • గాలములును
దానన్నైఁజంగమ • స్థావరాత్మకమైన సకలభూతప్రపం • చంబునెల్ల
దనదివ్యశక్తినేఁ • దాల్చినసర్వాత్ము సర్వభూతేశ్వరు • సర్వవంద్యు

ఆ. ననఘయోగినిష్ఠి • తాత్ములగుమహా । యోగివరులుతత్త్వ • యుక్తిఁజేసి
యెఱిఁగినట్లునీకు • నెఱుఁగంగబోలునే । యనుచుభీష్ముఁడున్న • యవసరమున.

చ. ఎడపనియర్ఘ్యమచ్యుతున • కిచ్చితమిచ్చినదీనికేమొడం
బడమనిమర్షనత్వమునఁ • బల్కెడువీరులమస్తకంబుపై
నిడియెదనంచుఁదాఁబరిణ • మెత్తెసభన్సహదేవుఁడట్టిచో
నుడిగి [7]సభాసదుల్పలుక • కుండిరితద్దయుభీతచిత్తులై. ౩౦

చ. చెలువుగఁబుష్పవృష్టిగురి • సెన్సహదేవుపయిన్దివంబున
న్వెలయఁగసాధువాదములు • వీచెసభాసదులెల్లవిస్మయా
కులితమనస్కులైరితన • కుంజెయిఁగృష్ణమృగాజినంబునుం
బలుమఱువీచుచుంగలహ • బంధుఁడునారదుఁడాడెవేడుకన్. ౩౧

---

6 తరణి=సూర్యుఁడు. 7 సభాసదులు=సభికులు.

వ. అంతశిశుపాలు సేనాపతి సునీథుం డనువాఁడు రోషపరుషవచనుం డగుచు ననేకబలంబులతో స్వపక్షక్షత్రియుల నెల్ల నొక్కట చెంతఁ జేర్చికొని యుద్ధసన్నద్ధుం డై యున్నసమయంబున. ౩౨

చ. రయవిచలత్తురంగమత • రంగములన్మద నాగనక్రసం
చయముల సంచరచ్ఛటుల • సైనికమత్స్యములన్భయంకరం
బయి యదువృష్ణిభోజకుకు • రాంధకవారిధియుం గలంగె ని
ర్దయతరరోషమారుతని • తాంతసమాకులమై క్షణంబునన్. ౩౩

వ. అట్టి సకలక్షత్రియక్షోభంబు చూచి భయ[౧]సంభ్రమాక్రాంతహృదయుండయి ధర్మరాజు భీష్మున కిట్లనియె. ౩౪

తరల. ధరణిలోఁ గలరాజు లెల్లను • దారుణక్షయకాలసా
గరములట్టు కలంగి రిప్పుడు • క్రతుప్రయోగము విఘ్నముం
బొరయకుండఁ బ్రజాపకారము • పుట్టకుండఁగఁ గావు నె
చ్చెరఁ బితామహ పేర్చి కిట్టఁట • జిత్తశాంతి యొనర్చుచున్. ౩౫

వ. అనిన ధర్మరాజునకు భీష్మం డిట్లనియె. ౩౬

క. నీయజ్ఞమునకు విఘ్నము । సేయఁగ నోపుదు రె యొరులు • జితదైత్యేంద్రా
నారాయణుఁ డు యజ్ఞపురుషుఁడ । జేయపరాక్రముఁ డు పీనిఁ • జేకొని కావన్. ౩౭

సీ. చైద్యునకైప్పాని • సన్నద్ధులయియున్న యీరాజు లింతలు • నీక్షణంబ
హరియున్కి చూచుడు • నంతకక్షయమున కరిగెడువార ఘో • రావహమున
దమఘోషనందను • దర్పంబు నిప్పుడ యడఁగెడుఁ గడుఁ జెకఱ • లయ్యుఁ గుకరి-
లిభకుంభదళనప • టిష్ఠనిష్ఠురనఖ ముఖుఁ డగు హరిమీఁద • మొరిగి యేమి

ఆ. సేయనోపుఁ గృష్ణ • సింహపరాక్రము । నెఱుఁగకున్నవారె యెల్లవారు
ననిన భీష్మపలుకు • లవికర్ణశూలంబు । లయినఁ జేదినాథుఁ • డాగ్రహించి.

ఉ. ఇమ్మది వెట్టి వీనిఁ బర • మేశ్వరుఁ గాఁ గొనియాడె ధర్మత
త్త్వమ్ములు పాండవేయులును • దానును గాని యెఱుంగ రట్టె సా
మమ్మున నెల్లవారి నవ • మాన్యులఁ జేసె నమాన్యుఁ డంచు [౨]రూ
క్షమ్ముగ భీష్ముఁ జూచి బల • గర్వితుఁ డిట్లని పల్కె నల్కతోన్. ౩౯

---

[౧] సంభ్రమము= తొట్రుపాటు. [౨] రూక్షము=తీక్ష్ణము.

ఉ. నెట్టనధర్మనందనుఁడు • నిన్నవలంబము చేసయోడలోఁ
గట్టినరోడవో లెగత • గౌరవుఁడైక డుఁహూ లెఁగృష్ణుఁ జే
పట్టి [10]విభీషికల్ధరణి • పాలుర కిప్పుడు చూపెదీపునీ
యట్టిదురాత్ములుంగలరె • యంతయధీను లెధారణీపతుల్. ౪౦

సీ. పూతనాఘాతంబుఁ • జేతనేతరమైన శకటంబుత్రోపును • జరణనిహతి
కీఁకతోఁగడుబూచు • మ్రాఁకులవిఱుపును వల్మీకమాత్రప • ర్వతము నెత్తి
కొనిలావుఁగలఁడువీఁ • డననేఁడుదివసంబు లునికియువృషవధ • యునుననఁగ
బంచినకృష్ణువీ • రంబులుపొగడుచు నున్ననీనాలుక • యొడలఁడయ్యె

ఆ. వ్రయ్యవలయునాఁఱు • వ్రయ్యలు గాఁగన । ట్లయినఁగానిచాల • వతనిఁబొగడ
నెల్లనానినేనయెఱుఁగుమనంమవీఁ । డర్ఘ్యదానయోగ్యుఁడగునె చెపుమ. ౪౧

వ. స్త్రీలనుగో బ్రాహ్మణులంగూడు వెట్టినవారిని విశ్వసించినవారిని వధియించుట మహాపాతకంబని పెద్దలుచెప్పుదురట్టివానియందు గోవిందుండు స్త్రీవధయునుగో వధయునుం జేసె నీవునుంగడుధర్మువెఱింగినవాఁడవయి వీనికర్ఘ్యంబీఁబంచితదియునుంగాక యన్యకాంతయయిన యంబయనుకన్యక నపహరించి నీవు తెచ్చిన నెఱింగి నీతమ్ముఁడువిచిత్రవీర్యుండు ధర్మువెఱింగిన వాఁడు గావున దానివిడిచి పుచ్చె. ౪౨

క. జననిందితమయినీయం । దనపత్యతయనునధర్మ • మదియుండఁగని
న్నుశుధర్మచరితుఁడనినీ • యనుశాసనమెట్లునమ్మ • నగుజనములకున్. ౪౩

వ. తొల్లి సముద్రతీరంబుననుండి యొక్కవృద్ధహంసధర్మాధర్మంబులు చెప్పుచుధర్మమార్గంబునవర్తిల్లుచుండుఁడనిపక్షులనెల్ల శిక్షించుచుఁ బ్రాణిహింస సేయక తపోవృత్తినున్న దానికిసముద్రచరంబులయిన పక్షులురుచ్యంబులగు భక్ష్యంబులుదెచ్చి పెట్టుచుం దత్సమీపంబునం దమ తమయండంబులనెల్లనిక్షేపించి భక్ష్యార్థంబొక్కవాఁడతిదూరంబరిగిన నిటవృద్ధహంసయు నయ్యండంబులనెల్ల భక్షించినదానినొక్క పక్షిచూచి యాపక్షుల కెల్లం జెప్పినవినియవితర్దయు దుగ్రతఁజంపియా వృద్ధహంసను వధియించెంగావున నట్లనీవునుధర్మప్రవృత్తుఁడవయి ధర్మశిక్ష సేయుచుఁ గౌరవులకాపద [11]యాపాదింపనున్నవాఁడవు. ౪౪

---

10 విభీషిక = బెదరించుట, 11 ఆపాదించు = కలిగించు.

క. విదితముగ నధికబలసం । పదనోర్చునుపేంద్రుఁడవని ♦ పొలురనంచు
న్మదిఁబొగడితినాయెఱుఁగని । యదియొజనార్దనుబలంబు ♦ నత్యున్నతియుఁగా.
క. సకలక్షత్రభయంకరు । నకు [12]బార్హద్రథికిననియె ♦ నన్నాళ్లఁ ననో
పకవలియంబాఱఁడెయీ । ముకుందుఁడుభయాతిరేక ♦ మునఁబడిమాటుల్. ౪౬

వ. అమ్మహాసత్త్వుజరాసంధుం బరమబ్రహ్మణ్యు బ్రాహ్మణ వేషంబున భీ
మార్జునులఁదోడుచేసికొని వధియించె నవియెల్లం ద్రివిక్రము పరాక్రమంబులు గాన
శ్రాంతవచనుండవయి. ౪౭

ఆ. బూతువొగడినట్లు ♦ పొగడెదుపొగడంగ । వలయునేనిసుగుణవంతులైన
కర్ణశల్యులాది ♦ గాఁగలవీరులఁ । బొగడుచుండరాదెప్రొద్దువోవ. ౪౮
ఆ. అన్యకీర్తనంబు ♦ లన్యనిందయుఁదన్నుఁ । బరఁగఁబొగడికోలుఁబ్రబ్బికోలు
నాపగాతనూజ ♦ యార్యవృత్తములుగా । వనిరివీనినార్యు ♦ లైనమునులు. ౪౯

వ. అనిరూక్షాక్షర వచనంబుల నాక్షేపించుచున్న శిశుపాలుం జూచి స
హింపనోపక భీమసేనుండతి రౌద్రాకారంబున నలిగి. ౫౦

చ. ప్రకటితకోపవేగమునః ♦ బద్మదళాయతనేత్రముల్భయా
నకతరలీలఁదాల్పెనరు ♦ ణమ్యతనుద్యతమైత్రి శాఖపై
భ్రుకుటిలలాటదేశమునఁ ♦ బొల్చెఁద్రికూటతటింద్రిమార్గగా
నుకృతిఁబ్రభంజనప్రియుతఁనూజునకంతకమూర్తికచ్ఛటన్ ౫౧

* భీమునకుభీష్ముండు శిశుపాలుని వృత్తాంతంబుచెప్పుట. *

వ. ఇట్లు నిఖిలక్షత్రియత్రాసజనకంబుగా నలిగి దంతసందష్టదారుణము
ఖుండయిశిశుపాలనిర్మూల నాభీలసంరంభంబుననున్న భీమసేను వారించిభీష్ముం
డాతని కిట్లనిచెప్పె. ఇద్దురాత్ముండు చేదివంశంబున దమఘోషుండను వానికి
సాత్వతికిం జతుర్భుజలలాట నేత్రంబులతోనుదయించి [13]రాసభస్వరంబున నేడ్చు
చున్నం జూచి తల్లిదండ్రులు భయవిస్మయాకులిత మనస్కులయిన వారలకు నొ
క్కయశరీరిణ్యైన భూతంబిట్లనియె. ౫౨

---

12 బార్హద్రథి=బృహద్రథునికొడుకు, జరాసంధుఁడు. 13 రాసభము=గాడిద.

B. Srinivas



ఆ. పినిసోరులు దంపఁ • గానోపరెవ్వరు । నెవ్వ రేనిఁబీని నెత్తుకొనుడు
మిగిలియున్న బాహు • యుగళంబుఁ గన్నును । నడఁగు నీనికతఁ డయంతకుండు.

వ. అనిన నయ్యశరీరి వచనంబులు విని వారలాశ్చర్య మానసులై యాశి
శుకుమారుం జూడవచ్చిన వారి కెల్ల నెత్తికొన నిచ్చుచున్నంత. ౫౪

చ. అవివికృత స్వరూపధరుఁ • డైన కుమారునిఁ బ్రీతితోడ సా
త్వతిఁ దమ మేనయత్తనుము • దంబునఁ జూడఁగఁ గోరి యద్భుత
[13]ప్రతిభులు రామ కేశవులు • వన్నుగ నేగిరి చేదిధారణీ
పతిపురికోర్కె వాఁడఖిల • బాంధవమంత్రిసుహృత్సమేతులై. ౫౫

వ. ఇట్లు వచ్చిన రామ కేశవులం బ్రియసత్కారంబులం బూజించి సాత్వతి
యును బలదేవు చేతికి నబ్బాలుని నెత్తికొన నిచ్చి తదనంతరంబ దామోదరు చే
తికి నిచ్చిన. ౫౬

క. అక్కొడుకు నబ్జనాభుం । డక్కజముగ నెత్తికొనుడు • నంఘ్రులు మూఁడ
స్త్రీసక్కనపోక్క టనడఁగెను । మిక్కిలి చేతులును వాని • మిక్కిలి కన్నున్.

వ. దానిం జూచి సాత్వతి యద్భుతచిత్తయై యశరీరి వచనంబులు దలంచి త
నపుత్రునకు మురవైరివలన మరణంబగుట యెఱింగి యతనికిట్లనియె. ౫౮

క. శిశుపాలుండయి పుట్టిన । శిశువీనికినని పేరు • చెల్లఁగఁ బెట్టున్
పసిపాపనికి నాకు వరమిమ్ము • మాయయ్య ముకుందా. ౫౯

వ. అనిన విని తన్నితోల్లి జగద్విభుండైన జనార్దనుఁ బ్రార్థించి తత్ప్రసాదంబు
న వరంబు వడయుటం జేసి శతాపరాధంబులు నిండునంతకు నీచున్యులచేతం బ్రతి
హతుండుగాఁడు కృష్ణుని చేత నిహతుండగు నది కారణంబుగా. ౬౦

చ. ఇతనికి నన్నునిట్లు అకి • మెగ్గులు వలెఁ గఁబోలుగాక యు
ద్ధతమతి నన్యులీ తని వి • ధంబునఁ బలికి మదీయ చాపని
ర్గత పటు ఘోర మార్గణని • కాయపయోధిమునుంగ కెల్లుద
ర్పితులయి పోవ నేర్తురుగ • భీరు పరాక్రమ మాగుతాత్మజా. ౬౧

వ. అని పలుకుచున్న భీష్మభీములనతిక్రమించి శిశుపాలుండు జనార్దను
నకభిముఖుండయి యిట్లనియె. ౬౨

13 ప్రతిభ = బుద్ధిచిత్తము.

మ. అవమాన్యుఁ సభలోన మాన్యుఁ డని[14] సౌహార్దంబునం గౌరవ
స్థవిర ప్రేమం బెనిన్ను బాండుతనయు లప్పూజ గావించి రి
య్యపివేకాంధ్వములయిన పాండవులు మోహాంధుండు భీష్ముండు నే
ర్పవినీవుం గడుఁ గుండు వారు నెదురై సంగ్రామరంగంబునన్. ౬౩

వ. అని శిశుపాలుండు గర్వించి పలికిన విని చక్రధరుం డఖిలరాజచక్రం
బున కిట్లనియె. ౬౪

సీ. ప్రాగ్జ్యోతిషంబున భగదత్తుపై నేము వోయిన నీఁగడ న్యాయవృత్తి
నిలబాలవృద్ధుల కెల్లభయంబుగా ద్వారకాపురిఁ గాల్చె విరులయిన
భోజ జన్యులు పాలతుస్తోడ నై రైవతకాద్రిఁ గ్రీడాభిరతిఁ బ్రమత్తు
లయియున్నవారల నదయుఁడై పట్టియుంచె నేనాఘుఁడగు వసుదేవు చేయు

ఆ. నశ్వమేధమునకు నర్పితంబయియున్న హయము నపహరించె యజ్ఞమునకు
విఘ్నమాచరించె విడువక సౌవీరు భార్య భ్రాతృదనకు భార్యఁ జేసె.

వ. మఱియు వాగ్విషయంబులైన యపకారంబు లనేకంబులు చేసెఁ దొల్లి
మాయత్త సాత్వతి నన్నుం బ్రార్థించి యిచ్చిన యిడ్డ నాక్షుండు చేసిన యపరా
ధశతంబు సహింతు నని నిర్వహించితి మిదియు నాయందుపకారవ్యతిక్రమం
బుపక్రమించి యిట్లు సభాసదుల సన్నిధి నద్దయ్యే యిన విని శిశుపాలుండు పరుషవచనుండగు
చుం బురుషోత్తము నవ్వలనియు. ౬౬

క. నీ మూర్తియు నీ యలుకయు నాకిప్పుడు నేమిటికి దుస్తరము నప్రియ మొదల
న్నాకిచ్చిన యాకన్నియఁ జేకొని నీ కిట్లు పలుక సిగ్గును లేదే. ౬౭

* చక్రాయుధంబుచే శిశుపాలుండు చచ్చుట. *

చ. అని శిశుపాలుఁ డిట్లు సభ నప్రియముల్ హరిఁ బల్కుచున్నచో
ననలశిఖానిరూలదను జాంతకు చక్రము రాజచక్రమె
ల్లను భయమంద మూర్ధపిక లంబుగ నప్పుడు చేసెఁ జేదినం
దను నిరుపప్ప ప్రహారరుధిర ధారలుబోరన మీఁదికొలుకఁగాన్. ౬౮

14 సౌహార్దము=స్నేహము.

ఉ. [15]ప్రల్లదమేదియిట్లు శిశు • పాలుఁడు వజ్రహతాద్రితుల్యుఁడై
త్రెళ్లినవానిదైన పృథు • దేహము వెల్వడి తేజమంబరం
బెల్ల వెలుంగవచ్చి పర • మేశ్వరుదేహముఁ జొచ్చె విస్మయో
త్ఫుల్లవిశాలనేత్రులయి • భూపతులెల్లను జూచుచుండఁగన్. ౧౯

క. ఘనజాలము లేకయుఁ జెలు । చనపిడుఁగులతోఁ బృష్టి • నైమిష్యనివాసం
బునఁ గురిసె సముద్రమహా । ద్రినికాయములతోఁ ధరిత్రి • దిర్రిరఁదిరిగెన్. ౨౦

క. జయజయనినాదమునన । వ్యయునంబుజనాభు భావసం•వంద్యుసుపేంద్రుం
బ్రియమునఁ బొగడెసుజనముల। దయినసమాదివము నెలఁగె•నతి[16]తుములంబై.

వ. అంతననంతశయనుండు శిశుపాలు సంస్కరింపంబంచి వాని కొడు
కుం జేదిరాజ్యంబున కభిషిక్తుం జేసె నట్లు ప్రశాంతవిఘ్నంబై శుభారంభంబై
ప్రభూతభక్ష్యాన్న ధనదానసమన్వితంబై జగన్నాథరక్షితంబై రాజసూయంబు
సమాప్త ప్రయోగంబైన. ౨౨

ఉ. దేవగురుద్విజప్రకర • తృప్తికిసుం గృతరాజసూయ య
జ్ఞావభృథాభిషేకు విమ • లాంగుపిశుద్ధయశోనిధిన్జగ
త్పావనుధర్మనందను స • భాస్థితుఁజూచిముదంబుబొందిరిం
దావరజాదిమిత్రులున • మర్షముఁబొందిరి ధార్తరాష్ట్రులున్. ౨౩

వ. ఇట్లు మహావిభూతితోనున్న ధర్మరాజునొక్కనాఁడు నానాదేశాధీశులైన
రాజులు వచ్చియిట్లనిరి. ౨౪

మాలిని. జగదభినుతసామ్రా • జ్యంబుతో నొప్పునీయ
త్యగణితగుణయుక్తం • బైనధర్మప్రవృత్తిన్
మిగిలి వెలిఁగె నాజా • మీఢవంశంబువిద్వ
ద్గగనతపనసర్వ • క్షత్రవంశంబులందున్. ౨౫

వ. ఏము భవదీయ రాజసూయమహోత్సవ దర్శనంబునను భవ
త్కృత సత్కార గౌరవంబునం జేసి కృతార్థులమైతిమి మామా దేశంబులకుం బోయె
దమని చెప్పి వీడ్కొనిన ధర్మరాజువచనంబున భీష్మ ధృతరాష్ట్రులు భీమసే
నుండును యజ్ఞసేను నర్జునుండును సపుత్రకులైన కర్ణ శల్యసుబలుల నకులుండు

15 ప్రల్లదము=వాక్కాఠిన్యము. 16 తుములము=సందడి.

ను గృపద్రోణాశ్వత్థామామల సహదేవుంకును విరాటభగదత్తులధృష్టద్యుమ్నుం
డును బార్హ్వతేయ సౌరాష్ట్రపతులను సౌభద్ర ద్రౌపదేయులుననిచి రంత. ౭౬.

క. సతతధనధాన్యములఁబూ । జితులయితృప్తులయిగుణవి • శిష్టమహీదే
వతలందఱుధర్మజుమా । నితగుణుదీవించిచనిరి • నిజగృహములకున్. ౭౭

వ. నారాయణుండును బాండునందనులం గ్రమంబున వీడ్కొని ద్వా
రవతికింబోవుచుండి ధర్మరాజునకిట్లనియె. ౭౮

తే. సకలభూతసంఘంబుపర్జన్యుఁబట్టి । సమిలిబహుఫలవృక్షంబు • నమరులింద్రు
ననిశమునుపజీవించు • నట్లుబంధు । జనులునిన్నుపజీవింప • మనుము పేర్మి. ౭౯

వ. మఱియునప్రమత్తుండవై నిఖిలప్రజారక్షణంబు సేయుమనినఁ గృష్ణున
కు ధర్మరాజిట్లనియె. ౮౦

ఉ. నీకరుణంగదంబురమ • ణీయతరంబయి సర్వవిఘ్నదూ
రీకృతమైసమాప్తినొ • ందెధరణీధర యీముఖంబుభూ
లోకములోననేను నృప • లోకఘనస్తుతకీర్తిఁబర్వఁగ
న్నాకులముస్వెలింగె సుగు • ణంబుల కాస్పదమై పవిత్రమై. ౮౧

క. ద్వారవతినుండియునునిట । నారసియుండునదిదాన • నాంతకలోకా
ధార సమీపస్థుఁడవయి । దూరంబుననుండియున్న • తుష్భుజమమ్మున్. ౮౨

వ. నిన్నుంబాసి నిమిషంబైన నిర్వహింపనేరమని ధర్మరాజెట్టకేనియుగ
రుడగమను గమనంబున కొడంబడియెనంత. ౮౩

చ. అనిలజవాశ్వయుక్తమయి • [17]హాటకరత్నవిచిత్రతార్క్ష్యకే
తనమయి మేఘనాదమయి • దారుకసారథియైనదివ్యకాం
చనరథమెక్కి తత్క్షణము • సాత్వతపుంజరుఁడేగెభక్తినా
తనిననిచెంతయుధిష్ఠిరుఁడు • తమ్ములుఁ దానునుబాదచారియై. ౮౪

క. తగిలి విలోచనగోచర । ముగునంతకు దృష్టినిలిపి • యటహృదయముల
మ్ముగనిలిపి యెట్టకేనియు । మగిడెరి హరిననిచి వినయ • మతిఁబాండుసుతుల్

వ. అటదుర్యోధనుండు శకునియుం దానును దత్సభావిభవంబు చూచువే
డ్కనంకుఁగొన్నిదినంబులుండి యొక్కనాఁడు దానియపూర్వరమణీయతకువి

---

17 హాటకము = బంగారు.

ష్కృతుండై యయ్యయ్యప్రదేశంబులం గ్రమ్మఱువాఁడు వివృతంబైన ద్వారప్రదేశం బు సంవృతద్వారంబుగా వగచి చొరనొల్లక సంవృతద్వారంబు వివృతద్వారం బని చొరఁబోయి తత్కవాట స్ఫటిక శిలాఘటిత లలాటుండై సమప్రదేశం బు న్నతంబుగా వగచి యెక్కసమకట్టి [18]నీలాశ్మ స్థగితంబైన విమలస్ఫటికస్థలంబు జలా శయంబుగా వగచి పరిధానంబెగఁద్రోచికొని స్ఫటిక దీప్తిజాల పరివృతంబైన జ లాశయంబు స్థలంబుగా వగచి కట్టినపుట్టంబు తడియంజొచ్చి క్రమ్మఱిన వానిం జూచి పాంచాలియుం బాండుసుతులు నగరంత. ౮౬

ఆ. దాని నెఱిఁగి ధర్మ । తనయుండు ధృతరాష్ట్ర । తనయునకు సమీర । తనయు చేత
దివ్యవస్త్రములును । దివ్యభూషణములు । నిచ్చి పుచ్చె ప్రీతి । యేర్పడంగ. ౮౭

వ. సుయోధనుండట్లు సభాప్రభావంబునకు లజ్జితుండై పాండవుల వీడ్కొని నిజపురంబునకరిగి ధర్మరాజు రాజసూయంబు తనకు నాయాజనకంబగుటయు సకలజన నయనోత్సవంబైన తత్సభాలక్ష్మియును నసహనీయంబులకున్నద్వాలయై మహోత్సాహంబు సేయుటకు సంతప్తహృదయుండై [19]నిదాఘదాహంబున నింకిన యింకు నల్పగలాశయంబునుంబోలె దగ్ధయుం డగుచు. ౮౮

క. కంచుక లపసిఁడి గాఁదినఁ । గందివివర్ణ మయినట్లు । కౌరవు కాయం
బొందఁగ వివర్ణమయ్యెను । వందెమనస్తాపహవ్య । వాహాహమునన్. ౮౯

క. అవనీరాజ్య వ్యాపా । రవిహీనుండై సుహృద్వి । రహితుండై కౌ
రవపాంసనుండు పాప । వ్యవసాయమునందుబుద్ధి । వదలక నిలిపెన్. ౯౦

వ. ఇట్లు సకలసుఖ పరాఙ్ముఖుండై యెవ్వరితోడం బలుకకున్న దుర్యోధనుం జూచి శకుని యిట్లనియె. ౯౧

ఆ. ఇన్నిదినములయ్యె । నేల నాతోడ నీ । విభవు రేల పలుక । విట్టులేల
నీ ముఖంబు దీర్ఘ । నిశ్వాస ధూమసం । హతుల జేసి కలుష । మయినయదియు.

క. నాకెఱిఁగింపుము దీనికి । నేకాగ్రతఁ బొందనేల । యేనుండఁగన
వ్యాకుల భవత్ప్రతాపని । రాకృతులు ధరిత్రిలోని । రాజులు నీకున్. ౯౩

వ. ఇంత సంతాపింప నేల యనిన నాశకునికి దుర్యోధనుండిట్లనియె. ౯౪

18 నీలాశ్మము = ఇంద్రనీలమణి. 19 నిదాఘము = ఉష్ణము.

* దుర్యోధనుండు శకునితోఁ దన మనోభిప్రాయంబు చెప్పుట. *

ఉ. ఈవునఁ జూచినట్టి సభ • యెందుఁ గనంబడ దేయుగంబుల
న్భూవలయంబులోన నది య • పూర్వము సర్వమనోజ్ఞ మిష్టభో
గావహ మేక్రియం బడసె • నయ్యనఘాత్ముఁడు దాన నేమి సం
భావితభాగ్యుఁ డయ్యెను[20] బ్ర • భాకరతేజుఁడు ధర్మజుం డిలన్. ౯౫

చ. కకుభయమందిదానికి ద • గన్మణివైశ్యులపోలె వశ్యులై
పుడమి నతిప్రసిద్ధులగు • భూపతులెల్లను హేమధనావళుల్
దడయక తెచ్చియిచ్చిరవి • దానము సేయుటఁ బార్థివత్వమే
ర్పడియెఁ బృథాతనూజులకుఁ • బాండవతేజము పర్వె నెల్లచోన్. ౯౬

ఉ. యాదవుచేత చక్రము భ • యంకరమై శిశుపాలుమస్తక
చ్ఛేదము చేసినం గడుఁ బ్ర • సిద్ధులు శూరులునైన రాజు ల
య్యాదవు ముందటన్ జయజ • యధ్వను లిచ్చిరి గాని వాని శౌ
ర్యోదయవృత్తిఁ గట్టెదుర • నోపరు యెవ్వరు విక్రమింపఁగన్. ౯౭

చ. అతులపరాక్రమార్జితము • లైనధనంబు లపేర్మిఁ జేసి యు
న్నతులగుచున్న పాండునర • నాథతనూజుల లక్ష్మి నాకస
మ్మతమయి వృద్ధిమై వెలిఁగె • మాతుల మానధనాఢ్యుఁడైన భూ
పతికి సహింపనోపునె స • పత్నుల పేర్మియు నాత్మహానియున్. ౯౮

వ. ఏమి సేయుద మెవ్విధంబునఁ బాండవుల లక్ష్మి మనకపహరించికొన న
గు ననిన దుర్యోధనునకు శకుని యిట్లనియె. ౯౯

క. దీనికి ధృతరాష్ట్రుని ననుజ్ఞానము వడయుడును మనకు • సమకూరు ధరి
త్రీనాథ భవదభిప్రా । యానుగుణైశ్వర్య మతిశ • యంబుగఁ బ్రీతిన్. ౧౦౦

వ. అనియప్పుడు శకుని దుర్యోధనుం దోడ్కొని ధృతరాష్ట్రునొద్దకుం జని
యాతనిశరీరకార్శ్యవైవర్ణ్యంబులు చెప్పిన విని యదరిపడి ధృతరాష్ట్రుండు కొ
డుకు నొడలంటి చూచి కడు దుఃఖితుండై యిట్లనియె. ౧౦౧

సీ. కౌరవైశ్వర్యంబు గౌరవంబున సమర్పితమయ్యె నీయంద • పేర్మితోడ
ననుజులు మిత్రులు ననుచరులును నీకుఁ బ్రీతులకాని య • ప్రియులు లేరు

---

[20] ప్రభాకరుఁడు = సూర్యుఁడు.

వివిధోపభోగము • లిపి జేసి వసుధఁ గల యట్టు కలవునే • కనుభవింప
సకలభూపతులు వా • యిక భక్తియుక్తులై యొసఁగినవసువు సే • యుమగు నెమ్మి

ఆ. నేమిగొఱఁతయయ్యె • నిట్టుడయ్యును బసు । చ్ఛాయ దఱిగియుండ • సకలధరణి
రాజ్యభోగసుఖమ • రాజ్యసుఖత్వముఁ బొంద । నేలనీకుఁ గురుకు • లేశ్వరుండ. ౧౦౨

వ. అనిన విని ధృతరాష్ట్రునకు మఱియు నతం డిట్లనియె. ౧౦౩

క. పాండవుల విభవసంపద యా । ఖండలు విభవంబు కంటెఁ • గడు నధికంబై
యొండొండఁ బెరిఁగెడిసిరుల । నిండెడి దయ్యప్రతాప • నిర్మల[21]రుచులన్. ౧౦౪

క. సామాన్యమె యెఱుఁ గ్తరసురు । భూములు మొదలుగ సమస్త • భూములు విజయ
శ్రీమహిమను సాధించె ద్రి । ధామ పరాక్రముఁడు శక్ర • తనయుఁడు బలిమిన్.

తే. సఖ్యసంబంధములఁ జేసి • చక్రధరుఁడు । మొదలుగాఁ జక్కఁ దక్కిన • నృపతులెల్ల
సరియు బెట్టని వారు లే • రఖిలజగతి । పలయితేక్షణులై పాండ • వులకుఁ బ్రీతి.

తే. శైలకాననద్వీపవి • శాలమైన । వసుమతీచక్ర మంతయు • వారివశము
లనుచుఁ గరము సుతేఁ డవ్వ • యట్లు మనిఁ । జూడనోపుదుఁ[22]బ్రాభవ • మూన్యునట్లు

తే. నన్నురత్నపరిగ్రహ • ణంబు సందు । బాండవుండు నియోగించె • పార్థివేంద్ర
సర్వరత్నాకరేంద్రప్ర • శస్తరత్న । పుంజముల గొల్చె ముఖ్యధర్మ • పుత్త్రు గృహము.

తే. యజ్ఞదీక్షితు డైనధ • ర్మాత్మజునకు । గాఢ కాంభోజ నృపతుల • నేకప్రకార
వర్ణకంబళములు శుక • వర్ణ వాహ । నివహములు దెచ్చి యిచ్చిరి • నెమ్మితోడ.

ఉ. సాగరసారవారిరుహ • శౌక్తికమౌక్తికవిప్రముఖ్యమై
లాగరు చందనంబులు ప్రి • యంబున నిచ్చిరి తెచ్చి యున్నత
శ్రీగుణయుక్తిమైఁ బరఁగు • సింహళ కేరళ చోళ పాండ్యదే
శాగతరాజపుత్త్రులు మ • హాగుణశాలికి జాతవైరికిన్. ౧౧౦

ఉ. మందితసూర్యరశ్మిరుచి • మన్మణిహారచయంబుతోఁ గట
స్యందిసుగంధిదానజల • సంపద నొప్పెడు వాని దేవకీ
నందనుఁ డిచ్చెఁ బ్రీతిఁ బదు • నాలుగు వేలు గజంబు లర్జునా
నందనకీర్తియైన యమ • నాథతనూజున కిష్టమిత్త్రుఁడై. ౧౧౧

క. హరియును గిరీటియును నొం । డొరులకభీష్టములు సలుపు • చుండుదురందఱు
య్యిరువురు నేకాత్ములు జన । శరణ్యు లుత్తములు నిత్య • సాంగత్యమునన్. ౧౧౨

---

21 రుచి=కాంతి. 22 ప్రాభవము=ప్రభుత్వము.

వ. మఱియు నయ్యుధిష్ఠిరునకనురక్తుండై విరాటుండు రెండువేల గజంబులనిచ్చె. ద్రుపదుండు వేయి గజంబులను బదివేలుహయంబులను బదునాలుగు వేలు విలాసినీజనంబులను బదాఱు వేలు దాసదాసీజనంబులనిచ్చె. మఱి కుకుర కులూత దేశంబులరాజులును గేకయ కాశ్మీర కాంభోజ గాంధార మద్ర ద్రవిళ మాగధ మాళవ కళింగాంగవంగ బంగాళ గౌళాంధ్ర కేరళ కోసలాది మహీపతులునుం బ్రాగ్జ్యోతిషంబున భగదత్తుండును గురుకుత్సనివాసులును చేదిపతులును నాజానేయ బాహ్లీక హూణ పారసీకి దేశంబులంగల హయంబులం బర్వత నిభంబులైన యిభంబులను దివ్యాంబరాభరణ భూషితంబులైన యోషిత్సహస్రంబులను నపరిమితంబులైన యజావి గోమహిషంబులను హిరణ్యరత్నరజత కంబళాంబరాదులునిచ్చిరి. మఱియు మేరు మందర వింధ్యాద్రి మత్స్య కీచకవనవాసులైన పుళింద పారద బర్బర తురుష్క టెంకణ కొంకణాది పతులును వశగతులై హేమశైల రామశైల కురుక్షేత్రజంబులైన దివ్యౌషధంబులను నింద్రనీలేంద్రగోప పిక చంద్ర మాయూర కీరవర్ణ తురంగంబులను సౌవర్ణ కీటజ పట్టజాండజశయ్యలును నిశిత దీర్ఘ నిస్త్రింశంబులును మణికాంచన ఖచితగజదంతమయ శిబికాసనంబులును నిచ్చిరి. వాసవసఖుండైన గంధర్వపతి చిత్రరథుండనువాఁడు నన్నూఱు గంధర్వహయంబులనిచ్చె. తుంబురుండను గంధర్వుండు నూఱుహయంబులనిచ్చె. ౧౧౩

ఉ. భావిపురాతనార్యతన • పార్థివ లక్ష్ములు పాండవేయుల
శ్రీవిభవంబుతోడ సుప • మింప సమంబులు గావ శేషరా
జావళిలోన నత్యధిక • మైన సపత్నుల పెంపుఁ జూచియోఁ
జూవె సహింపనోపక కృ • శుండ వివర్ణుఁడనైతి నెంతయున్. ౧౧౪

తే. ఒకట లక్షభూసు•రోత్తముల్ గుడిచిన। మొనసి తనకుఁదాన• మ్రోయుశంఖ
•మొకట నిమిషమైన•నుడుగక మ్రోసెన।య్యధ్వరోత్సవంబు•నన్నినాళ్లు. ౧౧౫

సీ. జన్నంబు చూడంగ•సకలభూములనుండి వచ్చిన రాజన్య•వరులనవని
సురులను వైశ్యుల•శూద్రులనాత్మీయ బంధుసుహృద్వర•భట[28]నియోగి
జనులను బేదల•సాధులనిత్యంబుఁ దానపరీక్షించి • తగనెఱింగి
యన్నంబుదయఁబెట్టి•యందఱుఁదనిసిన దనుమధ్యయర్ధరా•త్రంబునందుఁ

28 నియోగి=నియోగముగలవాఁడు, నియోగము—ఆజ్ఞ.

ఆ. గానికుఁడు వదట్టి కమలాక్షి ద్రౌపది యదియుఁ గాక యమ్మహాధ్వరమున
నధముఁ డయ్యెఁ గృష్ణుఁ డగ్రిమ యంబున నభ్యర్చితుండు కాని వంచితుండు లేఁడు.

క. ధరణీపతి శ్రీహరి ప్రమాభాసురయశుఁడు చేసె రాజసూయంబడియుఁ
సరి గాదనిరి మునీంద్రులు సురవిభవమునఁ బాండుసుతుయజ్ఞముతోన్.

వ. అట్టి రాజసూయాధ్వరంబునం గవభృథస్నానసమయంబున బ్రహ్మర్షి రాజర్షి లోకపాల పరివృతుండైన మహేంద్రుండునుంబోలె నున్న ధర్మతనయుం బర్వతనారద పారాశర్యాది మహామునిసమేతుండై ధౌమ్యుండు శేవతీర్థంబు గలంబుల నభిషేకించిన. ౧౧౮

సీ. అభిషిక్తుఁడైన యయ్యజనుఁ గనుఁగొని సాత్యకి సాత్త్వికచ్ఛత్ర మొప్పఁ
బట్టె భీముండును బాగుండు హేమ దండ చామరియుగ ధారులైరి
కమలనాభుండును గలుశుండు ప్రియవేర ఘూర్ణిత వేతత్వు భూమిపతుల
మూర్ధాభిషిక్తులు నొప్పింపుచుండిరి కర్పంబు వెలయఁగ దానిఁ జూచి

ఆ. పను మొగలుగాను ఫీపపకు వెళ్లను దీప్తిదళిగియుండ దిపిరి మమ్ము
నగరి కృష్ణ పాండునందన ద్రౌపదీ సాత్యకులు కరంబు సంతసమున. ౧౧౯

వ. నాఁటి యయ్యుధిష్ఠిరుండు. ౧౨౦

సీ. అనఘు నైఋతులు యముకును వేల్పుఁడు బ్రాహ్మణ ప్రవరుల బ్రహ్మనిభుల
వెలయంగ నిర్దిష్టులు శుద్ధభూప్రదేశంబు లుప్పొంగు ప్రాసాల నొప్పనిచ్చి
ముదము కోరిక బంధుపేదలకు తగిన భూమి యరులలిని యిసనముల
[24]కలధౌతకనకపాత్రములు ప్రభూతాన్నములు నొసఁగుతుని వారికిఁ దక్షిణ

ఆ. ననుభవింపఁగలుగు నటువంటి యంగణ భోజ్యాన్నకుసుములు పాటు నారుల
చేర్చి గుఱ్ఱముల నుండు నిర్మాణ చేదికి తన్ను నాగనందనులు మెప్పిరి. ౧౨౧

క. భానుప్రభులగు పాండునందను హేమాధ్యాత్మజుల లక్ష్మి యల్లునిపై
నేనపహరించియిత్తున రానున నాయా[25]దురోదరవ్యాజమునన్. ౧౨౨

వ. కర్ణగానయుండు జూదంబునకుఁ బ్రియుండు గాని యందులయుక్తివం తెఱుంగండే తత్కృద్యుండై యుండ నాతని నక్షసంబున నోడించి తదీయరాజ్య విభూతికి దైవ వశవర్తింపుము నిని శకుని పలుకులకు సంతసిల్లి దుర్యోధనుండు తండ్రిపాలంబులప ముంబడి మొగి యాశకునినిమిత్తంబున కొడంబడవలయు నని నగౌరవరూపము ధృతరాష్ట్రుం జేరెను. ౧౨౩

24 కలధౌతము = వెండి, 25 దురోదరము = జూదము.

క. ధీరమతి విదురుతోడ వి । చారింతము వాఁడు నయవి • శారదుఁడు గళా
పారగుఁడు దీర్ఘదర్శియు । పారహితారంభుఁ డుభయ • పక్షంబులకున్.

వ. సురపతిగురుండైన బృహస్పతి చేసిన నీతిశాస్త్రరహస్యంబులందు విదురుండు తద్దయు విశారదుం డాతని బుద్ధిబలంబునను నాపగేయు బాహుబలంబునను జేసి యీరాజ్యతంత్రంబు ప్రవర్తిల్లుచున్నది కావున విదురానుమతంబున నెగడుట లగ్గని నను దుర్యోధనుండిట్లనియె. ౧౨౫

తే. పాండుపుత్రుల కెప్పుడుఁ • బక్షపాతి । విదురుఁడని చెప్పఁ దొల్లియు • వింటి దీని
నెఱిఁగి వారించుఁగాక తాఁ • డేల శకుని । కైతవంబున కొడఁబడుఁ • గౌరవేంద్ర.

తే. దీనికొడఁబడు మొడఁబడ • వేని నేఁడ । యీక్షణమ సర్వభక్షుచే • భక్షితుండ
నగుదుఁ దెల్ల సేనట్లయిన • వగపుఁదక్కి । విదురుఁడును నీవు నుండుఁడు • ముదముతోడ.

క. అనికడు నడలుచుఁ బలికిన । విని ధృతరాష్ట్రుండు దుగ్రహ • వివశాత్మకుఁడ
య్యును నెవ్వనది యుచితముగా । దని వగచుచు నాత్మజునకు • నాహ్లాదముగాన్.

వ. అప్పుడ వేవురు శిల్పాచార్యుల రావించి కనకఖచిత స్తంభ సహస్రంబులను విచిత్రద్వార శతంబులను వివిధరత్నరచిత ప్రదేశంబులనుం జేసి రమ్యంబుగా నొక్క సభ నిర్మింప నియోగించి యొక్కనాఁ డేకాంతంబున విదురునకు శకుని దుర్యోధనుల యభిప్రాయం బెఱింగించిన విని యతండు విస్మితుండై కలి ద్వాపరసంధిసంభవం బగుటయుఁ జూదం బఖిల ప్రజాక్షయకరం బగుటయు నెఱింగి ధృతరాష్ట్రున కిట్లనియె. ౧౨౯

* విదురుఁడు ధృతరాష్ట్రునితో జూదమాడఁ దగదని చెప్పుట. *

ఆ. ఇట్టి కార్యమునకు • నేనవశ్యంబును । నొడఁబడంగ నోప • నుక్కివమున
సుతులతోడ నేల • సుతులకు భేదంబు । సేయఁగడఁగెదీవు • చెట్టయనక. ౧౩౦

తే. ఒలసి నీపుత్రులెల్లనొం • డొరులతోడ । నెట్లాడంబడియుండుదు • రట్లచేయ
వలయుఁ దమలోన జూదంబు • వాదమగుట । కలహమూలంబ యెట్టివా • రలకునైన.

వ. నీ నేర్చువిధంబున శకుని దుర్యోధనుల [26]దుర్వ్యవసాయంబు డిగించి యీ కురువంశంబు రక్షింపు మనిన విదురునకు ధృతరాష్ట్రుండిట్లనియె. ౧౩౨

[26]వ్యవసాయము = యత్నము.

ఉ. పుత్త్రులకేల ఖేదమగు • భూనుత నేనును నీవుఁజూహ్నవీ
పుత్త్రుఁడు నుండఁగా నహిత • మున్ననయమ్ముఁ గోరఁగొన్న నాకు నా
పుత్త్రులకుంబ్రసాదకృత • బుద్ధులు వేల్పులుగారె కావునం
మిత్త్రనిధీయమొడంబడుము • మిన్నక సంశయమందనేటికిన్. ౧౩౩

వ. వడిగలతురంగంబులం బూన్చిన రథంబెక్కి యింద్రప్రస్థపురంబునకుం జని యింటలకు ధర్మనందనుండో యీ నిరవ్మని విదురుం బంచిన నాతండును నా పగేయున కంతయు నెఱింగించి యిదికర్జంబుగాదని విచారించుచుండె. అంత ధృతరాష్ట్రుండు తన నిర్మింపంబంచిన సభ దుర్యోధనునకుం జూపి యాతని కేకాంతంబున నిట్లనియె, ౧౩౪

క. జూదమిది యేల దీనను । ఖేదము మీలోనఁ బుట్టుఁ • బెలుచన యున్మ
ర్ద్వేనమునఁ జేసి యెగ్గు । త్పాదిల్లుధరిత్రిఁ బ్రజకు • భయజనకంబై. ౧౩౫

ఉ. ఇమ్మహి నీవుఁ బాండవులు • నెప్పటియట్ల పరస్పరానురా
గమ్మున నేలుచుండి యిటు • కార్యము పాండవలక్ష్మి నీకు స
హ్యమ్ముగు నేల వంచనఁబ • రార్థపరిగ్రహబుద్ధిఁ జేసి పా
పమ్ముగఁ బాపకారులకుఁ • బాయునవశ్యము నర్థధర్మముల్. ౧౩౬

వ. 'ధర్మాధర్మవిదుండైన విదురున కిది సమ్మతంబుగాదు ధర్మజు సంపద కంటె నేనును దుండుగులు నీకు ధనసంపదగలదు వాని చేసినయజ్ఞంబు కంటె విశేషంబుగా దక్షిణలిచ్చి నీకిష్టంబైన యజ్ఞంబు సేయుము నీకును భూలోకంబునంగల రాజులెల్లం దమసర్వస్వమ్మును దెచ్చి యిత్తురనినవిని దుర్యోధనుండు తండ్రి కిట్లనియె, ౧౩౭

క. [27]నెమ్మి నిధర్మజుతో జూ । దమ్మాడఁగ గాన్ప నాకు • ధరణీశ్వర యు
జ్ఞమ్ము దియ సమస్తైశ్వ । ర్యమ్ములు వడయఁగను పాయ • మధిమతసిద్ధిన్. ౧౩౮

క. మీరిందఱు నిక్కడఁ జను । దేరఁగ నేనుండ యుండి • తిని సభ చూడన్
ధారుణి నట్టియపూర్వస । భారచనలుగలవె చన్న • పార్థివులకిలన్. ౧౩౯

వ. నిర్మలస్ఫటికశిలానిర్మితంబై శశిప్రకాశంబై వివిధరత్నసువర్ణ మణిప్రభాభాసురంబైన యాసభ చూచుచుంగుమ్మరువాఁడ హరినీలబద్ధస్నిగ్ధ మణి

[27] నెమ్మి = ప్రీతి.

స్థలంబునందుఁ [28]బరిధానోత్కర్షణంబు చేసి విమలమణిశిలాతలబుద్ధి నుదకపరిపూర్ణంబైనబావిఁ జొచ్చి కట్టిన పుట్టంబు తడియం దెళ్లిన నన్నుఁ జూచి వృకోదరుండు నగియె నంత ధర్మరాజచోదితులైన కింకరులు నాకుం బరిధానంబులు దెచ్చి యిచ్చిరి. మఱి వివృతద్వారంబు సంవృతద్వారంబని చొరనొల్లక సంవృత ద్వారంబు వివృతద్వారంబని చొరంబోయి తత్కవాటస్ఫటిక శిలాఘటితలలాటుండనై ననన్నుం జూచి యనేకసహస్ర విలాసినీపరివృతయై యున్న ద్రౌపదినగియె నంత నకులసహదేవులు పఱతెంచి యిదె వాకిలి యిటవచ్చునదియని నన్నుం దోడుకొనిపోయిరట్టి సభాప్రలంభంబు నాకు హృదయశల్యంబై యున్నయది. ౧౪౦

క. పెద్దలు హీనతఁ బొందిరి । తద్దయు హీనులు సమృద్ధిఁ • దనరిరి నియమం
బెద్దివిధియోగమున కసు । హృద్దర్పోన్నతులఁ జూచి • యెట్లు సహింతున్.

క. పరమసుఖోపాయంబునఁ । బరసంపదఁ జేకొనంగఁ • బడు నేనిన రే
శ్వరయంతకంటె మిక్కిలి పురుషార్థం బెద్ది యొండు • భూనాథులకున్. ౧౪౨

క. నముచియను దనుజుఁ డుగ్రత । పము సేయుచునున్నవాని • బలమథనుఁ డధ
ర్మమునవధియించె రిపుప । క్షము నెమ్మెయినైనఁ జెఱుపఁ • గావలయు నిలన్.

ఆ. అల్పుఁడయ్యు నధికుఁ • డైపరాక్రమమున। పేర్మిఁ బరతరంబఁ బెఱుగుచున్న
వాఁడు మాఁద్రిని మొదలి • వల్మీకమామాఁద్రినిఁ। జెఱుచునట్లుగడఁగి • చెఱుచు పగఱ.

ఆ. అహితవృద్ధి యుపేక్షితం • బగుచుభయద
ముగు మహావ్యాధియును బోలె • నదియసాధ్య
మయి యుపేక్షకు నిర్మూలి • తాత్ముఁ జేయుఁ
గానవారి నుపేక్షింపఁ • గాదు మనకు. ౧౪౫

వ. కావున దాని నెవ్విధంబుననైనం బరిహరింపవలయు నట్లు గానినాఁడు నా హృదయతాపంబున కుపశమనంబు లేదనిన దుర్యోధనునకు శకుని యిట్లనియె.

సీ. నాగరథాశ్వస • న్నాహమొనర్పక యొడ్డనంబులు దీర్ప • కుభయసైన్య
వీరులుగరముల • వివిధాయుధంబుల నన్యోన్యసంఘట్ట • నారవంబు
లెసఁగంగ సంగ్రామ • మేర్పడఁ జేయక యక్షముల్దాల్చి యే • నశ్రమమునఁ
బరమహీపతులసం • పదలు జయించినీ కిచ్చెద వగవంగ • నేల ధర్మ

---

[28] పరిధానోత్కర్షణము=గుడ్డను పైకెత్తుట.

ఆ. రాజుఁ బ్రీతితోడ రావించి యతనితోఁ । గడఁగు జూదమాడఁ గౌరవేంద్ర
యొండుపాటఁ బాండవోన్నతి వేల్పులకైన నపహరింపఁ నలవిగాదు. ౧౪౭

వ. అనిన ధృతరాష్ట్రుండు దానికొడంబడనొల్లక యేను విదురుశాసనం
బున వర్తిల్లుచున్నవాఁడ నాతండగ్ర్యాగ్ర్యపిషుండు జూదంబు నపిగ్రహంబగుననియు
బలవంతులతోడి విగ్రహంబు పరిగ్రహించుట యుక్తగాదు నావచనంబు ధర్మోపే
తంబు దీనినతిక్రమించి తాపంబు సేయక యిప్పుడు జూదంబుడిగి యెప్పటియట్ల
యుండుట కార్యంబనినవిని దుర్యోధనుండానికిట్లనియె. ౧౪౮

క. తన కార్యమొరుమతంబున । నొనరింపఁగ నేరనగునె యొకానొకార్థంబు
స్వనమతమునొకఁడుగానే । ర్పునఁ జెచ్చెరనిశ్చయింపఁ బలుకనె చెపుమా.

ఆ. విదురుమతము పాండవేయహితార్థంబు । వానిబుద్ధినెగడ బలవదన్య
పక్షపాతబుద్ధిఁ బరఁగుచునుండెడు । నట్టివానినాప్తుఁడనఁగఁదగునె. ౧౫౦

వ. జూదంబన్నది పురాణంబులయందును వినంబడు దీన దోషంబు లేదు [20]సు
హృద్ద్యూతంబున దేవసాయుజ్యంబు వడయుదురు గావున దీనిం బ్రవర్తింపశకుని కా
నతిచ్చి యిందులకు ధర్మరాజు రావింపవలయుననిన ధృతరాష్ట్రుండు పెద్దయుం
బ్రొద్దు చింతించి యెట్టకేనియు నొడంబడి విదురుం బిలుపించి వానికిట్లనియె ౧౫౧

చ. అనుపమ రత్నకాంచనమయాంచిత నీసభ యిది ధర్మనం
దనుఁడనఘుండు దమ్ములును దానును జూడఁగఁ బ్రీతినేగుదెం
చినఁగడు సంతసంబగు విశిష్టజనస్తుతనీవు వోయితో
డ్కొనిచను దెమ్ము భూసురసఖుం బృథ బంధుజనానురంజనా. ౧౫౨

వ. ఇట్టి విచిత్ర సభావేదికాతలంబున నాతండు దుర్యోధనుతోడం బ్రొ
ద్దువోకకు సుహృద్ద్యూతంబు ప్రవర్తించు నదియనిన విని విదురుండు విషణ్ణహృద
యుండై మాయామరోదరంబు దురర్థంబుగాఁ జింతించి దీనినుడిగిన నుభయ ప
క్షంబులకు లగ్గగునని పెక్కుమాటలు వారించి. ౧౫౩

* విదురుఁడు ధర్మరాజుం దోడ్కొని వచ్చుట. *

క. అవిలంఘనీయమీదు । ర్వ్యవసాయం బనుచు సత్యవచనుఁడు ధర్మా
ర్థవిదుండవ్విదుఁడు ధృతరా । ష్ట్రవిధాతృనియోగమునకొడంబడియె మదిన్.

[20] సుహృద్ద్యూతము = మిత్రులాడు జూదము.

క. ఇంద్రప్రస్థపురంబున । [30]కింద్రగురుప్రతిభుఁడరిగి • యింద్రసమానుం
డింద్రయశుననుజసహితున్ । పేంద్రునిధర్మసుతుఁగాంచె • నెంతయుఁబ్రీతిన్.

వ. అతనిచేత నభ్యర్చితుండై కుశలంబడిగి నిజాగమన ప్రయోజనం బె
ఱింగించిన విని విదురునకు ధర్మరాజిట్లనియె. ౧౫౬

సీ. పుత్రవత్సలుఁడువి • చిత్రవీర్యాత్మజుఁ డార్యుండు ధృతరాష్ట్రుఁ • డాదరించి
నిన్నునియోగించె•నన్నుఁదోడ్తెఁనితేర నీవునువచ్చితి• నెమ్మితోడ
లాలితాపూర్వస•భాలోకనంబును నందుజూదంబుకా•ర్యంబె చెపుము
జూదంబుకతమున• భేదంబుగాకుండ నేరమమాలోన•నీనియోగ

ఆ. మనఘమాకలంఘ్య•మైనట్లుధృతరాష్ట్రు।పనువుసేయనీకుఁ • బాడియదియ
యనుచువిధినియుక్తుఁ•డైయప్డువిదురుతో। నేగనిశ్చయించె•నిర్మలుఁడు.

క. అనుజులుమద్రపదాత్మజయును । ననుచరముఖ్యులునుధౌమ్యుఁ•డాదిగవిద్వ
జ్జనులునుదోఁజనుదేరఁగ । నినసన్నిభుఁడేగుదెంచె • నిభపురమునకున్.

వ. అందు దుర్యోధనాది పుత్రశతంబును భీష్మ శకుని సైంధవకర్ణ గౌత
మ ద్రోణాశ్వత్థామ సోమదత్త సమేతుండై యున్న ధృతరాష్ట్రునకు భానుమ
తీప్రభృతి స్నుషాపరివృతయై తారకాపరివృతయైయున్న రోహిణియుంబోలె ను
న్న గాంధారీదేవికిఁ గురువృద్ధజనులకు నతివినయంబున ననుజసహితుండై ధర్మ
తనయుండు మ్రొక్కె. నంతద్రుపదరాజనందనయు గాంధారీదేవికి మ్రొక్కిన
నక్కోమలిం జూచి గాంధారి కోడండ్రెల్లను విస్మితలై యిట్లనిరి. ౧౫౯

తే. అఖిలలావణ్యపుంజంబు•నబ్జభవుఁడు। మెలఁతగాధాత్రఁడనిని• ర్మించెనొక్కొ
కానినాఁడిట్టికాంతి యే • కాంతలందు। నేలలేదని సామర్ష•హృదయలైరి.

వ. ఇట్లు పాండవకౌరవు లతిప్రణయగౌరవంబుననద్దివసంబుగడపిరంతఁ
బ్రభాతంబున. ౧౬౧

ఉ. ఆధృతరాష్ట్రుచేసిన య•నర్ఘ మణిప్రకరానుబంధశో
భాధృతినొప్పుచున్న సభ • పార్థివముఖ్యుఁడు ధర్మజుండు దు
ర్యోధనుఁడర్థిఁజూపఁగ స • హోదరవీరులుఁదానుఁజూచి ల
క్ష్మీధరమూర్తి యెంతయును • మెచ్చెమనంబునఁదద్విభూతికిన్. ౧౬౨

---

[30] ఇంద్రగురుఁడు=బృహస్పతి.

వ. అయ్యపూర్వసభామణికుట్టిమంబు సమీపంబున నందఱు సుఖాసీను
లై యిష్టసంభాషణక్రీడావినోదంబుననున్నంతదుర్యోధనుండుధర్మజునకిట్లనియె.

క. అనఘుసుహృజ్జనార్థితంబిం । పొనరింతము పాండవాగ్ర•యుననగుజూదం
బునకుఁబ్రియుండవుదక్షుండ । వనవింపుమునిన్నుఁబ్రీతి • నక్షజ్ఞులచేన్.

వ. అనినవానికి ధర్మతనయుండిట్లనియె. ౧౬౫

తే. క్షత్రనీతికిఁగ్రమములు•గావుసూవె।నిక్కృతియునుజూదమునుధర్మ•నిత్యులైన
వారికెందువర్జింప • వలయునందుఁ బాపవృత్తంబుజూదంబు•పార్థివులకు.

ఆ. కుటిలమార్గులైన•కుత్సితకితవుల । తోడఁగడఁగిజూద • మాడఁజనదు
హానిఁజేసి యర్థ•ధర్మవివర్జితు । లగుదు రెట్టివారు • జగములోన. ౧౬౬

వ. మఱియు మాయాద్యూతంబున జయించుటమహాపాతకంబనియునుధ
ర్మద్యూతంబున జయించుట ధర్మయుద్ధంబునందుజయించునంతియపుణ్యంబనియు
ను నసితుండైన దేవలుండుచెప్పెననిన నయ్యుధిష్ఠిరునకు శకుని యిట్లనియె.

క. ద్యూతకళాకుశలుండగు । నాతఁడులోకజ్ఞుఁ•డునుమ • హామతియునువి
ఖ్యాతుఁడునురాజనీతివి । నీతుఁడునగుఁదగునె దాని • నిందింపంగన్. ౧౬౯

క. బలహీనులైనవారలు । బలవంతులనోడుచునపుడు • బహువిధమాయా
ఫలములఁ జేయుటయెంచను ।గలయదియాజయముకాదె•కర్తవ్యమిలన్.౧౭౦

వ. జూదంబున నీవోడుదేని నుడుగుమనిన నాతనికి ధర్మరాజిట్లనియె.

క. బలవంతముజూదమునకుఁ । బిలువంబడిమగుడనగునె • పెద్దలకనితా
నలసుఁడుధృతరాష్ట్రజుతో । నలయకధర్మజుఁడుజూద • మాడంగడంగెన్.

* ధర్మరాజు శకునితో జూదమాడుట. *

వ. ఇట్లు జూదంబునకయ్యెడు దోసంబెఱింగియు [31]దైవానుశాసనంబున
ధర్మజుండు దానికభిముఖుండై చందన కర్పూర కస్తూరీపరిషిక్తంబైన ద్యూత
రంగంబునందు ముందర గంధ పుష్పార్చితంబులైన యక్షమతాక్షంబు లమర్చి
కొనియున్న సౌబల వివింశతి చిత్రసేన వికర్ణులంజూచి వీరిలోనెవ్వరు నాతో
జూదంబాడెడువారనిన నాతనికి దుర్యోధనుండిట్లనియె. ౧౭౩

[31] దైవానుశాసనము=దైవాజ్ఞ.

తే. అనఘమామామశకుని • నాకయికడంగి|జూదమాడెడినీతోడఁ • గాదునాక
యీతఁడొడ్డినధనరాసు • లెవ్వియైనఁ|బోడిగానీకునీఁగల • వాఁడనేను. ౧౭౪

వ. అనితనచేతి యనర్ఘరత్నకటకంబొడ్డిననన్యులకయియన్యులుజూదంబా డుట యెంతయు విషమం బనుచు ధర్మతనయుండు సాగరావర్తసంభవంబులైన పరార్థ్య మణిహారంబు లొడ్డెనిట్లు సుహృద్ద్యూతంబు ప్రవర్తిల్లుచుండ నచ్చోటికి వచ్చి భీష్మధృతరాష్ట్ర విదురకృప ద్రోణాశ్వత్థామలు విచిత్రోచ్ఛ్వాస నస్థులయి దానిజూచుచుం బ్రహృష్ట హృదయులయి యుండిరంత. ౧౭౫

అభిమతార్థముల్దాల్చిమా • యావిముండు|సుబలరాజాత్మజుఁడు ధర్మ • సుతునిజయించె
నోడుమనెనీకునని వెండి • యునుగడంగి|శకునితోఁ జూదమాడెనా • శశికులుండు.

వ. ఇట్లు యుధిష్ఠిరుండు బద్ధమత్సరుండై పెరిగియొడ్డుచు నిష్క సహస్ర భరితానేకాయుత కుండ మండితంబులయిన సువర్ణభాండాగారంబులును వజ్ర వైడూర్య మరకత మౌక్తిక ప్రవాళపద్మరాగ వివిధశుద్ధ విపుల రత్నపరి పూర్ణం బులయిన రత్నభాండాగారంబులుం బ్రత్యేకంబ ద్రోణకాంచన సమంచి తం బులైన చతుశ్శత నిధులును మణికింకిణీ మాలాలంకృతంబులయిన యసంఖ్యాత జాత రూపహయ యూథంబులుం గనక కక్ష్యాకుథ సనాథంబులైన మదాంధ గంధ సింధుర సందోహంబులుం బరార్ధ్యరత్న భూషణభూషితంబులైన యోషి త్సహస్రంబులును నానావిధభోజన పాత్రహస్తలైన శతసహస్ర పరిచారికలను నర్జునునకుఁ జిత్రరథుండిచ్చిన పనూరుగంధర్వ హయంబులఁదొట్టి దుగ్ధపాన శా లితండుల ఖాదనంబులం బెలుగుచున్న జాత్యశ్వానేకాయుతంబులు నజావిగో మహిష [32]రాసభ నివహంబులు నొక్కొక్క యొడ్డునన యొడ్డి యోటువడినం జూచి విదురుండు ధృతరాష్ట్రునకు రహస్యంబున నిట్లనియె. ౧౭౬

క. ఇలుఁడీ దుర్యోధనుఁడె|గ్గులతోడ నెయ్యుద్ధ్ర విల్లె • గోమాయురుతం
బులు సెల్లఁగె దుర్నిమిత్తం|బులు పెక్కులుపుట్టెవీని • పుట్టినవేళన్. ౧౭౭

వ. తొల్లి యెన్నండును బాపంబుఁబొరయని మహాభిష భీమసేన ప్రదీప శంతనుల కులంబు దుర్యోధనుకారణంబునం బాపభూయిష్ఠంబుగా నున్నయది యొక్క నికారణంబునఁ గులంబున కెగ్గు నేని వానిదూషించి కులంబు రక్షించు

[32] రాసభము = గాడిదె.

ట ధర్మంబని శుక్రుండు చెప్పెఁ గుల రక్షణంబునకై కాదె యాదవ వృష్ణివీరులుకృ
ష్ణునిరోగించి కులదూషకుండయిన కంసుని వధియించిరి గావున. ౧౬౯

మత్తకోకిల. వాసవాత్మజుఁ బంపుమిప్పుడ • వాఁడుధర్మవిదుండునీ
శాసనంబున నిగ్రహించుమి • చారదూరు సుయోధను
న్భాసతీశ్వర దీనసీకుల • మున్మహీప్రజయున్నత
గ్రాసవృత్తిసుఖంబుఁ బొందఁగ • దానవిగ్రహమేటికిన్. ౧౭౦

ఉ. ఇమ్మనుజాధము న్గుణవి • హీనుబహిష్కృతుఁ జేసిధర్మమా
ర్గమ్మునగౌరవాన్వయముఁ • గావుముపాండుతనూజులం బ్రతా
పమ్మెసఁగంగ నేలుమిది • పథ్యముసుమ్మొక నక్కనిచ్చిసిం
హమ్ములఁదెచ్చికోలరుదె • యన్యులె వారలు కౌరవేశ్వరా. ౧౭౧

మధ్యాక్కర. అంగారములు గొను వేడ్కఁ బుష్పఫ • లావళీలలిత
తుంగద్రుమప్రకరంబుఁ గగుణావి • గూర్చుఁద్రైకాల్చు
నంగార కారుఁబోలంగ సమకట్టి • యర్థలోభంబు
నంగుగుకుల హానికరుఁడు ధారుణీ • నాథనీ సుతుఁడు ౧౭౨

ఆ. అధికదర్పయుక్త • మయినట్టి[33]బలివర్ద । నంబుతోవిదార • ణంబుసేయఁ
గాల్పద్రవ్వునట్లు • కపుబలాఢ్యులతోడ । నేచిపీఁడు విగ్ర • హింపఁదొడఁగె.

వ. ఇంకనయిన నుపేక్షింపక యీదుష్టద్యూతంబు వారింపుమనినఁ బుత్ర
స్నేహంబున నిగ్రహియుం జేయునది నేరక ధృతరాష్ట్రుండు మిన్నకుండెనంత దు
ర్యోధనునకు విదురుం డిట్లనియె. ౧౭౪

క. న్యాయంబు విడిచి సౌబలు । మాయాద్యూతమునఁబాప • మతివయిభగతా
మ్నాయులగు పాండవేయుల। శ్రీయిమ్మెయిఁగొనినఁనిన్నుఁ•జీయ్యన రెయొరుల్.

క. ధృతిమంతుల భుజవిక్రమ। జితశత్రులఁబాండవేయ • సింహులనుమదో •
ద్ధతిమయిఁ బరాజితులఁజే। సితివారలకిట్లునికృతి • సేయుటలగ్నే. ౧౭౬

వ. అనిన విని విదురునకు దుర్యోధనుండిట్లనియె. ౧౭౭

సీ. పరుల గుణంబులే • పలుమాఱుకీర్తింతు పక్షంబెపలుకుదు • పాండవులకు
ధార్తరాష్ట్రులసంత • తంబునిందింతువు కుడిచినచోటికీ • గూర్పవెవుడు

[33]బలివర్దనము=వృషభము.

నుత్సంగతలమున నుగ్రవిషోరగం బున్నట్లు నీవుమా • యొద్దనునికి
పరులసంపదసుఖో పాయబలంబునఁ గొనుటభూపతులకు గుణముకాదె

ఆ. అడుగకున్నకర్జ మదియిష్టుఁడయిచెప్పు।నతని కాఁడఁదగిన యదియనిన్ను
నిట్టునట్టుననఁగ నేలనీయిమ్ములఁ నుండుబుద్ధిచెప్ప కుండుమాకు. ౧౮౮

వ. అనిన విదురుండిట్లనియె. ౧౮౯

క. చెడఁగఁబుపువారుచెడుగులు । కడుకొనినీయట్టివారి కర్జంబులుచె
ప్పెడువారుగాకనీకు । న్నడపక మాయట్టివారి • మాటలుగొఱయే. ౧౯౦

తే. ప్రియముపలికెడువారిన పెద్దమెత్తు।రప్రియంబునుపథ్యంబు నైనపలుకు
తగిలివిననొల్లరటుగాన దానిఁ బ్రీతిఁ।బలుకరెవ్వరునుత్తము ప్రభులకైన. ౧౯౧

తే. మొదల నప్రియమయ్యునుఁ • దుదిఁ గరంబు
పథ్యమగుపల్కు ప్రియులందు • బలిమినైన
బలుకవలయు మోమోడక • యొలసియట్టి
వాఁడుతగుమిత్త్రుఁడగును భూ • వల్లభునకు. ౧౯౨

వ. ఏను సపుత్త్రకుండైన విచిత్రవీర్యాత్మజు కార్యమ్మునకు సహాయుం
డనై నెగడుదు నట్టినన్ననృథాబుద్ధినొల్లక పలికితివి పాండవులతోడ విగ్రహంబు
లగ్గుగాదని చెప్పి విదురుండు విగతవచనుండయ్యె. అంతశకుని ధర్మనందనున కిట్ల
నియె. ౧౯౩

ఉ. ఎల్లధనంబునోటువడి • తింమకు లేశ్వర యింకనొడ్డఁగా
[35] మొల్లము నాకుఁజూపుమని • ముందటసారెలువ్రోదియాడఁగా
నొల్లకయున్నసౌబలున • కున్నతచిత్తుఁడుధారణీతలం
బెల్లనునొడ్డియోటువడి • యెన్బలవద్వ్యసనాక్షభూతుఁడై. ౧౯౪

వ. ఇట్లు దేవబ్రాహ్మణవృత్తులుదక్క నఖిలమహీతలంబును బ్రాహ్మణు
లు దక్క సర్వప్రకృతిజనులను రాజపుత్త్రుల నొక్కొక్క యొడ్డున నొడ్డి యోటు
వడి వెండియు. ౧౯౫

సీ. తమ్ములనత్యంత ధర్మసమేతుల నాయతబాహుల • నాజిజయుల
నాదిత్యతేజుల నాదిభూపాలక చరితులనభిమాన • సత్యరతుల

---

[35] మొల్లము = ధనము.

సహదేవనకులవా • సవసుతభీముల క్రమమున నలువురఁ • గౌరవేంద్రుఁ
డొక్కొక్కఁ డొడ్డుచు నొడ్డితన్నును నొడ్డి యుక్కివంబున నప్పు • డోటువడిన

ఆ. నతనిఁ జూచి శకుని • యని యెవ్వి కల్లల నొడ్డి తఖపనీకు • నొండుధనము
కలదు మఱి తెల్లు • కమలాక్షి పాంచాలకన్యధనము నీకుఁ • గాదె యనిన, ౧౯౭

చ. అలయక వెండియుం గడఁగి • యక్షరతుండయి ద్రౌపదిన్ మహో
త్పలదళచారునేత్రఁ గుల • భామఁ బణంబుగఁ జేసి యొడ్డి సౌ
బలఖలు చేత నోటువడెఁ • బాండుసుతుండు డిగె ధనంబు[36]ల
గ్గలముగ నొడ్డలేమిగత • గర్వమునం గడు దీనవక్త్రుఁడై. ౧౯౮

సీ. ఆతనిఁ జూచి ద్రోణాచార్యకృపభీష్ము లవిరళస్వేదాంగు • లగుచు వృద్ధ
జనులును దాఁగుని • శ్మశ్రునిరంతర ముఖులైరి విదురుండు • మొగము వాయ
నిడితల వాంచి త • న్నెఱుఁగక మనఃఖతుఁ డయియుండె దక్కిన • యాసదస్యు
లందఱు ప్రబలబా • ష్పాంబుధారాకులి తాక్షులై రశ్రువ్యచ్ఛ • మయి పయోధి

ఆ. పటురవాభమయిన • ధార్తరాష్ట్రభ మెసఁగె మకరాసనుండు గర్ణ • సైంధవులును
నధికహర్ష వికసి • తాస్యంబు లొప్పనొండొరులఁ జూచి నగుచు • నుండి రపుడు.

వ. ధృతరాష్ట్రుండును నిది యేమి సభాక్షోభం బయ్యె నెవ్వ రెవ్వ రెట్టివ
స్తువు లొడ్డి యోటువడిరని విదురు నడుగుచున్నయెడ దుర్యోధనుండు పాండవు
లం దనకు దాసులుంగా నోడినవారైరి గర్వంబునం జెలఁగి. ౧౯౯

క. వరవుళ్ళఁ గలసి తనయులు । పఱువడిఁ మడువంగఁ గృష్ణఁ • బనుచువ గన్నా
సురరాజ్యవిభవ మొప్పువి । దురుఁ జెచ్చెరఁ బంచె దానిఁ • దోడ్తోఁ దేరన్.

క. దానిసహింపక విదురుం । డానరపతికిట్టు లనియె • నజ్ఞానులనీ
తో నెన్నలే రొరులిట్లుమ । హానిష్ఠురవృత్తిఁ బనుప • నగునే నన్నన్. ౨౦౧

క. మదమలినమనస్కుండయి । తుది లేక వినయము సేయు • దుర్జనునకు సం
పద పెద్దయయ్యు నాతని । మొదలిటి సంచయము తోన • మూలంబు చెడున్.

క. అవనీతల సామ్రాజ్యో । త్సవమునకును యోగ్యమైన • సతి ద్రౌపది పాం
డవధర్మపత్ని నీచే । నవమానముఁ బొందనింత • యనపాత్రయయే. ౨౦౩

తే. ఏలయాశీవిషంబుల • నెఱిఁగి యెఱిఁగి మూర్ఖ వైయలిగించెదు • మొనసి యొరుల
ధనము నిక్కృతిమైఁ గొనుటిది • ధర్మునకు సె । శకుని మతమునఁ బాపంబు • సన్నె చేయ

---

౩౬ అగ్గలము=అధికము.

వ. జూదంబున నెగ్గుపుట్టు దీననయ్యెడు ఫలంబు వేణుఫలంబునుంబోలె సహామూలవినాశంబునకుంగారణంబగుననిన దుర్యోధనుండువిదురుందూల[37]నొదరి ప్రాతికామి యనువానింబిలచి యీవిదురుండెప్పుడునన్నిష్టంబ కాని పలుకండు పాండవులకువెఱచు నీవువోయి ద్రౌపదిందోడ్కొని రమ్మని పంచిన. ౨౦౫

* ప్రాతికామి ద్రౌపదిని సభకుఁదోడ్కొని తెచ్చుట. *

ఆ. అవనినాథుచేత నాజ్ఞాపితుండయి। సూతనందనుండు ప్రాతికామి
పాండవాగ్రమహిషి పాలికేఁజని భక్తి। వినతుఁడగుచు నిట్టు లనియె సతికి. ౨౦౬

తరువోజ. ధనసంపదలనిజ ధరణీజరాజ్యంబుఁ దనయులందమ్ములఁ దన్నును నిన్నుఁ
దనరజూదంబాడి ధార్తరాష్ట్రులకు ధర్మతనూజుండు దానోటువడియె
వనజాక్షి కౌరవ వరునిపంపునను వడి వోడుఁగొనిపోవ వచ్చితి నిపుడ
చనుదెమ్ము కౌరవేశ్వరుకడకనిన జలజాయతాక్షి పాంచాలియిట్లనియె

ఆ. ఏయుగంబులందు నెట్టిమహీక్షితుండు। భార్యనొడ్డియోటువడినభర్త
గలఁడెయిదివినంగఁ గడునపూర్వంబయ్యె। నిట్లు సేయునొక్కొ యిందుకులుఁడు.

తే. మున్ననన్నోటువడిపటి తన్నునోటు। పడియెనో తన్నుమున్నోటుపడివిభుండు
ద్రన్ననన్నోటుపడియెనో యన్ననాకు। నెఱుఁగఁజెప్పుముచనివిని నెఱుఁగుదేని.

వ. ఎఱుంగవేని యక్కితవు నడిగివచ్చి నన్నుందోడ్కొనిపోవ నగుంబొమ్మ నినఁ బ్రాతికామి క్రమ్మఱివచ్చి పాంచాలిపలుకులు ధర్మనందనునకుం జెప్పినసు రోదరపరాజయదుఃఖితచేతస్కుండగుటంజేసి యతండువానికిని ప్రతివచనుండై న నపుడు ప్రాతికామికి దుర్యోధనుండిట్లనియె. ౨౧౦

క. సంబద్ధమైనయర్థం। బిందఱసన్నిధిన తెలియ నింవమెఱుంగుఁగా
సుందరిపాంచాలేంద్రసు। తందోడ్కొనిరమ్ము పొమ్ము తడయకయనినన్.

వ. వాఁడును ద్రౌపదిపాలికింబోయి దేవీ నీయడిగిన యర్థంబు నిర్ణయించు వారై సభ్యులు నిన్నుఁ రాఁబంచిరి రమ్మనిన దుర్యోధను దుర్వ్యవసాయంబునకు ధర్మరాజు సమ్మతంబునకు వెఱచి యక్కోమలి ప్రాతికామి పిఱుందన యేకవస్త్రయు నధోముఖియు నవిరళగళిత నయనజలబిందుసందోహ నిష్యంద

37 ఒదరు=నిందించు.

మాన పీనస్తన పరిధానాంతయునగుచు సభకుం జనుదెంచి కురువృద్ధసమీపంబున నున్నంత ద్రౌపదింజూడనోపక లజ్జితులై దుఃఖాకులిత మనస్కులై తలలు వాంచియున్న పాండవుల వైలక్ష్యంబుపలక్షించి సంతోషించిదుర్యోధనుండుదుశ్శాసనుంబిల్చి ప్రాతిగామి వృకోదరునకు వెఱచు నీవుపోయి ద్రౌపదిం దోడుకొని రమ్మని పంచిన. ౨౧౨

ఆ. నిర్దయాత్ముఁ బాప • నిరతు దుశ్శాసనుఁ। బనుచు టెఱిఁగి కృష్ణ • పంకజాక్షి
కడుభయంబునొంది • గాంధారి యొద్దకు। నరిగె నడికినడికి • యతిరయమున. ౨౧౩

చ, తడయక కౌరవాధముఁడు • దానిపిఱుందనెపాఱియింక నె
క్కడకరుగంగఁబోలుఁబలు • కంజన దేమియు సౌబలుండు ని
న్నోడిచెదురోదరంబునఁగు • రూత్తమునర్థమువైతి నిన్ను నుం
బుడమినిఁదమ్ముఁగోల్పడిరి • పార్థిభవత్పతులైన పాండవుల్. ౨౧౪

వ. అనుచు డాయవచ్చిన నేను రజస్వలను నేకవస్త్రనై యున్నదానము ట్టకుండుము మఱి గురుబంధుజనాధిష్ఠితంబైన సభకు నెట్లురానేర్తుననిన నీవేక వస్త్రవై లేమి విగతవస్త్రవై లేమి నిన్నెట్లునుందోడ్కొనిపోదుమనని బలాత్కారంబున. ౨౧౫

ఉ. ఆవనజాననం గురుకు • [38]లాపశదుండు గడంగి రాజసూ
యావభృథంబునందు వసు • ధామరమంత్ర పవిత్ర వారిధా
రావళిఁ జేసి పావనము • లైన శిరోజములం గ్రహించి పా
పావహుఁడీడ్చి తెచ్చె సభ • కండఱు విస్మయమందిచూడఁగన్. ౨౧౬

వ. వాతావధూతంబైన పతాకయుంబోలె దుశ్శాసనాపకృష్టయై ద్రౌపది వికీర్ణవేణియు వివర్ణ వదనయునై కర్ణ దుర్యోధన శకుని సైంధవాదిదుష్టభూయిష్టంబైన సభకువచ్చి కోపలజ్జాపరవశయై యిట్లనియె. ౨౧౭

చ. అనుపమదైవయోగహతుఁ • డయ్యునవశ్యుఁడు ధర్మసంపదం
[illegible] ధర్మజుఁడు • ధర్మపథంబది యేలతప్పదో
కనుఁడు గురువృద్ధులార భృశ • కోపనుఁడీతఁడు నన్ను నేలమ
ర్దనుఁడిటకీడ్చి తెచ్చెనవి • చారపరుండయి దుర్మదంబునన్. ౨౧౮

38 అపశదుఁడు=నీచుఁడు.

చ. ఇదియుచితంబుగాదనక • యిక్కురుముఖ్యుఁడు చూచుచుండ ధ
ర్మసుఁడయివీఁడునన్నువవ • మానితఁజేసెడి సర్వధర్మసం
విమలననున్న యీభరత • వీరులవంశము నేఁడధర్మసం
పదనతినింద్యమయ్యెనని • భామిని కృష్ణఁదలంచెభీతయై. ౨౧౯

వ. ఇట్లు జగత్త్రియ భుజవీర్యసనాథులైన నాథులు గలిగియు ననాథయుంబోలెఁ బాంచాలరాజపుత్రి భయార్తయై యార్తజనశరణ్యుండైనజగన్నాథు జనార్దనుందలఁచుచుఁ గపటద్యూత మహోన్మత్తుండైన ధర్మపుత్రు నిమిత్తంబున నున్నతంబైన పాండవపరాజయంబను ననలంబుఁ దనరూక్షకటాక్ష నిరీక్షణంబులం బ్రవర్తింపుచున్న దానిఁజూచి దుఃఖితుండై భీమసేనుండు ధర్మరాజున కిట్లనియె. ౨౨౦

క. ధనకనకరత్నవరవా । హనధరణీరాజ్యమునుమ • హాయుధములుమ
మ్మునునోటుపడుటయుచితమ । యినసన్నిభయిన్నిటికిన • ధీశుఁడ వగుటఁగా.

క. ద్రుపదతనూజంబణముగఁ । గపటద్యూతముననొడ్డఁ • గాఁదగునెజనా
ధిపయీదుష్టద్యూతము । నెపమున [39]పరిభూతయయ్యె • నిష్కరుణులచేఁగా.

వ. శకుని కైతవంబెఱింగియుం బాపద్యూతంబునందుఁ బ్రవర్తిల్లి యధర్మప్రవృత్తుండవైతి కావున భవద్బాహుదాహంబుసేయవలయునని కోపించి పలికినం బవనతనయునకు నర్జునుండిట్లనియె. ౨౨౩

సీ. ధర్మతనూజుండు•ధర్మువుఁదప్పనధరణీతలంబెల్లఁ •దల్లడిల్లుఁ
దగిలిసుహృద్ద్యూత • ధర్మయుద్ధంబులఁ బరులచేఁబిలువంగఁ • బడివిభుండు
కడఁగకవిముఖుండు • గాఁజనదనిబుధ ప్రోక్తధర్మంబులో • కంబునందు
నిలిపెఁదానిదిపతి • నేరమియేదైవ వైపరీత్యంబైన • వగవనగునె

ఆ. కుటిలధర్మపరులఁ•గోపించిధీరులు।తిక్రమింతురే త • దీయసత్య
ధర్మగౌరవంబు•ధార్మికులగుచున్న।పరులచేతఁజెఱుపఁ•బడియెనిట్లు. ౨౨౪

వ. అనుచు దుఃఖితులగుచున్న పాండవులనుదుశ్శాసనాపకృష్టయై సభాంతరంబుననున్న ద్రౌపదిఁజూచి వికర్ణుండన్యాయశ్రవణ వికర్ణులైయున్న సభ్యులకిట్లనియె. ౨౨౫

39 పరిభూత—అవమానింపఁబడినది.

క. సమధిగతవృత్తులగుబు । ద్ధిమంతులకునిపుడు ద్రౌప • దీప్రశ్నవిచా
రముచేయవలయునవిచా । రమునఁబ్రవర్తిల్లఁదగునె• రక్షోహితువరుల్. ౨౨౬

వ. కురువృద్ధులైన భీష్మధృతరాష్ట్రులును ద్రోణకృపాచార్యులునుం బలుకరైరి యీయున్న సభాసదులెల్లఁ గామక్రోధంబులు దక్కి విచారించి చెప్పుఁడనిన నందఱుఁబలుకకున్న నేనింత ధర్మనిర్ణయంబుఁజేసెద నెల్లవారు వినుండని యిట్లనియె. జూదంబును వేఁటయుఁ బానంబును బహుభక్షణాసక్తియునను నాలుగు దుర్వ్యసనంబులందగిలిన పురుషుండు ధర్మువుం దప్పి వర్తిల్లు నట్టివాని కృత్యంబులు చేకొనందగవు. కితవాహూతుండై వ్యసనవర్తియైన పాండవాగ్రజుండు పాండవులకందఱకు సాధారణధనంబైన పాంచాలింబణంబుఁజేసెం గావున ద్రౌపది యధర్మవిజిత యేకోనవాసినేకవస్త్ర నిటం దోడ్కొని తెచ్చుట యన్యాయంబనిన వికర్ణుపలుకుల కొడంబడక కర్ణుండు వానికిట్లనియె. ౨౨౭

ఆ. ఎల్లవారు నెఱుఁగ • నొల్లని ధర్మువు । బేలసిఁ జెప్ప • నేల వలసెఁ
జెలుత వానికింత • గలువఁ బుఁబలుకులు । సన్నివృద్ధజనము • లున్నచోట.

వ. నీవు ద్రౌపది యధర్మవిజిత యనిపలికితి సభాసదులెల్ల నెఱుంగ ధర్మజుండు తనసర్వమ్మునొడ్డి యోటువడినప్పుడిది దానికి వెలి గాదు గావున ధర్మవిజితయ యట్లుగాని నాఁడీపాండవులిందఱును విజితగా నేలయొడంబడుదురు మఱియేకవస్త్రయైయున్నదీని సభకుం దోడ్కొని వచ్చుట యధర్మంబంటవేని భార్యకు నైవాధిష్ఠితుండైన భర్త యొక్కరుండ యిది యనేకభర్తృక గావున బంధకి యనంబడు నిట్టిదాని విగతవస్త్రం జేసి తెచ్చిన ధర్మవిరోధంబు లేదని కర్ణుండు వికర్ణువచనంబులకుం బ్రత్యాఖ్యానంబు చేసినవిని దుర్యోధనుండు దుశ్శాసనుం బిలిచి యిప్పాండవులయు ద్రౌపదియు వస్త్రంబు లపహరింపుమనిన దాని నెఱింగి. ౨౨౯

క. కితవవ్యవసాయపరా । జితులగుటం జేసి బలిమి • చెడిపాండుసుతుల్
ధృతిఁదమపైపుట్టములా । యతకీర్తులు మున్న పెట్టి • యాసభనున్నన్. ౨౩౦

* దుశ్శాసనుండు ద్రౌపదికట్టిన పుట్టంబొలుచుట. *

సీ. ఇది సేయఁగాదని • మదివిచారింపక [40]సద్గర్హితుండు దు • శ్శాసనుండు
నెట్టన ద్రౌపది • గట్టినపుట్టంబు సభలోననొల్చె నా • శంకలేక

40 సద్గర్హితుండు = పెద్దలచేనిందింపఁబడినవాఁడు.

యుడుగక యొలువంగఁ • బడియు మున్న పనీతమైనయవ్వస్త్రంబు • నట్టివలువ
లలితాంగి జఘనమం • డలమునఁ బాయక యొప్పుచున్నన • య్యావిదఁ జూచి

ఆ. సభ్యులెల్లనుదిత • సమ్మదులై రిదు। శ్శాసనుండు వస్త్ర • చయము పర్వ
తోపమానమైన • వొలువంగనోపక । యుడిగె లజ్జనొంది • యుక్కుదక్కి.

వ. అట్టియవసరంబున భీమసేనుండు ద్రుపదరాజపుత్త్రికి దుశ్శాసనుండు చేసిన యవమానంబు చూచి కోపరక్తనయనుండగుచు నంతకాకారంబున దంతసందష్ట దారుణముఖుండై యెల్లవారును విన నిట్లనియె. ౨౩౨

ఉ. కురువృద్ధుల్ గురువృద్ధబాంధవు లనే • కుల్ చూచుచుండ న్మదో
ద్ధతుఁడై ద్రౌపది నిట్లు చేసినఖలుం • దుశ్శాసనున్ లోకభీ
కరసీలన్ వధియించి తద్విపుల వ • క్షశ్శైలరక్తౌఘ ని
ర్ఝరమ ర్వీపతి సూచుచుండ నని[41]నా • స్వాదింతును గ్రీక్కృతిన్. ౨౩౩

వ. ఇట్లు సేయనైతి నేని పితృపితామహుల గతికిం దప్పినవాఁడ నగుదు ననిన నతని యతిమానుషంబైన మహావ్యవసాయంబున కద్భుతంబంది దిక్కులు చూడక ధిక్ఛబ్దముఖరిత ముఖులగుచు సపుత్త్రకుండైన ధృతరాష్ట్రు నిందించుచు ద్రుపదరాజపుత్త్రివాక్యంబులు విచారింపక వృద్ధరాజులు పేక్షించిరనుచుండ, రంత నుద్గత బాష్పనయనుండై విదురుం డెల్లవారిని విచారించి యిట్లనియె. ౨౩౪

క. సుమతులు పాంచాలీప్ర । శ్నము నర్థము సేర్పడ న్వి • చారింపుఁడు పా
పము వొందు ధర్మసందే । హము దీర్పని వాఁడు సభ్యు • లగు సజ్జనులన్. ౨౩౫

మత్తకోకిల. ఈ వికర్ణుఁడు బాలుఁడయ్యును • నేర్పరించి యథావిధిన్
దేవమంత్రియుఁ బోలె ధర్మువుఁ • దెల్పె నీతని బుద్ధి మీ
రేవగింపక చేకొనుండిది • యిట్టు లెందును ధర్మస
ద్భావ మొక్కని కేర్పరింపఁగ • బ్రహ్మకైనను బోలునే. ౨౩౬

ఆ. సభకు వచ్చి ధర్మ • సందేహ మడిగిన। వెలిఁగి తీర్పకుండి • రేని సభ్యు
లనృతదోషఫలము • నందఁగ్ర మొందుదు। రదిరి ధర్మవేదు • లయిన మునులు.

ఆ. ధర్మ మెఱిఁగి దానిఁ • దా నొందు గా లాభ। లోభపక్షపాత • లోలబుద్ధి
సభల నెవ్వఁ డేని • సభ్యుఁడై పలుకు వాఁ। డనృతదోషఫలము • ననుభవించు,

---

41 ఆస్వాదించు=చవిచూచు.

వ. ఈయర్థంబితిహాసంబులందువినంబడుఁ దొల్లి ప్రహ్లాదుకొడుకువిరోచ
నుండును నంగిరసుండను విప్రుకొడుకు సుధన్వుండును నొక్కకన్యం బరిగ్రహిం
చు నిమిత్తంబున నెల్లసుగుణంబుల మేము మేము పెద్దలమని యిద్దఱుం దమ త
మ ప్రాణంబులొడ్డుగానొడ్డి వివాదంబు సేసి ప్రహ్లాదుపాలికింజనిరందు సుధ
న్వుండు ప్రహ్లాదునకిట్లనియె. ౨౩౯

తే. నీవుధర్మవిదుండవు మావివాద । మెఱిఁగితీర్పుగుణశ్రేష్ఠుఁ డితఁడొ నేనొ
చెప్పుమన్యథాబుద్ధివై చెప్పితేని । [42]మఘవుకులిశంబువ్రచ్చునీమస్తకంబు.

వ. అనినం బ్రహ్లాదుండు భయంపడి కశ్యపుకడకుంబోయి విరోచన సుధ
న్వుల వివాద నిర్ణయంబునుం బ్రాణంబు పణంబుచేసి యడిగిన విధంబునుం
జెప్పిన విని కశ్యపుండిట్లనియె. ౨౪౧

తే. సాక్షియనుధర్మదర్శియు సాక్ష్యవిధులు । దప్పఁజెప్పిరయేనిన ధర్మవృత్తి
వరుణపాశసహస్రంబు వానిఁగట్టి । పాయునొక్కొక్కఁ డేఁటేట నాయతముగ.

వ. కావున ధర్మ విరుద్ధంబై సభకువచ్చినదానిం దీర్పని సభ్యులు ధర్మవి
రుద్ధులగుదురు కామక్రోధంబులు విడచి యధర్మంబునాపనివాఁడధర్మంబునందొ
క్క పాదంబుసభ్యుల నొక్క పాదంబుభూపతిని నర్ధంబు కర్తనుం బొందుఁగా
వున ధర్మంబుతప్పక చెప్పవలయుననినం బ్రహ్లాదుండు ధర్ము వు విచారించి తన కొ
డుకు కంటె గుణశ్రేష్ఠుఁడుగా సుధన్వుం జెప్పినం బుత్రస్నేహంబువిడచి ధర్ము
వుందప్పక చెప్పితని ప్రహ్లాదుం బ్రశంసించి విరోచనునకుం బ్రాణంబొసంగి సు
ధన్వుం డరిగెం గావున మీరును ద్రుపదరాజపుత్రియడిగిన ధర్మప్రశ్నంబునందు
ధర్మంబు చెప్పుండని విదురుండు పలికిన దుర్యోధను భయంబున సభ్యులెవ్వరుం
బలుకకుండిరి. ద్రౌపదియు నట్లు సకలక్షత్రియ సమక్షంబునం దుశ్శాసనుచేతం
బరిభవింపఁబడి మహాదుఃఖితయై. ౨౪౩

సీ. ఆవిధంబుననట్టు లాస్వయంవరమునం దఖిలభూపతులచే నట్లుచూడఁ
బడిపాండవులధర్మ పత్నినై గోవిందు చెలియలనై వీరి చేతనిట్లు
పరిభూతనగుచుస । భామధ్యమునమహీ పతులచేఁజూడంగఁ బడితినింత
పడుదునెయిట్లు నా పలుకుల కెవ్వరుఁ బ్రతివచనము నేల పలుకరైరి

[42] మఘవుండు=ఇంద్రుఁడు.

ఆ. ధన్యులార యేను • దాసి నే నీరికి । నెఱుఁగ జెప్పి పనుపుఁ • డెల్లవార
లనుచు వనరుచున్న • నాపగాసుతుఁడు శాం।తనవుఁ డిట్టులనియెఁ • దానిఁ జూచి.

వ. అవ్వా నీ ప్రశ్నంబునకు నుత్తరంబు యుధిష్ఠిరుండు చెప్పవలయుఁ గావి నాఁడు ధర్మసూక్ష్మత యెవ్వరికి నెఱుంగ గహనంబు దీని ఫలం బికుఁ-రుకుల పాంసను లనుభవింతురని పలుకుచున్న యవసరంబున నకోఁ-మలింజూచి నగుచు,

తే. తరుణి యేపురకం టెనొ • కఁ-రుఁ డుభర్త।యగుటలగ్గు జూదంబునం • దాలినోటు
పడని వాఁడు గాదగు భర్త • బడయు మింక।ననుచు రాధేయుఁ డుల్లసి • మాడె నంత.

ఉ. అమ్ముదితన్వి భీతహరి • ణాక్షిఁ గలాపవిభాసి కేశభా
రమ్మున నొప్పఁ దానిఁ దన • రమ్యపృథూరుతలంబు నెకఁ-ఁ గా
రమ్మసి సన్నఁ జేసె ధృత • రాష్ట్రసుతాగ్రజుఁ డప్డు దానిదూ
రమ్మునఁ జూచి కౌరవకు • రంగమృగేంద్రుఁడు భీముఁ డల్కఁ-తోఁ-. ౨౪౭

క. లయసమయ దండధరుని । ర్దయుఁడై ధరణీశు లెల్లఁ • దనపలుకులు వి
స్మయసంభ్రమ భయసంభృతు । లయి వినుచుండంగ నిట్టు • లని యె న్సభలోఁ-.

ఉ. దారుణ రాజ్యసంపద మ • దంబునఁ గోమలిఁ గృష్ణఁ జూచి రం
భోరు నిజోరు దేశమున • కోరఁ గఁ బిల్చిన యిద్దురాత్ము మ
ద్వ్యాగ మదీయబాహుపరి • వర్తిత చండగదాభిఘాత భ
గ్నోరుతరోరుఁ జేయుదు సు • యోధను నుగ్ర రణాంతరంబునన్. ౨౪౯

వ. అని సర్వజన భయానక క్రోధావేశ వివశుండై యాయుధంబు లున్నవలను గనుంగొనుచు నగ్రజు మొగంబు సూచుచున్న భీమసేను రౌద్రాకారంబు సూచి భీష్మద్రోణవిదురులిది కోపమున కవసరంబు గాదని యాతనిం బ్రశాంత చిత్తుం జేసిరంత. ౨౫౦

క. ధృతరాష్ట్రు నగ్నిహోత్రా।యతనంబున నఱచె వఱళు • లగ్నులు శాంత
మ్యైతు లయ్యెఁ గౌరవస్త్రీ । తతిహృదయము లధిక శోక • తప్తము లయ్యెన్. ౨౫౧

క. కూ్రరాత్మకులును దుష్ట । ప్రారంభులు నైన ధార్త • రాష్ట్రుల శయ్యా
గారముల నెగసె నెంతయు । ఘోరంబుగఁ గాకఘూక • ఘూత్కారంబుల్.

క. అట్టిమహోత్పాతంబులు । పుట్టినఁ గృపవిదుర [43]కలశ • భూశాంతనవుల్
నెట్టన ధృతరాష్ట్రునిలకుఁ । బుట్టెనరిష్టమనిరిష్ట • ముగఁ దమలోనన్. ౨౫౩

[43]కలశభూ=ద్రోణుఁడు.

వ. అంతనంతయు నెఱింగి గాంధారి విదురుం దోడ్కొని ధృతరాష్ట్రు పాలికిం బోయి పాండవపరాజయంబును ద్రౌపది పరిభవప్రకారంబును దుర్నిమిత్తోత్పత్తియుం జెప్పినవిని ధృతరాష్ట్రుండదరిపడి దుర్యోధనుంబిలిచియిట్లనియె

చ. పరమపతివ్రతన్సుభద్ర • పస్విని పాండవధర్మపత్ని ధ
ర్మరతనయోనిజన్బ్రకృతి • మానవభామినిఁగాఁదలంచి [44]దె
ప్పరములుపల్కఁగాఁదగునె • బాల్యముదక్కఁవు దుష్టవాసనం
జెరిగితినీనిమిత్తమునఁ • బెద్దయుమగఖితులైరి పాండవుల్. ౨౫౫

వ. నీవువారలవలని దురాగ్రహంబుడుగుమనికొడుకువారించి సకలబాంధవహితంబుసేయందలంచి ద్రౌపదరావించి శాంతవచనంబులనిట్లనియె. ౨౫౬

* ధృతరాష్ట్రుండు ద్రౌపదికిఁ గోరినవరంబులిచ్చుట. *

క. సుందరి నాకోడండ్రఁర । యందభ్యర్హితవునీవె • యతిముదముననీ
కుందగఁబ్రియంబు సేసెద । నిందుముఖివేఁడు మెద్ది • యిష్టమునీకున్. ౨౫౭

వ. అనినఁ బాంచాలియిట్లనియె. ౨౫౮

ఆ. కరుణతోడనాకు • వరము ప్రసాదింప।బుద్ధియేని లోకి • పూజితుండు
మనునిభుండుధర్మ • తనయుండుదాస్యంబు।వలనఁబాయవలయు•వసుమతీశ.

వ. అట్లయినం గురుకుమారులు గురువృద్ధజన లాలితుండై పెరిగిన ప్రతివింధ్యు దాసపుత్రుండనకుండుదు రిదినాయిష్టంబనిన నిచ్చితినింక రెండవ వరంబు వేఁడుమనిన ద్రౌపది యిట్లనియె. ౨౬౦

క. నెమ్మినిధర్మజునలువురు । దమ్ములుదమశస్త్రములయుఁ • దమశస్త్రవరూ
థమ్ములతోడను సకలహి । తమ్ముగఁబాయంగవలయు • దాస్యమువలనన్.

వ. అనిన ధృతరాష్ట్రుండు నీకోరినవరంబిచ్చితి నింక మూఁడవవరంబు వేఁడుమనిన ద్రౌపది యిట్లనియె, ౨౬౧

ఆ. వైశ్యసతికినొక్క•వరమునుక్షత్రియ।సతికిరెండు శూద్ర•సతికిమూఁడు
విప్రసతికినూఱు • వేడంగఁజనుగాన।యింకవేఁడఁదగునె•యిభపురీశ. ౨౬౩

---

[44] దెప్పరము=దుస్సహము.

వ. అనిన ధృతరాష్ట్రుండు కోడలి యుత్తమగుణంబులకు ధర్మువెలుంగు టకు సంతసిల్లి యనుజసహితుండైన యుధిష్ఠిరుంబిలిచి నీవునీసర్వజన సంపద లు రాజ్యంబును నొప్పగొని యెప్పటియట్ల యింద్రప్రస్థపురంబునకుంబోయి సు ఖంబుండుము నీకు[45]లగ్గయ్యెడు నరుగుమని. ౨౬౭

తే. నీవునిత్యంబువృద్ధోప, సేవఁజేసి।యెఱుఁగుదెల్లధర్మంబుల, నెఱుకలేక
కడఁగినీకెగ్గుచేసినా, కొడుకుదీని । మఱచునదినేను నిన్నొండు, గఱపనేర.

క. మనమునవైరముదలఁపమి । యనుసద్ధర్మాత్ముఁడగుట, యనుగుణములుచే
కొనిదోషంబులువిడుచుట । యనునుత్తముఁడైన పురుషు, నుత్తమగుణముల్.

వ. ఏను బుద్ధిలేక జూదంబు పేక్షించితి నల్పబుద్ధిసత్త్వుండగు నన్నునుమీ తల్లి గాంధారినిందలంచి కర్ణోధనాదుల దుర్గుణంబులుచేకొనక సర్వశాస్త్ర విదుండైన విదురుడు మంత్రిగా సర్వధర్మవిదుండవైన నీవురక్షకుండవు గాఁ గురుకులంబునకు లగ్గగునని ధర్మరాజు బాండురాజ్యంబునకు నియోగించిన,

తరల. తరుణిద్రౌపది యిట్లుపాండవ, ధార్తరాష్ట్రులనైన భీ
కరపరస్పర కోపవేగము, గ్రన్నఁబాపివిపత్తిసా
గరనిమగ్నులనుద్ధరించెఁ బ్ర, కాశకీర్తులవీరులం
బురుషసింహములన్నిజేశులఁ, బొత్తితద్దయుభక్తితోఁ. ౨౬౮

సీ. దానినంతయుభీమ, సేనుండు విని రాజ్య సంప్రాప్తిబాండవ, సత్తములకు
సతికారణంబుగా, ధృతమయ్యెననునింత కంటెనుగష్టంబు, గలదెయెందుఁ
బేర్మినపత్యంబు, ధర్మంబు విద్యయు ననునివితేజంబు, నట్లవఱలుఁ
బురుషులకెల్లను, నిరతంబు మిక్కిలి తేజంబుశౌర్యంబు, దీనివిడిచి

ఆ. యలుగఁగాదెపురుషుఁ, డనిరోషఘూర్ణిత।రక్తనేత్రుఁడయిప, రాక్రమమున
శత్రువరులనుగ్ర, సంగరమునఁజంపి।కుతలరాజ్యమెల్లఁ, గొందుననుచు. ౨౬౯

వ. ఇట్లు మృగమధ్యంబుననున్న సింహంబునుంబోలె ననుజ మధ్యంబున నున్న భీమసేను గరంబునవారించి ధర్మరాజు ధృతరాష్ట్రశాసనంబునం దమ్ము లుందానును ద్రౌపదీసహితంబు కాంచన రథారూఢుండై యింద్రప్రస్థ పురంబు నకుంజనియె. ఇట దుశ్శాసనుచేత నంతవృత్తాంతంబును విని దుర్యోధనుండు క ర్ణ శకుని సైంధవులతోవిచారించి ధృతరాష్ట్రుపాలికింజని యిట్లనియె. ౨౭౦

[45] లగ్గు=మేలు.

క. అహితుల నెల్లవిధంబుల । [46]విహతులఁ గాఁ జేయునదివి • వేకమ నివరు
స్సహితుఁడు తాఁ జెప్పెను మును। బృహస్పతి సురేశ్వరునకుఁ । బ్రియహితబుద్ధిన్.

వ. కావున నప్పాండవులకు నింక లగ్గుచేసియు హితులమయ్యెదమె యాగ్రహంబులనలిగించి కంఠసమీపంబున విడుచునట్లు వారివిడిచిపుచ్చి కర్జంబు దప్పితిమి, ౨౭౨

ఉ. భూపినుతప్రతాప పరి • భూతవిపక్షుఁడు సవ్యసాచి గాం
డీవముఁ గొన్న భీముఁడు వ • డిన్గదఁ గొన్న గవల్కృపాణవ
ర్మావరణాదిభాసితమ • హాభుజవిక్రములైన వారలన్
లా వెరణంబులో మనక • లంఘ్యబలాఢ్యుల నింక నోర్వఁగన్. ౨౭౩

వ. కావున వారల ననుద్యూత పరాజితులం జేసి విపినదేశ నివాసితులం జేయుట కార్యంబనినవిని ధృతరాష్ట్రుం డొడంబడి యప్పుడనుద్యూతార్థంబు ధర్మనందనుం దోడ్కొని తేరం బ్రాతిగామిం బంచినం బితృనియోగంబతిక్రమింప నగునేయని. ౨౭౪

క. నృపవరుఁడనుజులుఁ దానును । ద్రుపదతనూజయుఁ బ్రియంబు • తో నరిగెను హా
స్తిపురంబునకున శేష । స్వపక్షజన హృదయములకు • సంతోషముగన్.

వ. అందెప్పటియట్ల ధృతరాష్ట్రనిర్మితంబైన సభామంటపంబున సుఖాసీనులై యున్నంత సభిమతాక్షంబులం గొని శకుని కితవుండు ధర్మరాజున కిట్లనియె, ౨౭౫

క. ధనసంపద్రాజ్యంబుల । దినకరతేజుండు మిమ్ము • ధృతరాష్ట్రుఁడు పెం
పునఁ బూజించెం గావునఁ । జనదింకను దాని నొడ్డి • సరిక్రీడింపన్. ౨౭౬

వ. ఇది యపూర్వంబైన పణంబు దీని నొడ్డి యోటువడినవార లజినవల్కలంబులు గట్టి కందమూలఫలాశనులై బ్రహ్మచర్యంబునం బండ్రెండేండ్లు వనవాసంబు చేసి పదమూఁడవ యేడు జనపదంబున నొరులెఱుంగకుండ నజ్ఞాతవాసంబు సేసి యందెఱుంగంబడిరేని వెండియుఁ బండ్రెండేండ్లు వనవాసంబు నొక్కయేడజ్ఞాతవాసంబు సేయుచుండువార మిట్లోపుదేని జూదంబాడుదమనినం ద్యూతార్థంబుగాఁ బిలువంబడి మగుడనగునేయని. ౨౭౭

---

[46]విహతులు=చంపఁబడినవారు.

* ధర్మరాజు శకునితో రెండవమాఱు జూదం బాడుట. *

క. ధర్మసుతుఁడొడ్డి శకునిక । ధర్మస్థితినోటువడియె, దైవముచేయిది
న్నిర్మితమయిన శుభాశుభ । కర్మఫలంబెట్లు దేహి • గడవఁగ నేర్చున్.

వ. ఇట్లనుద్యూత పరాజితులైన పాండవులు తమరాజ్యోపభోగంబులువి
డిచి విప్ర సుహృద్బాంధవ జనానుగమ్యమానులై వనంబునకుంబోవసమకట్టి భీ
ష్మ ధృతరాష్ట్ర విదుర కృపద్రోణాచార్యుల వీడ్కొని నజాతశత్రునకు విదు
రుండిట్లనిరా. ౨౫౦

క. వనవాసపరిక్లేశం । బునకోపదు కుంతిదేవి • భోజాత్మజగా
వున నాగృహముననుండెడు । ననవరతము భక్తితో మ • దభ్యర్చితయై.

సీ. ధర్మజ్ఞుఁడవునీవు, పేర్మిపరాక్రమ ధనుఁడుభీముండింద్ర • తనయుఁడఖిల
యుద్ధవిశారదుఁ,డిద్ధతేజోనిధి నకులుఁడర్థజ్ఞుఁడు,ప్రకటబుద్ధి
నెంతయుసంయమ • వంతుండుసహదేవుఁ డధ్యాత్మవిద్యా,రాధ్యుఁడెంత
ననఘుండుధౌమ్యుండు,వినుతార్థధర్మంబు లందువిచక్షణ,సుందరాంగి

ఆ. ద్రుపదరాజతనయ,విపులగుణాళిన । న్యోన్యహితులరగుట,నన్యులుర్వి
నాదరించికాక,భేదింపనోపెడు।వారుగలరెమిమ్ము,ధీరమతులు, ౨౫౧

వ. మఱియుఁ గృష్ణద్వైపాయనుచే శిక్షితులరు నారాయణుచేత రక్షితు
లరు మీకుం బురోహితుండు ధౌమ్యుండు దైవమానుష సంపన్నులరు పరాక్రమం
బునం జేసి రాజులరు ధర్మ[47]చరితంబునం జేసి ఋషులరు మహత్త్వంబునం జేసికు
బేరాదులవారలరు మిమ్ము భూమియుం గాడ్పునుం జంద్రాదిత్యులు నెప్పుడు ర
క్షించుచునుండెడు మెల్లకార్యంబుల యందును నప్రమత్తులరై వర్తిల్లునది భవ
త్పునర్దర్శనమయ్యెడు మరుగుండని కఱపినఁ గురువృద్ధానుమతులై గొంతిచరణం
బులకెఱఁగి మ్రొక్కినం గొడుకులం జూచి, ౨౫౩

సీ. అధికలజ్జావన,తాస్యులనపగతా భరణాంబరుల ధర్మ,పరులనజిన
వల్కలధారుల,వరమునివేషులఁ బాండుకుమారుల,భానునిభులఁ
జూచిమగిడిలయయి,సుతులారయట్టిదు ర్వ్యసనోపహతులైన,వారిమిమ్ముఁ
జూడకముందర,సురలోకమునకేఁగి పాండుభూపతిపుణ్య,భాగియయ్యె

47 చరితము=నడవడి.

తే. భక్తిఁబతితోనఁబోవద•పంబుఁజేసె।మాద్రిమే నేలపోవక•మందభాగ్య
నయితినని విలాపించుచు•నపుడుకుంతి।యేడ్చెదుఃఖితులగుచుండ•నెల్లవారు.

మత్తకోకిల. వీరలిట్టులనాథులై ముని • వృత్తినుండెడివారె హా
ద్వారకాపురనాథ కేశవ • దైత్యభేదిభవత్పదాం
భోరుహాశ్రితులైన వీరలఁ • బూనికావకయుండఁగా
ధారణీధరనీకుధర్మ్మవె • ధర్మ్మనిర్మ్మలమానసా. ౨౮౫

తరల. అమితసత్త్వులుధర్మ్మమూర్తుల • హార్పతిప్రతిముల్ రిపు
[48]మద్రిమ హుతాశనులాప గేయుఁడు • ద్రోణుఁడున్విదురుండుగా
తముఁడునుండఁగధర్మ్మమార్గము • దప్పఁబాడియె బాండవో
త్తములు కాననవాసయోగ్యులె•ధార్తరాష్ట్రులవంచనన్. ౨౮౬

క. అన్నసహదేవనీవును। నన్నలతోనరిగెదయ్య • యడవులకునునీ
వున్నసుతులందఱునిం। దున్నట్టులనాకుచిత్త•మూరడియుండున్. ౨౮౭

వ. అనుచు శోకాక్రాంతయైన కుంతీదేవి వినయవినమితోత్తమాంగయైన పాంచాలింజూచి బాష్పజలంబులురుల నిట్లనియె. ౨౮౮

క. ధవళాక్షినీకతంబునఁ। బ్రవిమలమై ద్రుపదకులము • పాండుకులంబున్
భువనములవెలిఁగెనీవు। ధ్రువమాటను జొచ్చుటనుశు • భస్థితితోడన్. ౨౮౯

ఆ. పురుషవృషభులైన•పురుషులతోడన।యరిగిపరమభక్తిఁ • బరిచరింపఁ
బోవఁగినుటనీవు•పుణ్యంబుచేసితి।వంచుఁబ్రీతిఁగౌఁగి • లించుకొనియె. ౨౯౦

వ. అనియిట్లు కోడలింగొడుకులను దీవించి కుంతీదేవి విదురగృహంబున నుండెనంత. ౨౯౧

ఆ. పతులవెంటఁదమంద•గతిముక్తకేశియై।పోవుదానిద్రుపద•పుత్రిఁజూచి
యంతగౌరవేంద్రు•నంతిపురంబున।నారలెల్లదలలు•వాంచిరడలి. ౨౯౨

ఆ. ధర్మ్మతనయువెంటఁదఁ • దమ్ములునలువురు।నరుగుచుండితత్స•భాంతరమున
జనులువినుచునుండ•సంభృతక్రోధులై।పలికిరధికపరుష • భాషణముల. ౨౯౩

క. సాహసమునమద్బాహుగ।దాహతిమర్యోధనాది • యగుశతముజగ
ద్ద్రోహముఁజంపుదుసత్యా।గ్రాహవమున హరిహరాదులడ్డంబైనన్. ౨౯౪

---

[48]ద్రుమము=చెట్టు.

ఆ. దుష్టచిత్తుఁడైన • కష్టదుర్యోధను। శిరముఁ దన్ను వాఁడ • ధరణిఁ గూల్చి
హీనుఁడై నదుస్స • సేనునివధియించి। వేఁడిర క్తమాను • వాఁడఁ గడఁగి. ౨౯౫

వ. అని భీమసేనుండు పలికిన. ౨౯౬

మ. [49]కనకోర్వీధరసానుసారరుచిమ • ద్గాండీవనిర్ముక్త ప
త్రినిపీతారుణవారి శేషమువత • త్రివాత్రమ్ముఁగా వ నా
య్యన నాతోడఁజతుర్దశాబ్దమున మా • త్రైపోరు కర్ణాది దు
ర్జనసంఘంబుల రూపడంతు బలవ • త్సంగ్రామరంగంబునన్. ౨౯౭

వ. అనియర్జునుండు పలికిన. ౨౯౮

క. మాయాద్యూతంబుననని । న్యాయులఁగామమ్ము నిట్లు • చేసిననఘలున
న్యాయపరుశకునినస్మ । త్సాయకజితహస్తుఁ జేసి • చంపుదుమాజిన్. ౨౯౯

వ. అని భీమార్జున నకుల సహదేవులు విజృంభించి కృతప్రతిజ్ఞులై రిట్లు పాం
డవులు పరిత్యక్తవిభవులై గజపురంబు వెలువడిన. ౩౦౦

సీ. ధృతరాష్ట్రవిభునిమం • దిరముననఱచుచుఁ బరచెగోమాయువు • ల్పట్టపగల
యప్రదక్షిణముగా • నయ్యెనులాగ్నిపాత మపమేఘమైయున్న • యంబరమున
విద్యుత్సహస్రంబు • విలసిల్లెమఱిరాహు పర్వంబుగాకయ • భానుఁ గప్పె
భూకంపమయ్యెన • ప్పుడుసభాంతరమున నసితెల్లపినుచుండ • నారదుండు

ఆ. పలికెనద్భుతముగ • బదునాలుగవయేఁడు। భారతాజియగున • పారవీరు
లయిన పాండవులుజ • యంబందుదురుభీమ। మఘవసుతులవిక్ర • మమునననుచు.

వ. ధృతరాష్ట్రుండును దాని నంతయు విని కొడుకుల వలని దుర్ణయం
బుల నింక నెట్టియరిష్టంబులు పుట్టెడునోయని వగచుచు విదురుం బిలిచి ధౌమ్య
ద్రౌపదీ సహితులైన పాండవు లెట్లువోయిరనియడిగిననతనికి విదురుండిట్లనియె.

* విదురుఁడుధృతరాష్ట్రునకుఁ బాండవులడవికిఁబోయినరీతిఁ జెప్పుట. *

సీ. వదనసరోజంబు • వస్త్రాంతమునఁగప్పి కొనియేగెధర్మనం • దనుఁడుమఱియు
భీమబాహులు రెండుఁ • బెద్దలుగాఁజాచి ఘనసత్త్వుఁడమ్మరు • త్తనయుఁడరిగె

[49]కనకోర్వీధరము = మేరువు.

నిసుముచల్లుచునమ, రేంద్రపుత్రుఁడువోయె భూరేణులిప్తశ, రీరుఁడగుచు
నకులుండుసనియెమా, నకలజ్జఁజేసియ ధోవక్త్రుఁడైసహ, దేవుఁడరిగె

ఆ. వికృతకేశభరము, వెలుఁగంగదాత్రిపట । చనియెరౌద్రయామ్య, సామగాన
ముఖరితాస్యుఁడగుచు, మోత్రిలధౌమ్యుండేగె । నఖిలజనులువిస్మ, యంబునొంద.

వ. అనిననల్లలవారలవ్విధంబున నరిగిరనియడిగిన విదురుండిట్లనియె.

క. నీకొడుకులచేవికృతిన । పాకృతరాజ్యుఁడయిధర్మ • పతినిజరూపా
లోకనజనదాహభయ । వ్యాకులుఁడై చనియెదృష్టి • వారించివడిన్. ౩౦౫

క. సమరమునబాహుబలద । ర్పముసూపనుగంటిననుచు, బాహులతివిశా
లములుగఁజేయుచునరిగెను । సమీరజుఁడరాతిభయద • సంహననుండై.

క. వెఱచఱవనింతకంటెను । దఱుచుగబాణంబులేసి • తడయకపగఱం
జెఱుతుననియిసుముచల్లుచు । నుఱికిధనంజయుఁడురణజ, యోన్నతుఁడరిగెన్

వ. మఱి దుఃఖానుభావంబునం దన సుందర రూపంబు చూచినజనులు దుఃఖింపకుండ ధూళిధూసరిత శరీరుండై నకులుండరిగె దీనంబైన తన యాననంబు చూచిన వారికెల్ల నెగ్గగునని యవనత వదనుండై సహదేవుండరిగె.

చ. తడిసినయేకవస్త్రపరి • ధానముతోడ విముక్తకేశియై
తొడరుచు దుఃఖభావమున • ద్రోవదివోయెమహాహవంబునం
బడిన నిజేశమిత్రసుత • బంధుజనంబులశోకవేదనం
గడుకొని యిట్లయేగుమరు • కౌరవభామినులంచుఁదెల్పుచున్, ౩౦౯

క. భారతరణహతులగుకురు । శూరులపరలోకవిధులు • సూచించిక్రియా
పారగుఁడుధౌమ్యుఁడరిగె[50]వి । చారజ్ఞుఁడురౌద్రయామ్య, సామోగ్రతుఁడై.

వ. అనినవిని ధృతరాష్ట్రుండు దుఃఖితుండై. ౩౧౧

తరల. సమరశూరులు పాండవుల్గత • శత్రులున్నత చిత్తులు
త్తములువారలతోడివైరము • ధర్మయుక్తిఁగరంబయు
క్తముప్రజాక్షయకారణంబని • తద్దయున్భయమంచుచున్
విమనుఁడై పడియుండెవాయని • వెచ్చనూర్పుచు విన్ననై. ౩౧౨

వ. ఇట్లు వగచుచున్న ధృతరాష్ట్రునకు సంజయుండిట్లనియె. ౩౧౩

---

[50] విచారము=ఆలోచన.

సీ. పాండుకుమారులఁ బరమధార్మికులను వగవక రాష్ట్రంబు వలనఁ బాపి
[51]వసుపూర్ణమైనయీ వసుమతి చేకొంటి వసుధేశ నీకింత వగవనేల
కలశజ శకుని మతంగ సుత ప్రభృతులు వారింప వారింప వశముగాక
కర్ణసౌబలులు బయి [52]క్రోధనాధుఁడై వారి కపకారి యయ్యెనీ యాత్మజుండు

ఆ. వగవక ఘనులైన వారితో వైరంబు సేసికొంటి కిటుల చెట్టయునక
నీవు నీసుతుండు నేర్తురు గాకొరు లేమి సేయ నేర్తు రిందు కులుఁడ. ౩౧౪

వ. అనిన విదురుండు ధృతరాష్ట్రునకిట్లనియె. ౩౧౫

మత్తకోకిల. వగవ నేటికి సింకనైనను వారిఁ బిల్పించి యీ
జగతి సెప్పటియట్ల యేలుచు సంతసంబున నుండఁగా
జగదధీశ్వర పంపు పంచన చన్న యిన్యుల సంపదల్
మిగిలి చేకొన నిట్లు సేసిన మెత్తురే మది నుత్తముల్. ౩౧౬

ఆ. అనిన విదురు పలుకు లాధృతరాష్ట్రుండు వినియు విననియట్లు [53]విపినవాస
గతులఁ బాండుసుతులఁ గ్రమ్మఱింపక యుపేక్షించెఁ బూర్వపిహిత కిల్బిషమున

వ. ద్రోణుండు పాండవులకు హితుండయ్యును ద్రోణి యాజోపయాజుల
వరంబున నగ్నికుండంబున నుద్భవిల్లిన ద్రుపదాత్మజుండగు ధృష్టద్యుమ్నుండు పాం
డవ సంబంధియై ప్రతివీరుండగుట నాతనితోఁ గలసి సమరంబగునని యలిగి
పాండవానుగమనంబు సేయక గజపురంబున ధృతరాష్ట్రునొద్దనయుండె. ఇ
ట్లింద్రప్రస్థపురంబున నిరువదిమూఁడేండ్లు రాజ్యంబు సేసి పాండవులు పాపద్యూ
తపరాజితులై. ౩౧౭

క. వీరులగు పాండుసుతులు మహారణ్యనివాసనిరతులై ధరణీబృం
దారక సహస్రములతో సారమతుల్ననిరి నిత్యసత్యవ్రతులై. ౩౧౮

క. అనియిట్లు సభాపర్వం బునకథ జనమేజయునకు మొగి వైశంపా
యను చెప్పిన విధమంతయు మనునిభ శుభచరిత నిత్యమహిమాతిశయా.

51 వసువు=ధనము. 52 క్రోధనుఁడు=కోపన. 53 విపినము—అడవి.

## * ఆశ్వాసాంతము. *

ఉత్సాహ. రాజవంశపార్థివేంద్ర • రాజదేవనిత్యల
క్ష్మీజయాభిరామధర్మ • శీలమిత్ర విద్వదం
భోజవనపయోజమిత్ర • భూరికీర్తి కౌముదీ
రాజితత్రిలోకసఖిల • రాజరాజపూజితా. ౩౨౧

క. కరుణావతారధరణీ । సురవర సురభూజలోక • సుందరనయఖం
ధురధర్మగుణైకధురం । ధరహేమగిరీంద్ర ధీర • దానవినోదీ. ౩౨౨

స్వాగతము. హారహీరధవ • ళాంశునిర్మలో । దారకీర్తిరణ • దర్పసముద్గా
వైరివీరనిర • వద్యమన్మథా । కారధీరవర • గండభైరవా. ౩౨౩

గద్య. ఇది సకలసుకవిజనవినుతనన్నయభట్టప్రణీతంబైన శ్రీమహాభారతమునందు
సభాపర్వంబునన ర్ఘ్యాభిహరణంబును శిశుపాలవధయును సభాస్ఖలితుండైన
దుర్యోధనుంజూచి ద్రౌపదీభీమసేనులు నగుటయు రాజ
సూయ విభూతిసూచి సహింపక దుర్యోధనుండు
కపటద్యూతంబొనర్చుటయు నందు శకుని
కైతవంబునధర్మరాజపరాజయంబును
ద్యూతదుస్ఖార్ణవమగ్నులైనపాం
డవులంబాంచాలి యుద్ధరించు
టయు పునర్ద్యూతపరాజితు
లైన పాండవులు వన
వాసగతులగుటయు
నన్నదిసర్వంబును
ద్వితీయాశ్వాసము
సభాపర్వము
సంపూర్ణము.